


ఆంధ్ర సచిత్ర వారపత్రిక

సంక్రాంతి సంచిక



18-1-80
75 పైసలు





ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938-1972]
శుక్రవారం : 18-1-'80
సిద్ధార్థినామ సం. మాఘ శు. పాడ్యమి
సంపుటము 73 : సంచిక 21
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ఆనందజ్యోతి

నూతన సంవత్సరములో అడుగిడిన సందర్భంలో..!


ఉచిత బహుమతులు!

కేవలం 30 పైసలకే
సుమారు
రూ.12/- విలువ గల
'డైరీ' 'బాల్ పెన్'
ఉచితం!

మీకు మీ ఇంటిల్లిపాదికి నూతన సంవత్సర శుభాకాంక్షలతోపాటు
ఉచితంగా బహుమతులు.!

- మీకు మీ పేరు అచ్చువేసిన డైరీ
- మీ బాబుకు ఒక బాల్ పెన్
- మీ ఇంటిల్లిపాదికి ఆనందజ్యోతి సచిత్ర వార పత్రిక

మీరు చేయవలసిందల్లా.... ఆనందజ్యోతి అర్ధ సంవత్సర చందాదారులుగా చేరడమే !



ఎలా ? ఒక పోస్టుకార్డు మీద మీ పేరు, పూర్తి చిరునామా వ్రాయండి. లేదా ఈ క్రింది కూపన్‌ను పూర్తి చేసి పంపండి. అంతే !

మీకు రు. 25/-లకు మీ పేరు ప్రింటు చేసిన ఒక అందమైన డైరీ, ఒక బాల్ పెన్ వి పి పి.లో వస్తాయి. వాటి వెనువెంటనే వారం వారం మీ ఇంటికి ఆనందజ్యోతి సచిత్ర వార పత్రిక వంపబడుతుంది.

30 పైసలకే బహుమతులు

ఎలా ? అవును 30 పైసలకే ! ఆనందజ్యోతి సచిత్ర వారపత్రిక అర్ధ సంవత్సర చందా రు 24-70

మీరు వి. పి. పి. ద్వారా కట్టేది కేవలం రు. 25/- లు మాత్రమే. అర్ధ సంవత్సరచందా రు. 24-70 లు పోగా 0-30 పైసలకే మీకు బహుమతులు లభిస్తున్నాయి. వి. పి. పి. ఖర్చులు మావే !

ఆనందజ్యోతి
సచిత్ర వారపత్రిక
పి. బి. నెం. 387,
చెట్లబజారు, గవర్నరుపేట
విజయవాడ-2

మీ అందరి అభిమానాన్ని చూరగొన్న ప్రముఖుల సీరియల్స్, కథలు.
కార్టూన్లు, శీర్షికలతో
ఇంటింటికి ఆనందజ్యోతి,
ఆనందజ్యోతి సచిత్ర వార పత్రిక

ఏజంట్లు లేనిచోట ఏజంట్లు కావలెను.

ఆనందజ్యోతి అర్ధసంవత్సర చందా కూపన్.

పేరు____________________

చిరునామా____________________

సంతకం____________________

అందరికీ మా సంక్రాంతి శుభాకాంక్షలు

మనలోమాట

★ దీపావళి కథల పోటీలో రూ. 600 ల చొప్పున బహుమతి పొందిన ఐదు కథల మీద పాఠకులు తమ నిర్ణయాన్ని యీ విధంగా యిచ్చారు.

★ బ్యాలట్‌లో మొదటి బహుమతి రూ 600 లు. పెద్ద కొడుకు కథ మారగొన్నది. రచయిత శ్రీ వాడపల్లి విజయభాస్కర రామారావు. రెండవ బహుమతి రూ 500 లు. పొందిన కథ "పనిష్మెంట్." రచయిత్రి శ్రీమతి భాగవతుల గాయత్రి మూడవ స్థానం పొందిన కథ నిజం. రచయిత శ్రీ సింగరాజు రామచంద్రమూర్తి. ఈ కథకు ఆవనపు బహుమతి రూ 400 లు. కాగా "పులివన్నె మేక"– 'హృదయం' కథలకు రూ 250 లు చొప్పున అద నపు కన్సొలేషన్ బహుమతులు పంపి స్తాము. "పులివన్నె మేక" రచయిత శ్రీ బలివాడ సత్యనారాయణరావు హృదయం రచయిత శ్రీ నందివి సిధారెడ్డి.

★ ఈ రచయితలకు, బ్యాలట్‌లో పాల్గొన్న పాఠకులకు మా అభినందనలు. రచయి తలు పంపిన జీవిత విశేషాల నుంచి క్లుప్తంగా వారి పరిచయాలు ఫోటోలు యిక్కడ వేస్తున్నాము.

★ మొదటి బహుమతి పొందిన శ్రీ వి. వి. బి. రామారావు విజయనగరం వాస్తవ్యులు. పార్వతీపురం, విజయనగరం, వారణాశి, హైదరాబాద్‌లలో విద్యాభ్యాసం చేశారు. ఆంధ్రా యూనివర్సిటీలో "ఇంగ్లీషు సాహిత్యం"లో పరిశోధనలు చేశారు. వృత్తిరీత్యా అధ్యాపకులు. అరవందకు పైగా కథ, రెండు నవలలు వీరివి వెలువడ్డాయి.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

1980 ఫిలిం బ్యాలట్ పత్రం


ముగింపు తేదీ
4–2–'80

1. ఉత్తమ చిత్రం Nil
....
2. ఉత్తమ నటుడు
....
3. ఉత్తమ నటి
....
4. ఉత్తమ దర్శకుడు
....
5. ఉత్తమ సంగీత దర్శకుడు
....
6. ఉత్తమ సహాయ నటుడు
....
7. ఉత్తమ సహాయ నటి
....
8. ఉత్తమ హాస్యనటుడు
....
9. ఉత్తమ హాస్యనటి
....


cancelled




"ఫనిష్మెంట్": రెండవ బహుమతి పొందిన రచయిత్రి



"పెద్దకొడుకు" మొదటి బహుమతి పొందిన రచయిత



"నిజం": మూడవ బహుమతి పొందిన రచయిత



"హృదయం" రచయిత కన్సొలేషన్ బహుమతి

ద్వితీయ బహుమతి పొందిన శ్రీమతి గాయత్రి భర్త ఉద్యోగరీత్యా బిలాయి (మధ్యప్రదేశ్) లో ఉంటున్నారు. 1951 లో విశాఖపట్నంలో జన్మించారు. వారికిద్దరు మగపిల్లలు. ఇదివారి మొదటి కథ. "మంచి రచనలు చదవటం— హృదయం స్పందించినప్పుడు ఏదైనా కథ వ్రాయడం నా హాబీలు" అని తెలియజేశారు.

మూడవ బహుమతి కథ "నిజం" రచయిత శ్రీ సింగరాజు రామచంద్రమూర్తి బందరులో ఉద్యోగం చేస్తున్నారు— ఇప్పటిదాకా మూటయాభై కథలదాకా వెలువడ్డాయి. వీరికి యిద్దరు మగపిల్లలు. "పత్రిక" "పీక్కి"తో కథపడితే ఆక్కడికొక సర్టిఫికేట్ వచ్చినట్టు "ఫీల"య్యేవాళ్లం..." అంటూ సరదాగా వెలిబుచ్చిన వీరికి లోగడ మరో వారపత్రిక పోటీలో కూడా బహుమతి వచ్చిందని తెలియజేశారు.

శ్రీ బలివాడ సత్యనారాయణరావు పుట్టింది శ్రీకాకుళం జిల్లా సీలంపేట గ్రామంలో. వయస్సు 28 సం. లు. ప్రయివేటుగా లెక్కలు ఎం. ఏ. పరీక్షలకి హాజరవుతున్నారు. విశాఖపట్నంలో ఉద్యోగం చేస్తున్నారు. వీరి మొదటికథ కూడా ఆంధ్రసచిత్ర వారపత్రికలోనే పడ్డది. తరచుగా కథలు వీరివి వివిధ పత్రికల్లో పడుతూంటాయి.

* శ్రీ నందిని సిధారెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో ఎం. ఫిల్. చేస్తున్నారు. వయస్సు 24 సం.లు. కవితలు కథలు తరచుగా రాస్తూంటారు.

* * *

దీపావళి కథల పోటీలో మామూలు ప్రచురణకు ఎన్నుకున్న కథల రచయితలకు మేము ఉత్తరాలు రాశాము... మా ఉత్తరాలు అందని రచయితలంతా తమ తమ కథలను వేరే విధంగా వాడుకోవచ్చును. దీపావళి కథలను తిప్పి పంపడం సాధ్యం కాదు కనుక ఉత్తరాలు వ్రాయవద్దని మనవి.

కన్సొలేషన్ బహుమతి



"పులిపన్ని మేక" రచయిత

* * *

* దీపావళి కథలపై వ్యాసరచన పోటీ ఫలితాలు వచ్చే వారం వేస్తాము.

* * *

* ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లుగానే ఈసారి కూడా 1980 సినీబ్యాలట్ నిర్వహిస్తున్నాము. పాఠకులు ఈ సంచికలో వేస్తున్న బ్యాలట్ పత్రం నింపి మా కార్యాలయానికి ఫిబ్రవరి 4వ తేదీలోగా కాని ఆ తారీఖుకు అందే విధంగా కాని పంపవచ్చును. బ్యాలట్ పత్రం గాక విడిగా వ్రాసి పంపే పత్రాలను లెక్కలోకి తీసుకోలేము గనుక "పత్రిక" లోని బ్యాలట్ పత్రాన్నే వాడమని మనవి. సినిమాల జాబితా వచ్చే వారం వేస్తాము. ఎప్పటిలాగే ఈసారి కూడా సినీ బ్యాలట్ ను ఈసారి కూడా పాఠకులు జయప్రదం చేయగలరని ఆశిస్తున్నాము.

దిగిరాని స్వర్గాలు

ఆకెళ్ళ వెంకట సూర్యనారాయణ * కెవస్వీ

"రాధా. మంచినీళ్ళు పట్రా" లోపలికొస్తూనే పిలిచేడు రామయ్య.

రాధ మంచినీళ్ళు తెచ్చి ఇచ్చింది.

ఎండలో తిరిగొచ్చిన రామయ్య మంచినీళ్ళ గ్లాసు తాగి క్రింద పెట్టి "కాలేజికి వెళ్ళలేదా". అడిగాడు.

"ఈవాళ ఆదివారం నాన్నా. కాలేజి లేదు."

రామయ్య నిట్టూర్చి "ఏం కాలేజి చదువులో- చదువుకున్న కుర్రకారులో మంచితనం పెరగటం లేదమ్మా. ఆ కుర్రాడికయితే, కట్నం కాని అక్కర్లేదుట. తల్లికీ- అప్పచెల్లెళ్ళకూ లాంఛనాలు ఓ పదివేలు చాలుట. ఇంకేం పెళ్ళి చేసేస్తాను" అన్నాడు.

"ఎవరి విషయం నాన్నా."

"ఇంకెవరి విషయం. నాకున్న బాధ్యత నీ పెళ్ళి. అది తీర్చుకుందామనే ఆరాటం... నిన్న లెక్కల మాష్టారు చెబితే వెళ్ళేను. పక్క వీధిలోనే... కుర్రాడు టెలిఫోను డిపార్టుమెంటులో జూనియర్ ఇంజనీర్. కట్నం అక్కరలేదుట. లాంఛనాలు కావాలిట. ఏ రాయి అయితేనేం పళ్ళు రాలగొట్టుకొండికి. పదివేలు కట్నమే ఇవ్వగలిగితే- నీ పెళ్ళి ఎప్పుడో చేసివుండేవాణ్ని. రిటైర్డు బడి పంతుల్ని అంత కట్నం ఇవ్వాలనవేం అడిగే ?"

రాధ మాట్లాడలేదు. గ్లాసు తీసికొని వంటింట్లోకి నడవబోయింది

"రాధా" పిలిచేడు రామయ్య

రాధ వెనక్కి తిరిగింది.

"నేను పిలపొచ్చి వెళ్ళేలోగా నీ పెళ్ళి చేయగలనామ్మా" ఉత్తరీయంకున్న దారం పోగులో వేళ్ళు దూరుస్తూ అడిగేడు రామయ్య.

"అవేం మాటలు నాన్నా."

"అదికాదు రాధా- నిన్ని సంబంధాలు చూసినా... కట్నం ఇచ్చుకోలేని నా అసమర్థత చూసి వెళ్ళిపోతున్నారు. పెళ్ళి కాగానే మీ అక్క రాజేశ్వరి అత్తారింటికి వెళ్ళినట్లుగానే—నీ అన్నకూడా ఉద్యోగంవంకతో అత్తారివూరు చేరిపోయాడు. ఒంట్లో ఓపికా సన్నగిల్లుతోంది...ఇహ..."

"అవన్నీ ఇప్పుడెందుకూ ?"

"అది కాదమ్మా... ఊరు పొమ్మంటోంది. కాడు రమ్మంటోంది. బాధ్యతలు నెరవేర్చుకుని ... బరువులు దించుకొని, ప్రయాణానికి సిద్ధంగా ఉండద్దా."

"నేను మీకు బరువా నాన్నా"

"కాకపోవచ్చు. కాని నాకు పిలుపొచ్చి వెళ్ళిపోతే, నువ్వు ఎవ్వరికీ బరువు కాకూడదు. అందుకే నా ఆరాటం"

"మీకేమీ కాదు నాన్నా... మీరు అనవసరంగా ఆందోళన పడకండి."

"ఎప్పటికైనా నీ పెళ్ళి చేయాలి. ఈ సంవత్సరంతో నీ బి. యస్ సి. కూడా పూర్తి అవుతుంది – కట్నం లేకుండా సంబంధం రావటంలేదు. ఇంటిమీద అక్క పెళ్ళికి చేసిన బాకీయే వడ్డీతో పెరుగుతోంది. ఇల్లు అమ్మినాసరే అయినారు వేలకంటే మిగలటం గగనం ... ఎలా ? ఈ బాధలన్నీ నన్ను ఒక్కణ్ణే పడమని ... మీ అమ్మ వెళ్ళిపోయింది" బాధగా అన్నాడు రామయ్య.

"ఇల్లు అమ్మేసి... నా పెళ్ళి చేసి మీరు చెట్టు క్రింద వుంటే నేను భర్తతో హాయిగా కాపురం చేసికోగలనా ? మరోసారి నా పెళ్ళి ఊసెత్తకండి."

"ఎంతకాలం అలా వుంటావు తల్లీ ..."

"ఎంతకాలమైనా వుంటాను. తండ్రిని ఇబ్బంది పెట్టి - పెళ్ళి చేసికొని సుఖపడాలనే –స్వార్థం నాకు లేదు."

"ఇబ్బంది కాదమ్మా, నా బాధ్యత"

"సరే- లేవండి. మళ్ళా మీ కోసం ప్రవేటు పిల్లలు వచ్చి కూర్చుంటారు. అన్నం వడ్డిస్తాను" అంది రాధ వంటింటి కేసి నడుస్తూ.

నిట్టూర్చి లేచేడు రామయ్య.

2

"హలో రాధా. నిన్నే ... ఏమిటే పరాకు" కాలేజిలో మర్రిచెట్టు క్రింద నిలబడి పిల్చింది గీత.

"ఓ...గీతా"...నువ్వా.. పదా ఇంటికేగా"

"ఇంటికే కాని... అదిగో కుసుమకూడా వస్తోందిగా ... ఒక్క నిమిషం వుంటే కుసుమా వాళ్ళ కారు వచ్చేస్తుంది. దారిలో మనిద్దరం దిగిపోదాం. కుసుమ ఇంటికెళ్ళిపోతుంది" అంది గీత.

రాధ కాలేజి మెట్లకేసి చూసింది. కుసుమ పుస్తకాలు తీసికొని మెట్లు దిగి వస్తోంది.

"సారీ.. గీతా.. నేను నడిచి వెళ్ళిపోతాను. నువ్వు కావాలంటే వెళ్ళు" అంది రాధ.

"తప్పేంటి. కుసుమా–నువ్వూ–నేనూ చిన్నప్పటినుంచి క్లాసుమేట్స్ ... కుసుమ కారు ఎక్కకూడదా ? రోజూ ఇదేగోల నీతో ...కుసుమకి డబ్బున్నా, డబ్బు వెనకాల వుండే అహం లేదుగదే..."

"కుసుమ గురించి నువ్వు కొత్తగా చెప్పక్కర్లేదు. అది వస్తోంది నా ప్రాణం తీస్తుంది. నేను వెళ్తాను" అంది రాధ రెండు అడుగులు వేస్తూ.

"ఏయ్... రాధా... చూసాను. నువ్వే నుస్తున్నావుండగా..." చిన్నపిల్లలా అరుచుకుంటూ వచ్చేసింది కుసుమ.

రాధ నవ్వి నిలబడిపోయి "ఏమిటే ఆ పరుగు ఇంకా చిన్న పిల్లలా" అంది.

"నేనింకా చిన్నపిల్లనేకాని నీసంగతేంటి. ఏయ్ గీతా... కారు ఎక్కమూ అంటోందా, పాత పాటేనా." అడిగింది కుసుమ.

గీత తల వూపింది.

"ఒసేవ్... ఏమిటే నామీద ఆకోపం... డబ్బు ఉండటం ఒక్కటేనా నా నేరం"

"పిచ్చిగా మాట్లాడకు కుసుమా. మీ కారు ఎన్నిసార్లు ఎక్కలేదు. రోజూ నీ కారు ఎక్కితే... కొంతకాలానికి నడకే మర్చిపోతానవే భయం. అంతే" అంది రాధ.

"నడక మర్చిపోతాననే భయమా- లేక నడక మారిపోతుందనా?" నవ్వుతూ అంది కుసుమ.

"అంటే."

"అంటే... ఏముంది. కారు ఎక్కితే— క్లబ్బువాళ్ల డాబులన్నీ... నీకూ..."

"ఛీ-పో..."

షెవర్లెట్ కారు వాళ్ళు నిలబడ్డ చోట వచ్చి ఆగింది. డ్రైవరు కారుదిగి "లేటు అయిందమ్మా అప్పయ్యగారు... సిన్నకారు పెడిపోతే ఆరిని యింటికాడ దింపివచ్చేను" అన్నాడు.

కుసుమ మాట్లాడలేదు. డ్రైవర్ కారు డోర్ తెరిచేడు.

"మస్తాన్! నీకెన్నిసార్లు చెప్పేను. కారు డోరు తెరుచుకోలేనంత సుకుమారినేం కాను, నువ్వు డోరు తెరవాలా?" కోపంగా అడిగింది కుసుమ.

"అలవాటు అయిపోయిందమ్మా." నవ్వేడు మస్తాన్.

"కమాన్ గీతా... నువ్వూ రావే రాధా..."

"చెప్పేనుగా... ఇంటికెళ్ళాలే..."

"వెళ్ళవుగాని సాయంత్రం మా రూఫ్ గార్డెన్సులో కూర్చుని మనం కబుర్లు చెప్పుకొని ఎంతో కాలమయింది. ఇంకో పనీ ఉంది. డాడీ నిన్ననే డెల్హీనించి కొత్త డిజైన్ చీరలు తెచ్చేరు. రావే..."

రాధ మాట్లాడకుండా కారెక్కింది.

కారు అందమైన బంగళా ముందు ఆగింది. చెంగున కారులోంచి దూకింది కుసుమ. ఆమె ననుసరించేరు ఇద్దరూ.

కుసుమ తండ్రి లక్ష్మీపతికి ఆ వూళ్ళో అలాంటి ఇళ్ళు... మరో రెండు... నాలుగైదు కంపెనీల్లో వాటాలు వున్నాయి. అదికాక కొన్ని కంపెనీల కతను డైరక్టర్. అందువల్ల వూళ్ళో పలుకుబడి సంపాదించిన వ్యక్తి. అంచేత ఊళ్ళో జరిగే ఏ కార్యక్రమానికైనా అధ్యక్షుడిగా వుంటూనే వుంటాడాయన.

"ఆఫ్టర్ ఏ లాంగ్ టైమ్... కమాన్ రాధా... హౌ ఈజ్ యువర్ డాడీ..." పలకరించేడు లక్ష్మీపతి.

"కులాసేనండి"

"వెరీగుడ్. యు ఆర్ ఇన్ టైమ్. కమాన్ త్వరగా తయారుకండి టౌన్‌క్లబ్ మీటింగుంది. నేనే అధ్యక్షుణ్ణి. లిటరరీ సర్కిల్, యు కెన్ మీటో" అన్నాడు లక్ష్మీపతి సిగార్ ముట్టిస్తూ.

"సారీ డాడీ... కొంచెం పనుంది. ప్లీజ్" అంది కుసుమ.

ఫోన్ మోగింది.

"ఆన్సర్ దట్ ఫోన్. డాడీ స్టార్టు అయ్యేరనిచెప్పు" కోటు వేసికొని కారుకేసి



దిగిరాని స్వర్గాలు

వెళ్ళిపోయాడు లక్ష్మీపతి. కుసుమ ఫోను, ఆన్సర్ చేసి వచ్చేసరికి మాణిక్యాంబ లైమ్ జ్యూస్ తీసుకొచ్చి "కుసుమా! డాడీ ఏరి" అంది.

"అన్‌ది వే...టు టౌన్ హాల్" అంది కుసుమ. ఫోనులో చెప్పిన సమాధానమే తల్లికి చెబుతూ. "మీ డాడీకి ఈ మీటింగులంటే మహా కంగారు" అంది మాణిక్యాంబ.

"డాడీకి కంగారా. భలేదానివే"

మాణిక్యాంబ సోఫాలో కూర్చున్న రాధకేసి చూసి, "ఏమమ్మా రాధా... బావున్నావా? చాలా రోజులయింది" పలకరింపుగా అంది.

కాఫీలయ్యాక మరో పావుగంటకి ముగ్గురూ డాబా మీదున్న గార్డెన్‌లో ఊయల మీద కూర్చున్నారు.

లక్ష్మీపతి పెంచుతున్న ఆర్టిఫిషియల్ గార్డెన్సులో బెంచీలు, పూలకుండీలు, ఆర్చిలు వాటి వల్ల కొన్ని తీగెలు, వాటికున్న లైట్లు ఆ వాతావరణం వింతో ప్రశాంతంగా వుంది.

"రేపు మా బ్రదర్ పెళ్ళిచూపులు, నెల్లూరు వెళ్ళాలి కాలేజికి రావటంలేదే" అంది కుసుమ.

"మీ రాజేంద్రం పెళ్ళిచూపులకు తే నువ్వెందుకే" అంది గీత.

"బావుంది. ఇంటికి ఒక్కగానొక్క ఆడపిల్ని ఈమె ఓ కే చేయందే వదిన ఇంట్లో ఎలా అడుగు పెడుతుందే" అంది రాధ.

"అదేం కాదే. డాడీ, మమ్మీ, బ్రదర్ వెళ్తున్నారు. ఇంట్లో నాకొక్కర్తికి ఎట్లా తోస్తుంది."

"అంతేనా ... లేక ... నీకూ ఏదైనా సంబంధం..." కొంటెగా అంది గీత.


"ఛీ. అదేంలేదు."

"ఛీ. అంటున్నావు, అసలు పెళ్ళే చేసుకోవా."

"ముందీ బి. యస్ సి కావాలిగా."

"ఫినిష్ కాగానే ఓ కోటీశ్వరుడు రడీగా వున్నాడనుకొంటాను... పెళ్ళి... ఆ తర్వాత ... హనీమూన్ అమెరికాకో ... స్విట్జర్లెండుకో" అంది గీత నవ్వుతూ.

'పెళ్ళి కాగానే భర్తతో అమెరికాకో, మరో చోటికో వెళ్ళితీరాలా గీతా?"



"వెళ్ళకా! డబ్బున్నవాళ్ళు సాధారణంగా వెళ్తూనే వుంటారు కదే."

"ఉండొచ్చు కాని రేపు నేను చేసికో బోయేవాడు సారీ. నన్ను చేసికోబోయే వాడు హనీమూన్‌కి తీసికెళ్ళగల శ్రీమంతుడు కాకుంటే."

"కాక ఏమవుతాడు" గీత వెంకిగా రెట్టించింది.

"నేనొక సాధారణమైన మనిషిని చేసుకుంటే."

"ఇంపాజిబుల్."

"ఎందువల్ల."

"మనలాంటి అమ్మాయిలంతా పెళ్ళి, డబ్బున్నవాడితోటి జరగాలని... తనూ, భర్తా హాయిగా తిరగాలని కోరుకుంటారు కన్క"

"అదేం కామన్... థీరియా అందరి విషయం ఒకటే కావటానికి" అంది కుసుమ.

"కబురు కాదే... ఇది జీవితం...డబ్బున్నవాణ్ణే చేసికోవాలనుకోవటం కామన్."

"కామన్ కాదు. నా మటుక్కు నేను డబ్బుకు ప్రాధాన్యత ఇవ్వను."

గీత నవ్వి ఊరుకొంది.

"ఎందుకే నవ్వుతావు."

"ఏం లేదులే."

"ఫరవాలేదు చెప్పూ."

"చెప్తే నువ్వు అఫెండ్ అవుతావు."

"ఫరవాలేదు చెప్పు... ఫర్ ఆర్గ్యుమెంట్ సేక్."

"అయితే చెప్తాను. డబ్బులో పుట్టిపెరిగావు నువ్వు. అంచేత డబ్బున్నవాణ్ణి చేసుకోవని చెప్పినా పెద్ద ఆశ్చర్యం లేదు. నువ్వెవర్ని చేసుకొన్నా. నీ అన్నతోపాటు నువ్వూ సగం ఆస్తి వాటా పంచుకొని పోతావుగన్క."

"ఏడిశావ్! డబ్బు నా తండ్రి నుంచి నే నెందు కాశిస్తానే. నేను పెళ్ళి చేసుకొనేది సాధారణమైన వాణ్ణి, మనసున్నవాణ్ణి... అన్నానేగాని తలమాసినవాణ్ణి, పెళ్ళానికి తిండి పెట లేనివాణ్ణి అనలేదుగా?"

"అంటే."

"డబ్బుకంటే మనసే ముఖ్యమే" అంది కుసుమ.

"మనసున్నవాడంటే."

"మన్ని పువ్వుల్లో పెట్టి చూసుకొనే వాడు."

"రోజా నిన్ను పువ్వుల్లో పెట్టి చూసుకునేందుకు సరిపడేన్ని పూలు కొనగలంత డబ్బు కలవాడు కావాలిగదే" అంది గీత.

"అన్నుంటే నువ్వు... ఏ డబ్బున్న వాణ్ణో కట్టుకొనేటట్టున్నావు" అంది కుసుమ గీతని.

"నేనా... కష్టం... డబ్బిచ్చి ఓ లెక్చెరి కారికి నన్ను కట్టబెట్టడానికి మా నాన్న కోటీశ్వరుడేం కాదు. కోటీశ్వరయ్యగారి ఆఫీసు మేనేజరు" అంది గీత నవ్వి.

"అంటే చేసికోవాలని వున్నట్టేగా."

గీత మాట్లాడలేదు.

"ఏయ్...నిన్నే" రెట్టించింది కుసుమ.

గీత మాట్లాడలేదు.

అంతవరకు వాళ్ళ సంభాషణ వింటున్న రాధ "ఏమిటే దాన్ని కార్నర్ చేస్తున్నావు. హృదయం ఉన్నవాణ్ణి చేసికొంటాను అంటున్నావూ... నీ హృదయం అలాంటి హృదయం ఉన్నవాడికిచ్చేసి రెండగా ఉంచుకో అనేసావా ?" అంది.

"ఏ .. అదేం లేదే... అలా జరిగితే మన ట్రయోకి చెప్పనా?...నా అభిప్రాయం చెప్పేను. అంతే" అంది కుసుమ నవ్వి.

రాధ తనకు సపోర్టు రావటంతో పుంజుకొన్న గీత "అయితే ఈ రాజకుమారి పాతాళభైరవి సినిమాలోలా ఏతోటమాలినో కట్టేసికొంటుందన్నమాట" అంది.

"నువ్వో గుర్రంమీద వేటకొచ్చే ఏ రాజకుమారుడ్నో కట్టేసుకొంటావా?" అంది కుసుమ

వాళ్ళ సంభాషణకు పగలబడి నవ్వింది రాధ.

"ఓసేప్... మనిద్దరిని వాగించి నవ్వుకొంటోంది రాధ. చూడు కుసుమా దాని అభిప్రాయం చెప్పిందా."

"అవునే. మేరేజిగూర్చి నీ అభిప్రాయం కూడా చెప్పవల్సిందే."

నవ్విన రాధ మొహం సీరియస్ అయిపోయింది.

"ఏయ్! చెప్పవే... కుసుమ తోటమాలిని... నేను రాజకుమారుడ్ని అని చెప్పేము కదా... నీ ఓటు రాజకుమారుడు అవునా?" అంది గీత.

"నీ ఓటు తోటమాలికే అవునా" అంది కుసుమ నవ్వుతూ. రాధ క్షణం ఆగి "ఇది కథ కాదే జీవితం... కథ అయితే మీరనే తోటమాలి... రాజకుమారుడు వుంటారు. జీవితం వేరు. కథ వేరు. అయినా జీవితంలో నాకుగా నేను ఏమీ అనుకోను. ఇహ పెళ్ళి గూర్చి ఆలోచించే ఆర్థికశక్తి అవకాశం రెండూ లేవు. లేనివాని గూర్చి ఆలోచించే ఉద్దేశమూ—నాకు లేదు. జీవితంలో ఎదురైన పరిస్థితుల్ని యథాతథంగా తీసికొని జీవించటం... అందులో వున్న క్లిష్ట పరిస్థితుల్ని సాల్వ్ చేసికోవటం అంతే..." అంది.

"అంటే టేక్ లైఫ్ విల్ అవుట్ యాంబిషన్స్ ఇజ్ ఇట్" అంది గీత.

"అవును, నాట్ ఎబౌట్ యాంబిషన్స్ ఇల్యూషన్స్ వద్దంటాను. పగటి కలలు కవొద్దంటాను"

"రాధా... మీ నాన్నగారొచ్చారమ్మా... చీకటి పడింది. వెతుక్కుంటూ వచ్చేరు" పిల్చింది మాణిక్యంబ మెట్లు దిగి.

"సారీ కుసుమా... నేను చెప్పేనా... రానంటే లాక్కొని వచ్చేవు. నాన్నగారు వెతుక్కుంటూ వచ్చేరు. నేను వస్తాను" అంది రాధ లేచి.

"ఒక్క నిమిషం వుండే. కుసుమా వాళ్ళ డాడీ ఏవో బట్టలు తెచ్చేరందిగా చూసి వెళ్ళు" అంది గీత.

"ఆఁ... అవును డాడీని ఒకే కలర్ ఒకే డిజైన్ మూడు చీరలు మన ముగ్గురికి తెమ్మన్నాను. తెచ్చేరు. మనం ఒకే రోజు కట్టుకొని పోవాలే కాలేజికి" అంది కుసుమ.

"నిజంగా" ఆశ్చర్యంగా అడిగింది గీత.

"అవునే. మీ ఇద్దరికి చెరో చీరా ఇద్దామనే రమ్మన్నాను. రండి. క్రింద వున్నాయి" లేస్తూ అంది కుసుమ.

"సారీ కుసుమా నాకు చీర వద్దు."

"అదేంటే."


"ఇలాంటి ఖరీదైన ప్రజెంటేషన్స్ తీసికోవటం నా పాలసీకి విరుద్ధం. మీకు తెలుసుగా. సారీ వుంటా... వుంటా గీతా" కుసుమ సమాధానం కోసం చూడకుండానే మెట్లు దిగిపోయింది రాధ.

3

"రాధా ఈ ఉత్తరం చూడు" అన్నాడు రామయ్య.

"ఎక్కడ నుంచి నాన్నా ?"

"ఇంకెక్కడ నుంచి... ఈ ఇంటి కొక దౌర్భాగ్యుడున్నాడుగా. వాడినుంచే...చదువు ... మీ అన్నగారు ఎంత గొప్పగా రాసేడో



ధర్మపథం ధర్మరక్షణ - అవతారాలు

— బులుసు వేంకటరమణయ్య

ధర్మానికి అపాయం కలిగి, అధర్మం విజృంభించిన సమయంలో ధర్మాన్ని పరిరక్షించడానికి తాను అవతారాలెత్తగలనని భగవానుడగు శ్రీ కృష్ణుడు భగవద్గీతలో అర్జునునికి తెలియజేసి ఉన్నాడు. ఈ విషయం అందరికీ తెలుసును.

ఒకప్పుడు అక్బరు పాదుషా దర్బారులో ఉన్నప్పుడు తన ఆస్థాన విద్వాంసుడు తాన్‌సేనను ఇలా ప్రశ్నించాడు - "ధర్మానికి అపాయం కలిగినప్పుడు దాన్ని రక్షించడానికి భగవంతుడు అవతారా లెత్తుతాడని హిందువుల గ్రంథాల్లో ఉన్నది గదా! ఆ దేవునికి అనుచరులుగా ఎందరో చిల్లర దేవతలు ఉండనే ఉన్నారు! ధర్మానికి అపాయం కలిగేటప్పుడు వారిలో ఎవరినయినా ఆ ధర్మరక్షణకు నియమించ కూడదా? తానే ఎందుకు అవతార మెత్తాలి?" అని అతని ప్రశ్న. దానికి జవాబు చెప్పాలని పాదుషా తాన్‌సేనను అడిగాడు— తన్‌సేన్ క్షణం ఆలోచించి "ప్రభూ! నాకు వారం రోజులు గడువివ్వాలి. తప్పకుండా సమాధానం చెప్తాను" అన్నాడు. పాదుషా దానికి సమ్మతించాడు.

మరి నాలుగు రోజులలో పాదుషా తన కుటుంబంతోను, బంధు మిత్రులతోను ఒక సరస్సులో నౌకా విహారానికి బయలుదేరాడు. ఆయనకు అభిమాన పాత్రుడైన తాన్‌సేను కూడా ఆయనతో ఉన్నాడు. ఈ విహారం సంగతి తాన్‌సేనుకు కొంచెం ముందుగానే తెలుసును. అతడు పాదుషా కుమారుని వలెనే ఉన్న ఒక బొమ్మను తయారు చేయించి తన దగ్గర రహస్యంగా ఉంచుకున్నాడు. నౌకా విహారం సాగుతున్న సమయంలో, ఎవరికీ తెలియకుండా ఆ బొమ్మను సరస్సులో దభాలున ఎత్తివేసి "అయ్యో! అయ్యో! పాదుషావారి కుమారుడు నీటిలో పడిపోయాడు" అని అరుస్తూ అక్బరు దగ్గరకు వచ్చాడు. పాదుషా తత్తరపాటుతో కుమారుణ్ని రక్షించడానికి నీటిలోకి గెంతివేశాడు— వెంటనే అక్కడివారు నీటిలో దుమికి అగానను రక్షించారు. పాదుషాగారి కొడుకు నౌకలోనే ఉన్నాడు.

ఈ సంగతి తెలిసిన అక్బరుకు తాన్‌సేను పై చాలా కోపం వచ్చింది. అతడు చేతులు జోడించి "ప్రభూ! క్షమించాలి. నేనే తమ కుమారుని పోలిన విగ్రహాన్ని తయారు చేయించి తెచ్చి నీటిలో పడవేశాను. నా మాట విని తమరే - ఎందరో సేవకులుండగా - వారికి ఆజ్ఞ యివ్వకుండా నీటిలోకి ఉరికారు. మీ పుత్ర ప్రేమ అట్టిది! భగవంతుడికి ధర్మమే పుత్రుడు- పుత్రరక్షణార్థం ఆతనికీ మీవలెనే ఎంతో ఆతురత! అందువలనే ఇతరులైన దేవతలను ఆ ధర్మరక్షణార్థం నియమించకుండా, తానే ఏదో అవతారం ఎత్తుతూ వుండడం జరుగుతుంది. ఇది తమకు తెల్పడానికే నేనీ నాటకం ఆడాను. మన్నించండి" అన్నాడు.

అక్బరు ప్రభువు దిగ్భ్రాంతుడైనాడు. తాన్‌సేన్ యుక్తికి చాలా సంతోషించాడు ★

దిగిరాని స్వర్గాలు

చూసి నేను సంతోషించాను. నువ్వూ సంతోషించు" ఆవేశంగ చేతిలో ఉత్తరాన్ని క్రిందపడేశాడు రామయ్య—

రాధ ఉత్తరం తెరిచింది.

నాన్నకు నమస్కారములు,

ఇక్కడ నేనూ మీ కోడలు క్షేమం. అక్కడ మీరూ రాధ క్షేమం అని భావిస్తాను. మీరు రాసిన ఉత్తరం అందింది. ఇదివరకులా ట్యూషన్స్ చెప్పటం కుదరటంలేదని - వచ్చే పెన్షన్‌తో గడవటం కష్టంగా వుందనీ... రాధ పెళ్ళి ఈ సంవత్సరంలో చేయాలనీ రాశారు.

మీ ఆరోగ్యం బాగాలేకుంటే ట్యూషన్స్ మానేయండి. మనకు నాలుగు గదులు అనవసరం. ఇంట్లో రెండు గదులు అద్దెకిస్తే.. ఓ ఏభై రూపాయలు రాకపోవు. అద్దెకివ్వండి. నేను ప్రతినెలా డబ్బు పంపటానికి కుదరదు. నాకే కష్టంగా వుంది.

రాధ పెళ్ళి విషయం తొందరలేదు ... చదువుకుంటోంది కదా! రాధకు నా ఆశీర్వచనములు. మీ ఆరోగ్యం జాగ్రత్త...

— రామం.

"అన్నయ్య రాసిందాంట్లో తప్పేముంది నాన్నా"

"ఎందుకమ్మా ... నే నెక్కడ బాధపడతానోనని అలాంటి కబుర్లు చెప్పావు. నెలకు ఆరువందలు తెచ్చుకుంటున్న కొడుక్కు.. నెలకొక ముప్పయి రూపాయలు పంపమని తండ్రి రాస్తే - ఇచ్చే సమాధానం అదా!... నీ పెళ్ళికి తొందరేమి లేదా ?... వెధవ కొడుకు. వెధవ కొడుకు. ఇలాంటి కొడుకుల కోసమేనా - కొడుకు పుట్టాలో అని అలమటించిపోతూ వుంటారు జనం."

"దూరాన్నుంచి మనం ఎంతగానైనా విమర్శించ వచ్చు - పాపం ... అన్నయ్య పరిస్థితి ఎలా వుందో."

"చాల్లే ఊరుకో రాధా ... మీ నాన్న చాదస్తుడేకాని— మతిలేనివాడు కాదు. మొన్న విజయవాడ నుంచి వచ్చిన వెంకట్రామయ్య మాష్టరు చెప్పేరు. మీ అన్న స్కూటర్ కొన్నాడని, స్థలం కొని శంకుస్థాపన చేసేడని. తెలుసా?"

రాధ మొదటిసారిగా వినటంవల్ల ఆశ్చర్యపోయింది. "నిజమా నాన్నా."

"అంత అక్షరాలా నిజం."

"ఏయ్...రాధా..." అంటూ లోపలికొచ్చింది గీత. రామయ్యను చూడగానే "నమస్కారం మాష్టారూ" అంది.

"రామ్మా...రా ... బాగా చదువుతున్నావామ్మా"

తల వూపింది గీత.

"రావే...కూర్చో" అంది రాధ.


"లేదే ... వెళ్ళిపోవాలి. మా యింట్లో బొమ్మల కొలువు. సాయంత్రం పేరంటానికి తప్పకుండా రావాలి" బొట్టు పెడుతూ అంది గీత.

(ఇంకా వుంది)


అమ్మా, మనబీరువాలలో కూడా
ఓడోనిల్ ఎందుకు
పెడుతున్నాం?
ఎందుకంటే
ఓడోనిల్ పురుగుల్ని, బొద్దింకల్ని,
తరిమివేస్తుంది, పురుగులు కొట్టెయ్యకుండా
బట్టల్ని తాజాగా, సువాసన
చిందేలా చేస్తుంది.
జాగ్రత్త—
నకిలీవి
వస్తున్నాయి
odonil lavender
ODONIL
AIR PURIFIER
& ANTI-MOTH
బల్సారా
—సౌఖ్యమైన జీవనానికి
అధునాతన సాధనాలు
BALSARA
కలరా ఉండలకన్న 30 రెట్లు శక్తివంతమైనది.
ఇళ్ళల్లో, ముఖ్యంగా మరుగుదొడ్లలో గాలిని
తాజాగా, దుర్వాసన లేకుండా చేస్తుంది.
CHAITRA-BLS-186 TE

కొత్త చొక్కా

—రసరాజు



తూర్పు తెల్లవారింది.

అప్పటికే - సంతపాకలో - సందడి మొదలయింది.

ఒకమూలగా సాధుతాతయ్య తంబురా వేసుకొని తత్వాలు పాడుకొంటున్నాడు...

రంగదాసు మరో పక్కగా కూర్చొని ముఖానికి రంగు పూసుకొంటున్నాడు...

కుంటోడు పరేసరి - పందు కోతికి పువ్వులగౌను తొడుగుతున్నాడు...

సీతాలు తాబేలుకి కుంకుమబొట్లు పెడుతూ కూర్చుంది...

చివరి పనుల్లో వాళ్ళు మునిగిపోయారు. కానీ - అక్కడొక చిన్నోడే కనిపించడం లేదు!...

"చిన్నోడేడిరా..." గోగులయ్య మూలుగుతూ అన్నాడు - కుంటోడితో.

"యేమోరా అయ్యా..."

"అసలు రాత్రొచ్చేడా పాకలోకి..."

"వచ్చి పడుకొన్నాడుగందా..."

"అదేటి చిన్నోడు!" - రోడ్డుపై మెరుపులా మెరిసిన చిన్నోణ్ణి, చిటుక్కున చూపించింది సీతాలు.

చిన్నోడు రోజూకంటె ముందే లేచేడీవేళ. చద్దికూడు తినేసి - అప్పుడే నర్సింవయ్య బడ్డీదగ్గిర "డవ్‌టీ" చప్పరిస్తున్నాడు. చిన్నోడు లేకపోతే సంతపాకలో జనానికి - అసలు బతుకుతున్నట్టే అనిపించదు... అంతగా అతుక్కుపోయాడు? పల్లెటి ఉంగరాల జుట్టు, అంతకంటే నల్లగా బండబారిన శరీరం - గుండ్రని పల్లెటి కళ్ళు. వేరేదు పండులా ఉన్నా - అందంగా - తీరిగా - ఉంటాడు. అనాధగా ఎప్పుడు రోడ్డున పడ్డాడోగాని, అప్పుడే నూనూగుమీసాల వయసులో పడ్డాడు.

"...ఏరా చిన్నోడా! రాత్రేడకుబోయి వా(వా!" - చిన్నోడు పాకలోకి అడుగు పెడుతుండగా కుంటోడు పలకరించాడు.

"డిష్యుం.. డిష్యుం..." - పిడికిళ్ళు బిగించి అభినయం చేశాడు చిన్నోడు.

"స్టంటు సినిమాకా..."

ఒక్కసారి హీరోనవ్వు విసిరి - రివ్వున - పాకలో తనదంటూ ఏర్పరచుకొన్న జాగా దగ్గిరికెళ్ళి పోయాడు తీరిగా చిన్నోడు.

[illegible] మీ నుంచి పొడుగాటి గోనె సంచెను తీసికొని, బీడికి నిప్పు ముట్టించాడు.

పాకలోకి ఒక్కసారి పరకాయించి చూశాడు...

అందరూ - రోడ్డుపై పడ్డానికి సిద్ధంగా ఉన్నారు.

చిన్నోడు గట్టిగా మూడుదమ్ములు లాగి - సంచి దులిపాడు.

...పంచదారమిల్లు కూత పెట్టింది!

సాధుతాతయ్య తంబురా తీసికొని - పాక బయటికొచ్చాడు...


రంగదాసు రోడ్డెక్కాడు...

కోతిని తీసుకొని కుంటోడూ - ఆ వెనకాల సీతాలూ - అందరూ విడివిడిగా రోడ్డున పడ్డారు.

చిన్నోడు - చివరిదమ్ము లాగి - ఉత్సాహంగ ఈలవేసుకొంటూ - తనూ రోడ్డెక్కాడు.

* * *

పగలంతా పాదయాత్ర చేసి - సూర్యుడస్తమించే వేళకి - కాళ్ళీడ్చుకొంటూ వచ్చే రకరకాల బిచ్చగాళ్ళకి - ఆదివారం మినహా - ఆ సంతపాక ఒక్కటే అనాధ శరణాలయం.


మిరమిట్లు గొల్పే తెలుపు
చూడగానే
అందరి నోట ఒకే మాట...
ఇది తప్పక
డెట్
డిటర్జెంట్
బిళ్ల వుతుకే
Supreme
det
detergent washing cake
Shilpi DM 35A/78 Tel

కొత్త చొక్కా

దారిచుట్టూ ఎప్పుడూ విడతెగని రొమ్ముకంపు...

చెవులు చిల్లులు పడేలా కుక్కల అరుపులు...

పందుల కాట్లాటలు...

ఆ పాకలో జనానికందరికీ సిన్నోడు తల్లో నాలిక. అందరికీ వల్లమాలిన మమకారం. పాకలో వచ్చిన గొడవలన్నిటికీ సిన్నోడే పరిష్కారమార్గం చూపుతుంటాడు. సిన్నోడు లేందే ఎవ్వరికీ కాలక్షేపం కాదు. ఎవరికైనా రోగం—రొష్టూ వస్తే గవర్నమెంటు హాస్పిటల కెళ్ళి—మందు తెచ్చి—వాళ్ళకి సేవచేసేవరకు నిద్రపోడు! హుషారు తప్పి ఉసూరుమంటూ ఉండటం — సిన్నోడికి తెలీనే తెలీదు. రాత్రి పడిందంటే— అందరూ భోంచేశాక— సిన్నోడు గ్రామ రామాయణం ప్రారంభిస్తాడు. ఏ వీధిలో— ఏం జరిగిందీ— ఎలా జరిగిందీ— పూసగుచ్చినట్లుగా ఒక్కొక్కటీ ఆసక్తిగా చెబుతుంటాడు. ఒకోరోజు గ్రామరామాయణానికి స్వస్తి చెప్పి— కేవలం సినిమా కథలే చెబుతుంటాడు. సినిమా గొడవలంటే పాకలో జనానికి భలే మోజు! బతిమాలి మరీ చెప్పించుకుంటారు. ఎక్కడా ఏదీ మర్చిపోకుండా బహు చాకచక్యంగా సినిమారీళ్ళు కళ్ళెదుట తిప్పుతాడు సిన్నోడు.

సిన్నోడికీ, పాకలో మసిలే మిగతా జనానికీ— సంపాదనా మార్గంలో ఎంతో తేడా వుంది! అసలు సిన్నోడు ఎన్నుకున్న పద్ధతే వేరు!...

పొద్దు పొడవకుండానే— రాత్రి దాచుకొన్న "చద్ది"ని తినేసి— ఆ తర్వాత హుషారుగా ఉండటానికి బడ్డీ కొట్లో టీ తాగి—అప్పుడు రోడ్డెక్కుతాడు సిన్నోడు. ఆ నిమిషం నుండీ సిన్నోడి సంపాదన మొదలవుతుంది.

ఒక పొద్దుగాటి గోనెసంచెను సంపాదించుకొన్నాడు. మిల్లు కూయగానే- రోడ్ల మీద పడి— దొరికిన చెత్త కాగితాలన్నీ సాయంత్రం పడే వరకు సంచినిండా నింపుకొని, మసీదు పక్క కొట్టు దగ్గిర అమ్ముతుంటాడు. అర్ధరూపాయో, రూపాయో మిగుల్చుకొని మిగతా పైసల్ని పాకలోకి తీసుకెళ్ళి సీతాలు చేతికిస్తుంటాడు. సీతాలు ఆ డబ్బులతో— తనతోపాటు సిన్నోడికీ వండి పెడతుంది.

సూర్యుడు నడినెత్తి మీదకొచ్చాడు. ఎండ మండిపోతోంది. రోడ్లమీద జనసంచారం క్రమంగా మందగించింది. సిన్నోడు మెయిన్ రోడ్డు ఆ పొడుగునుంచి ఈ పొడుగు వరకు భుజం పై సంచి వేసుకొని కళ్ళు కాయల్గా చేసుకొని చెత్త కాగితాలకోసం వెతకటం ప్రారంభించాడు. ఏం ఖర్మో... సంచిలో కనీసం నాల్గోవంతు చెత్త కూడ నిండలేదు. ఇదేపని మొదలెట్టిన కొత్త కుర్రాళ్ళు ఇద్దరు ముగ్గురు బస్టాండు సమీపంలో తన కెదురు పడటం సిన్నోడు చూశాడు. ఈ నాటి తన అసంతృప్తికీ, నిరుత్సాహానికీ వాళ్ళే కారకులు అని గ్రహించడానికి తనకి ఎంతో సేపు పట్టలేదు. "ఎవరి పొట్ట వాళ్ళది.." అని సరిపెట్టుకొన్నాడే తప్ప మరోరకంగా అసూయ పడలేదు. కాని, సిన్నోడి మనసులో కలకలం బయల్దేరింది. రేపట్నుంచి కాగితాలు ఇలాగే దొరికితే తన బతుకు ఏంగాను?... ఎవరి దేహీ అని అర్థించకుండా బతకాలన్న తన ఆశయాన్ని ఏ గంగలో కలపాలి?... కష్టపడి పనిచేసేటంత పరిస్థితి కూడ తనకు భగవంతుడు కల్గించలేదే!... పొట్టకోస్తే అక్షరం ముక్క రాని తనకి— పైగా ఒక చెయ్యి కూడా అవిటి!

...ఐదు గంటలయింది.

సిన్నోడు మసీదు పక్క ఫకీరయ్య కొట్టు దగ్గిరికెళ్ళాడు. అప్పటికే ఆ ముగ్గురు కుర్రాళ్ళు చెత్త కాగితాలు తూకం వేయించి డబ్బులు పుచ్చుకొంటున్నారు.

సిన్నోడు సంచి గుమ్మరించాడు— నీరసంగా.


ఫకీరయ్య అడిగాడు— "ఏంట్రా సిన్నోడా... దేశంలో చెత్త కూడా కరువై పోయిందేట్రా!" అని.

సిన్నోడు చిరునవ్వు నవ్వి ఊరుకున్నాడు కుర్రోళ్ళ కేసి చూస్తూ. ఫకీరయ్య చెత్త తూకంవేసి— రూపాయిబిళ్ళ చేతిలో పెట్టాడు. సిన్నోడి మనస్సు చివుక్కుమంది. వృత్తి మొదలుపెట్టాక, ఇంత తక్కువ డబ్బులెప్పుడూ తన చేత్తో పుచ్చుకోలేదు.


...ఇదే ప్రాప్తం అనుకొని సంతపాకకేసి నడిచాడు దిగులుగా సిన్నోడు.

ఆ రాత్రి సిన్నోడు సంతపాకలో జనానికి ఏ కథా చెప్పలేదు. చెప్తితే తన





పోలింగ్ కేంద్రాలు
మీ వారి పేరేమిటో చెప్పమంటే చెప్పరేం?!
పిన్నిగారూ నిన్నే అడుగుతున్నారు!
యేమోనమ్మా పాడూ నాకు సిగ్గేస్తూంది!
మీ యాయన పోలిగాడైతే! సుబ్బిగాడు అంటావేం?
ఆ తాగుబోతు సచ్చినోణ్ణి వదిలేసి, సుబ్బిగాణ్ణి వుంచుకున్నా లెండి
ముద్రవేసే పుల్ల ఓటుతోపాటే యిచ్చాను.
ఓహో! అదా!! ఓటు కొంక పుగాకు చుట్ట యిస్తున్నారనుకొని చెవిలో పెట్టుకున్నాలెండి
బొమ్మలుంటాయన్నారు ఎకడ్డడండీ కనబడులేదు
నీ కిచ్చిన ఓటుమీద వుంటాయి చూడవయ్యా బాబూ!!
ఓటు తీసుకున్నాక బయట కెళ్ళకూడదయ్యా!
మరి ఎలాగండో! మీరు నా పేరు అడిగే సరికి మా అయ్యగారు చెప్పిన బొమ్మ మర్చిపోయాను
యావండోయ్! లోపల యేంజేస్తున్నారు? తొవరగా ముద్ర వేసుకురావాలి!!
ఓటెవరికెయ్యాలాని ఆలోసిత్తున్నాలెండి!!
కేటూరి



(గత సంచిక తరువాయి)

సంధ్య బజార్లో నడుస్తున్నది. హరికృష్ణ ఏ సమయంలోనైనా ఎదురుపడొచ్చని ఊహించింది. ఒక కన్ను బజార్లో వచ్చే జనంమీద కేంద్రీకరించి ఆలోచనల్లో పడింది. తను ఊహించినదానికంటే చాలా ఎక్కువగా తనుకు హరికృష్ణ ఇంట్లో ఆదరణ చిక్కినా స్వరూపారాణి మీద, హరికృష్ణ అభిప్రాయం ఏమిటో బొత్తిగా తెలియలేదు. స్వరూప అతనికి నచ్చిందా లేదా? ఆ విషయం తెలుసుకుందామని, సంధ్యకు ఆత్రుత కలిగినా, తనుగా బయటపడి అడగాలనిపించలేదు. ఏమైనా ఓపికపట్టాలి! త్వరపడగూడదు అని నిర్ణయించుకుంది.

సంధ్య లెవెల్ క్రాసింగ్ దాటుతుంటే, హరికృష్ణ సైకిల్మీద వస్తున్నాడు! సంధ్య గుండె లయతప్పింది. నిర్భయంగా హరికృష్ణ ముఖంలోకి చూసింది. హరికృష్ణ సంధ్య కళ్ళలోకి సూటిగా చూశాడు. ఒక్క క్షణం ఎక్కడ చూశానా? అన్న ఆలోచనల్లో పడిపోయినట్లున్నాడు హరికృష్ణ.

సంధ్య ముందుకు వెళ్ళగా హరికృష్ణ సైకిల్, సంధ్యను దాటిపోయింది.

4

గిరిజ, సంధ్యలు మెడికల్ కాలేజీ రోడ్డు మీదుగా నడిచి రైల్వేస్టేషన్ చేరుకున్నారు. గిరిజ బుక్స్టాలువైపు త్రోవతీసింది.

రెండు నిముషాలపాటు పుస్తకాలనూ, వీక్లీలనూ పరిశీలించింది.

షాపువాడు గిరిజ దగ్గరకొచ్చి "ఎయిర్పోర్టు వచ్చింది, ఇమ్మంటారా?" అని అడిగాడు.

"చదివాను!" అన్నది గిరిజ.

"ఫైనల్ డైయగ్నోసిస్!"

"అదీ అయింది!"

షాపువాడు ఒక బొత్తి పుస్తకాలను తీసుకుని వచ్చి, గిరిజముందుంచి, "చూసుకోండి! ఇవన్నీ కొత్తగా వచ్చాయి!" అన్నాడు. గిరిజ పుస్తకాలను పరిశీలించి ఆఖరుకు 'వాలీ ఆఫ్ డోల్స్' అన్న పుస్తకాన్ని తీసుకుని డబ్బులిచ్చింది.

సంధ్య, గిరిజ చేతిలోని పుస్తకాన్ని అందుకొని, కవర్పేజీను చూస్తూ ఉంది. గిరిజ మరికొంచంసేపు పరిశీలించి "పద!" అన్నది. ఇద్దరు మెల్లగా స్టేషన్లోకి నడుస్తున్నారు.

"అదేంటి? వీక్లీలు తీసుకోవా?"

"ఇక్కడ తీసుకోను! విజయవాడలో తీసుకుంటాను. ఇక్కడ వీక్లీ కొంటే, అది నాతో ఇంటికి రాదు. రైల్లో అందరూ అడుగుతారు. ఎవరో ఒకరు — విజయవాడ స్టేషన్ వచ్చేప్పటికి, సగం కథలో ఉంటారు. 'గిరిజా! ఈ కొంచం రాత్రికి చదివి, రేపు ఇస్తాను!' అంటారు. దాంతో ఇక ఆ వీక్లీకి, మనకూ రుణం తీరినట్లే."

"నిజమే! గిరిజా! పుస్తకాలమీద ఇంత విచ్చలవిడిగా ఖర్చుపెడితే ఎలాగా? నీ జీతం ఇంట్లో ఇవ్వవు! పోనీ, సేవింగ్సులోనన్నా వేసుకోరాదూ?"

"ఎందుకూ, సేవ్ చెయ్యడం? మావాళ్లకు నా సంపాదన అవసరంలేదు! ఇంక పీనాసితనం ఎందుకు చూపాలి?"

సంధ్య అప్రతిభురాలు అయింది.

"అదేంటే? ఆడపిల్లవు! ముందు ముందు పెళ్లి..."

"పెళ్లా? నాకా? ఈ ఇండియాలో నన్ను పెండ్లి చేసుకొనేవాడున్నాడంటావా?"

"ఏమో? లోకోభిన్నరుచి!"

"సంధ్యా! ఎందుకే నిన్ను నీవు మభ్యపెట్టుకుని, నన్ను మభ్యపెడుతావు? నీకు అందం ఉంది, చదువు వుంది అయినా నిన్ను పెండ్లి చేసుకోవడానికి ఎవడు సిద్ధంగా ఉన్నాడు? నాకు కట్నం ఇచ్చేవాళ్ళు ఉన్నారు. అయినా అంద చందాలు లేవుగనుక, నాకు పెండ్లి కాదు. సంధ్యా! నాకు పెండ్లి కాదు, అని నేనేనాడో నిర్ణయించుకున్నాను. నాకు పెండ్లి కాకపోయినా బాధలేదు. ఇలా దర్జాగా స్వతంత్రంగా బతికేస్తాను. ఆనందంగా జీవిస్తాను. నా పుస్తక ప్రపంచంలోకి పోయానంటే నాకెంతో ఆనందంగా ఉంటుంది. పుస్తకాలు వుంటే చాలు నాకింకేమీ అవసరంలేదు. నా తీరని కోరిక ఏంటో తెలుసా?"

"చెప్పు?"

"నాకు ఎవరైనా యావజ్జీవ ఖైదు శిక్ష విధించాలి! అయితే నన్ను జైలులోనాక ఒక పెద్ద లైబ్రరీలో బంధించి, వేళకింత అన్నం పెడితే చాలు! జీవితాంతం నిర్విచారంగా గడుపగలను."

"గిరిజా! నీవు పెద్ద పెసిమిస్ట్వే! అయినా చెబుతున్నాను విను. నీకు తప్పక పెండ్లి అవుతుంది. పొద్దున చెప్పావు చూడు — బాహ్య సౌందర్యంకంటే హృదయ సౌందర్యం గొప్పదని. నీలాగా భావించేవాళ్ళు ప్రపంచంలో నీవు ఒక్కదానివే ఉండవని నా అభిప్రాయం. ఎక్కడో... ఎప్పుడో... నీలాటి భావనలు కలిగిన పురుషుడు, నీకు తప్పక తగులుతాడు. అతడితో నీకు వివాహం అవుతుంది. గిరిజా! నీ మనస్సును, నీ హృదయాన్ని పవిత్రంగా ఉంచుకోవే! పెండ్లి కాలేదన్న కచ్చతో, చాలామందిలాగా నీదృక్పధాన్ని ద్వేషభూయిష్టం చేసుకోకు."

"సంధ్యా! నీ స్నేహం అంటే, నాకు చాలా ఇష్టం! అందులో ఓ రహస్యం ఉంది! చెప్పనా?"

"చెప్పు!"

"నాకు పెండ్లి అవుతుంది, అని కనీసం నోటితోనైనా అనే, ఏకాకి ప్రాణివి ఈ ప్రపంచంలో నీవేనే! అందుకే నీవంటే నాకిష్టం. నాకు పెండ్లి కాదు అని, అనుకుంటాను. డోంట్కేర్ అనిగూడా అనుకుంటాను. కానీ, ఒక్కొక్కప్పుడు బింకం సడలిపోయి బాధ కలుగుతుందే! అప్పుడు నీవు జ్ఞాపకం వస్తుంటావు! అప్పుడు నీ మాటలు నెమరువేసుకుని దుఃఖాన్ని తగ్గించుకుంటాను!"

ఇలా మాట్లాడుకుంటున్నారు సంధ్యా, గిరిజలు ప్లాట్ఫాంమీద ఒక మూలగా నిల్చుని. ఇంతలో బండి కదులబోతున్నది అని తెలుసుకొని, ఇద్దరూ లేడీస్ కంపార్ట్వంక బయలుదేరారు. లేడీస్ కంపార్ట్మెంటు క్రిక్కిరిసివుంది. ఆ కంపార్ట్మెంటు అంతా దాదాపు సీజన్ టికెట్ ప్రయాణికులతో నిండివుంది. పది సంవత్సరాల పిల్లలనుండి, ముప్పై నలభై ఏండ్ల స్త్రీలదాకా వున్నారు. వాళ్ళంతా స్టూడెంట్లూ ఉద్యోగస్తులూ.

సంధ్యా, గిరిజా కంపార్ట్మెంటులోకి ఎక్కి లోపలికెళ్లారు. సరోజినీ బృందంవారు ఒక మూలన కూర్చుని ఉన్నారు. వాళ్ళ నడుమ, రెండు సీట్లపైన పుస్తకాలు పెట్టారు సంధ్యా, గిరిజ అక్కడికెళ్లి పుస్తకాలు తీసి, ఆ సీట్లపైన కూర్చున్నారు.

సరోజినీ బృందంవారు స్వరూపారాణి పెండ్లి చూపులను గురించి చర్చించుకుంటున్నారు. బండి కదిలింది.

వాళ్ల సంభాషణను విని, గిరిజ విసుగ్గా అన్నది. "మగవాళ్ళ మనలనుగురించి చేసే విమర్శ పచ్చి నిజం! ఎంతసేపూ పెండ్లిడబ్బా, గొడవలేనా? ఈరోజా మంచి టాపిక్ను గురించి మాట్లాడుకుందాం? ఏం?"

"సరే మొదలెట్టు, ఏం మాట్లాడుకుందాం?" అన్నది సరోజిని.

"స్త్రీలూ — హక్కులూ! అన్న విషయం!"

"ఓ కే."

జరిగిన కథ-3 : సంధ్య, స్వరూపారాణి స్నేహితురాండ్రు. సంధ్య గుంటూరులో టైపిస్టుగా పనిచేస్తోంది. ఆరోజు స్వరూపారాణి పెండ్లిచూపులు అవటంవలన రోజూకంటే ముందుగా విజయవాడకు వస్తున్న సంధ్య ట్రెయిన్లో పెండ్లికొడుకు హరికృష్ణను చూసి, అతను స్వరూపారాణికి తగడనుకొంటుంది. అతన్ని తన ప్రక్కన ఊహించుకొని ఆనందిస్తుంది. హరికృష్ణ విషయంలో ఎటూ తేల్చి చెప్పలేకపోతుంది స్వరూపారాణి. సంధ్య హరికృష్ణ ఇంటికి వెళ్ళి అతని తల్లి భ్రమరాంబను, చెల్లి మల్లికనీ తన వాక్చాతుర్యంతో ఆకట్టుకొంటుంది.



"మన దేశంలో స్త్రీలు, కలకాలంగా..."

"మేడం! స్వరూపరాణిని, నిన్న పెండ్లి చూపులు చూసిన ఆయన పేరు హరికృష్ణ!" అన్నది మంగళ. మంగళ విజయవాడ నుండి గుంటూరుకు వచ్చే మెడికల్ స్టూడెంటు. ఆమెకు సంధ్య వయస్సు ఉంటుంది. సామాన్యంగా, ఆమె పిల్లతో కలవదు. ఆమె విజయవాడనుండి ఆరింటికే బయలుదేరే బండిలో గుంటూరు వెళ్ళిపోతుంది. రాత్రి ట్రైన్‌లో తిరిగివస్తుంది. ఎప్పుడోగాని, పిచ్చి టైమింగ్స్‌లో ప్రయాణం చేయదు.

మంగళ మాటలతో అంతా ఆశ్చర్యంలో మునిగిపోయారు. గిరిజకూడా చప్పున తన స్పీచ్ ఆపింది.

"హరికృష్ణ?" ఆశగా అడిగింది సరోజిని.

"నైస్ నేమ్!"

"రొమాంటిక్ నేమ్!"

"నీకెలా తెలుసు?" సరోజిని ప్రశ్న.

"కొంపతీసి, గిరిజ చెప్పినట్లుగా ప్రతి బ్యాంకీ తిరిగివచ్చావా? ఐదు రూపాయల కాగితం పుచ్చుకుని?" మరో అమ్మాయి వెక్కిరించింది.

ఇలా ప్రశ్నల వర్షం కురిపించారు అంతా. సంధ్య గుండెలు ఝల్లుమన్నాయి! తనముండి ఎవరో హరికృష్ణను లాక్కుని వెళ్తున్నట్లు తోచింది. సంధ్య విమర్శగా మంగళవంక చూసింది. మంగళ కూడా రూపసి అనిపించగా సంధ్య రక్తం పరుగులుతీసింది.

"అతను స్టేట్ బ్యాంక్‌లో వర్క్ చేస్తున్నాడు. రెసిడెన్సు పట్టాభిపురంలో. రియలీ హి ఈజ్ హేండ్సమ్! ఒక్క చెడ్డ అలవాటు గూడా లేదు. ఎనిమోర్ క్వశ్చన్స్?!"

మంగళను లేడీ జేమ్సుబాండా? డిటెక్టివ్ పర్సన్ అసిస్టెంటా? లేక ఈమె సి. ఐ. ఎ. గూఢచారా? కె. జి బి. మనిషా అని అంతా ఆశ్చర్యంగా చూస్తున్నారు. గిరిజ విసుక్కుంటూ తను కొన్న పుస్తకం తెరిచి, అందులో ముఖం దాచుకుంది.

"మంగళా! నీవు చెప్పేది నిజమా?" అడిగింది సరోజిని.

"కరెక్టు మేడం!"

"ఎలా కనుక్కున్నావు?"

"సింపుల్! మా కజిన్ ఒకరు ట్రెజరీలో వర్క్ చేస్తున్నారు. ఇందాక లంచ్ అవర్లో అతనికి రింగప్ చేశాను. పెండ్లికుమారుని వర్ణన గురించి చెప్పాను. అతడు నీకు తెలుసునా అని అడిగాను. వెంటనే ఈ విషయాలు చెప్పాడు."

స్వరూపరాణిని హరికృష్ణ నచ్చుతాడా లేదా అన్న విషయం తర్జనభర్జనలు జరిగాయి. ఇంకా అనేకరకాలైన పెండ్లిచూపులూ అందులో యువతీయువకుల ప్రవర్తనలూ చర్చకు వచ్చాయి. ఆ తరువాత లౌ ఎఫైర్లను గురించి చర్చ వచ్చింది. అంతా ఆ చర్చలలో పాల్గొంటే సరోజినిమేడం, సంధ్య, గిరిజలు పాల్గొనలేదు. గిరిజ తన పుస్తక పఠనంలో పడిపోయింది. సరోజినిమేడం ఏంటో ఆలోచిస్తున్నది. సంధ్య సరోజినిమేడం ముఖకవళికలను పరిశీలిస్తున్నది.

సంధ్య సరోజనిమేడం చెల్లెలు పార్వతిని గురించి ఆలోచిస్తున్నది. బహుశః సరోజనిమేడం గూడా హరికృష్ణకు తన చెల్లెలిని ఇచ్చి పెండ్లి చేసే విషయం గురించి ఆలోచిస్తూ వుంటుంది అనుకుంది.

పార్వతి గూడా చూపులకు బాగుంటుంది. విజయవాడలో బి. ఏ. చదువుతున్నది. పది పదిహేనువేలదాకా కట్నం ఇవ్వగలరు గనుక, హరికృష్ణ సంబంధం పార్వతికి సెటిల్ కావచ్చు. పార్వతి తండ్రి విజయవాడలో చిన్న వ్యాపారం చేసుకుంటున్నాడు. కొడుకులూ, కూతుళ్ళు అందరూ విద్యావంతులు—ఉద్యోగస్తులు. భ్రమరాంబకు పార్వతి సంబంధం ఆశను కలిగించవచ్చు.

స్వరూపరాణి సంబంధం కుదరకపోయినా పార్వతి సంబంధం కుదరవచ్చు. తను హరికృష్ణను ప్రేమించడం వన్‌వే ట్రాఫిక్కే అవుతుందా? ఛీ! ఛీ! ఎంత అవమానం? అసలు ఈ ఎడ్వెంచరస్ అయిడియా తన బుర్రలో ఎలా ప్రవేశించింది? తన ప్రేమ ఎలా ఫలిస్తుంది? ఆడపిల్ల తనుగా ప్రేమించి సఫలీకృతం చేసుకున్న ప్రేమ ఘటన యెక్కడన్నా వున్నదా? ప్రేమ విషయంలో గూడా మగవాళ్ళదే పైచేయియా? మగవాడు ప్రేమించి వెంటబడితే ఆమోదించడమేనా ప్రేమంటే? ప్చ్! చాలా హోప్‌లెస్‌గా కనుపిస్తున్నది. తనకు ఎవరు ధైర్యం చెబుతారు? ఎవరికైనా తను ఎలా చెప్పుకోగలదు? ఆఖరుకు గిరిజకు కూడా చెప్పగూడదు.

ఇంతమంది డబ్బులమూటలను కట్టుకొని పెద్దవాళ్ళు వెంటబడుతుంటే వీళ్ళందర్నీ తప్పించుకుని డబ్బులేని తను హరికృష్ణను సమీపించగలదా? ఆఖరుకు ... గిరిజలాగా ... తనూ ... అవివాహితగా మిగిలిపోతుందా? తల్లీ! కనకదుర్గమ్మా! నేను తలపెట్టిన పని మానవ ప్రయత్నంతో అయ్యేట్లు లేదు దైవబలం లేకుంటే కార్యం సాఫల్యం కాదు. ఆ దైవబలాన్ని


"రాజుకు పాలు అంటే ఒకప్పుడు అయిష్టం... నేను న్యూట్రామూల్ కలిపి
యిచ్చినప్పట్నించి మహా యిష్టం"
"మరిప్పుడు వాడు
న్యూట్రామూల్ మొనగాడు"
పిల్లలు పాలు తాగటానికి మారాం చేస్తున్నారా? లేదు, అంటున్నారు రుచికరమైన న్యూట్రామూల్ కి దీవనలిచ్చే అసంఖ్యాకమైన తల్లులు. రుచికి రుచీ, బలానికి బలం, న్యూట్రామూల్‌లో కోకో, పాలు మాల్ట్ లతో పుష్టి వుంది—
బలే రుచి. మరి దీన్లో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలూ వున్నాయి. పెరుగుతూన్న దశలోని శరీరానికి పుష్టినిచ్చేవి యివి. సువాసనతో నిండిన న్యూట్రామూల్ ప్రతి కప్పూ ఎంతో పోషణని యిస్తుంది.
Nutramul
AMUL'S NOURISHING DRINK
మార్కెట్ చేయువారు
గుజరాత్ కో-ఆపరేటివ్
మిల్క్ మార్కెటింగ్
ఫెడరేషన్ లిమిటెడ్
ఆనంద్, గుజరాత్
అమూల్
న్యూట్రామూల్
ప్రతి కప్పు మీకు పోషణను ఇచ్చు!

~ ష్టైవుం వుంచు తల్లీ! అని మనసులోనే ప్రార్థించింది సంధ్య.

విజయవాడ స్టేషన్ రాగానే ఎవరిపాటికి వారు రైలు దిగి వెళ్లిపోయారు. గిరిజ బుక్ స్టాల్ దగ్గర ఆగిపోయింది. సంధ్య స్టేషన్ దాటి ఇంటివైపు వెళ్ళబోతుంటే ఆరోజు సాయంకాలం స్వరూపరాణి తమ యింటికి రమ్మని చెప్పడం జ్ఞాపకం వచ్చినా వెళ్ళాలనిపించలేదు.

నేరుగా యింటికి వెళ్లింది సంధ్య.

ఇంట్లో హాలులో చిన్న మీటింగు జరుగుతున్నట్లున్నది. పెద్దమేనత్త రాజమ్మ ఆమె ఆఖరు కొడుకూ వచ్చారు. నాయనమ్మా, అమ్మా, నాన్నా మాట్లాడుకోవడం చూచింది సంధ్య.

"ఏం కోడలా? ఉద్యోగస్తురాలవైనావటనే?" అన్నది రాజమ్మ.

సంధ్య అత్తవంక విసుగ్గా చూసి మౌనంగా తన గదిలోకి వెళ్లింది. హాల్లో మాటలు సంధ్య చెవిలో పడుతున్నాయి.

"ఏరా అన్నయ్యా! ఉద్యోగం రావడంతో సంధ్యకు గర్వం హెచ్చినట్లుందే?" అన్నది అత్త రాజమ్మ.

"అదేంకాదు. రైల్లో పోయి ఉద్యోగంచేసి, రైల్లో రావాలంటే ఎంత శ్రమ? గుంటూరు నుండి రాగానే దానికి మాట్లాడే ఓపిక గూడా వుండదు" అని సమర్థించింది శకుంతలమ్మ.

కొద్ది క్షణాలు నిశ్శబ్దంగా వున్నది.

"అన్నయ్యా! నీకు తప్పదు. నీవు హైద్రాబాదు వెళ్లి ఆ సంబంధం చూసి రైట్ చేసుకుని రావాలి" అన్నది అత్త.

"ఆ!" అన్నాడు కుటుంబరావు.

"ఆయనగారికి ఉద్యోగంలో క్షణం తీరదు. అసలు ఇటువంటి పనులు ఆయనగారికి తెలీదురా! అమ్మాయి బి. ఎస్. సి. చదువుతున్నా చదువులో ఎక్కరావడంలేదు. నేను తప్పతానమ్మా అంటూ కండ్ల నీరు గ్రుక్కుకుంటుంది. ఇక చదువువల్ల దానికి లాభంలేదు. పెండ్లిచేసి పంపాల్సిందే!

స్వయంవరం

ఆయనగారు కట్నంకింద, ఖర్చులకింద ఇరవైవేలు సేకరించి పెట్టారు."

ఇంతలో శకుంతలమ్మ అందుకుంది. "వదినా! అంత తొందర ఏంటి? పిల్లను శ్రద్ధగా చదివించండి. చదువులో ఎక్కరాకుంటే ప్రైవేట్లు పెట్టండి. ఎలాఅయిన డిగ్రీ వచ్చేలాగా చేయా గదా! మన సంధ్య కంటే చిన్నదిగదా మీ అమ్మాయి. పెండ్లికి అప్పుడే ఏం తొందర?"

"అదేమన్నమాట! అందరూ ఆడపిల్లల్ని చదివించి ఊరేగించాలంటే కుదుర్తుందా? శుభమా అని ఆడపిల్ల పెళ్ళి నెత్తినపెట్టుకుని అది వస్తే, నీ అపశకునపు కూతలేంటి? నీకు ఇష్టంలేని విషయాల్లో కల్పించుకోకు" అంటూ చీవాట్లుపెట్టింది సంధ్య నాయనమ్మ.

దాంతో ఇంక శకుంతలమ్మ మాట్లాడలేదు.

"ఏరా అన్నయ్యా! అలా బెల్లంకొట్టిన రాయిలాగా కూచుంటావేంటి? మా అమ్మాయి ఒక ఇంటిది కావడం నీకూ ఇష్టంలేదా?" అని నిలదీసింది రాజమ్మ.

"అహహా! అలాంటిదేమీలేదు! ఆఫీసు... పని ... గత్తర .. సెలవు దొరుకుతుందో లేదో?" అన్నాడు కుటుంబరావు. తండ్రి మాటలను విని అర్థంచేసుకున్నది సంధ్య. ఇంట్లో నయాపైసా లేదు. ఒకటోతారీఖుదాకా డబ్బు ఆడదు చేతిలో. రెండురోజుల క్రిందనే అన్నయ్య వచ్చి సినిమాలో చేరాలని అమ్మ ప్రాణంతీసి నాన్నతో తగూలాడి రెండొందలరూపాయలు తీసుకెళ్లాడు. హైదరాబాద్ వెళ్ళాలంటే వందరూపాయలు కావాలి. అత్త దారి ఖర్చులకు ఇవ్వదు ఇచ్చినా నాన్న తీసుకోడు. అదీ పరిస్థితి అనుకుంది సంధ్య.

"పాపం! వదినె అంతలా అడుగుతుంటే ఏంటి పస్తాయిస్తారు. వెళ్లిరండి. అలాగే సంధ్యకు కూడా ఓ సంబంధం చూడండి" అన్నది శకుంతలమ్మ.

కానీ, శకుంతలమ్మ మాటలు పట్టించుకోకుండా మిగతా అందరూ సంబంధాన్ని గురించి చర్చిస్తున్నారు.

సంధ్య ఇక వాళ్ళ మాటలను వినదల్చుకోలేదు.

పిచ్చి అమ్మ! సముద్రంలో మునిగిపోయేవాడు గడ్డిపోచను పట్టుకున్నట్లు అమ్మ నాన్నను సంబంధం మాట్లాడమన్నది తనకు! అంతటితో సరిపోతుందా? సరిపోతుందనే అనుకుంటున్నది అమ్మ! మరి డబ్బు?...

సంధ్యకు సడన్‌గా ఒక ఆలోచన వచ్చింది. అసలు తన తలిదండ్రులు తనకు పెండ్లి సంబంధాలు చూడడంలేదని ఎందుకు బాధపడాలి? ఓయస్! ఎందుకు బాధపడాలి? అవును బాధపడగూడదు. ఎందుకంటే పెండ్లి సంబంధాలు చూచే తలిదండ్రుల కూతుళ్ళు తనకంటే ఇంకా ఎక్కువ బాధపడుతున్నారు.

ఎగ్జాంపుల్ స్వరూపరాణి! స్వరూపరాణికి ఏం కావాలో డెఫనిట్ ఐడియాస్ లేవు. ఏవో ఆశలతో మునిగి తేలుతుంటుంది. సంబంధాలు మీద మీద చూసి ఏదో ఒకటి వప్పుకోమని దాన్ని చంపుతుంటారు. అదీ బాధే గదా? థాంక్‌గాడ్! ఇక జన్మలో తనకు ఎవరూ పెండ్లి సంబంధాలు తేవడంలేదని బాధపడగూడదు. తను కోరుకున్న హరికృష్ణను తను స్వయంశక్తితో చేరగలగాలి. లేక ప్రయత్నంలో ఓడిపోతే అనుభవించాలి. అంతే!

తనకు హరికృష్ణ ఇంట్లో ప్రవేశం చిక్కింది అదెంత అదృష్టం! తెలివిగా, ఓర్పుగా ప్రవర్తిస్తే హరికృష్ణ హృదయంలోనూ ప్రవేశం చిక్కదా?

ఏమైనా తను హరికృష్ణను ప్రేమించింది. తన ప్రేమ వివాహం క్రింద మారినా, విషాదయోగంలో త్రోసినా తనే బాధ్యురాలు. ఎవరో జీవితాన్ని అన్యాయం చేశారని ఏడవపనిలేదు.

హరికృష్ణా ఐ లౌయూ! విల్ యు లౌమి?

5

సంధ్య స్నానం ముగించుకుని తన రూంలో చీరె కట్టుకుంటున్నది. స్వరూపరాణి తుఫాన్‌లాగా సంధ్య వున్న గదిలోకి వచ్చింది.

"సంధ్యా! నీకోసం నిన్న చాలాసేపు ఎదురు చూశాను."

"ఐయాం సారీ స్వరూపా! నిన్న చాలా టైర్ అయిపోయాను. రాలేకపోయాను. ఇంటికొచ్చి కాస్త రెస్ట్ తీసుకుని వద్దామనుకున్నాను. మా మేనత్త వచ్చింది."

"ఊఁ సరే!"

"ఏంటి సంగతులు! గుంటూరు కబుర్లేమైనా తెలిశాయా?"


"ఏం తెలీలేదు. నిన్న వాళ్లు ఉత్తరం వ్రాస్తే ఈరోజుకదా చేరుతుంది?"

"నిజమే! మరి ఒక నిర్ణయానికి రాగలిగావా?"

"ఏం నిర్ణయం?"

"గుంటూరు సంబంధం విషయం."

"నిర్ణయం అంటూ ఏమీలేదు. రాత్రి పొద్దుపోయాక బాబాయి హైద్రాబాద్ నుండి



అరుణోదయపు కాంతులతో ఆకాశం బంగారు రంగు నింపుకుంది. కోటి గొంతులు అంజలి ఘటిస్తున్నాయి.



భారతదేశంలో ప్రజలలో ఎంత వైవిధ్యం వుందో, ఆరాధన కూడా అన్ని రూపాలు దాల్చింది--సంగీత నృత్యాలుగా. ప్రాచీన కట్టడాలపై సజీవ శిల్పాలుగా, పుష్పాంజలిగా. కమ్మటి వాసనలను వెదజల్లే అగరు వత్తులుగా. రెపరెపలాడే ప్రమిదెల జ్యోతుల్లా.

భక్తివిశ్వాసాల విశ్వరూపం.

కాశ్మీర్‌లోని అమర్‌నాథ్ నుంచి కన్యాకుమారి వరకు. సోమ్‌నాథ్ నుంచి భువనేశ్వర్ వరకు. అన్నీ కూడా ప్రగాఢ విశ్వాసాలకు ప్రతీకలు.

బుద్ధుని అడుగుజాడలలో

బుద్ధ గయ, సాంచి, అజంతా, లదాక్‌లలో కూడా తథాగతుని సందేశం తెలుసుకోనండి.

గురువు చూపించిన మార్గం

దేశంలో అనేక చోట్ల గురుద్వారాలు. అది అమృత్‌సర్ స్వర్ణ దేవాలయం కావచ్చు లేదా మంచు శిఖరాల మధ్య హేమ్‌కుండ్ సాహిబ్ కావచ్చు.

ప్రవక్త పిలుపు

ప్రవక్త అనుయాయీలు అజ్మీర్ దార్గాహ్, ఢిల్లీ జమా మసీదు, ఫతేపూర్ సిక్రీలోని సలీం చిస్తీ గోరీ దగ్గర దక్షిణాదిని నాగోర్‌లోను చేరతారు.

మానవ రక్షకుని మార్గంలో


విముక్తి మార్గంలో పయనిస్తే కేరళ, గోవా, ఇంకా అనేక వేల చర్చీలు తగులుతాయి.

జీవితంపట్ల భక్తి

దిల్‌వారా దేవాలయాలు, మౌంట్ అబు, పాలిటానా, రణక్‌పూర్, కలకత్తాలలో వంటి ప్రాచీన కట్టడాలలో మహావీరుని బోధలు మలచబడ్డాయి.

రండి, మీ మతాన్ని అన్వేషించండి.

మీరు మీ విశ్రాంతి కాలాన్ని పొడిగించేందుకు ఇంకా ఎన్నో కనబడతాయి.





ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు భారత దేశంలోని 62 కేంద్రాలకు, ఆరు పొరుగు దేశాలలోని 7 కేంద్రాలకు సర్వీసులు ఉన్నాయి. అక్కడ నుంచి గమ్యాలకు చేర్చే సదుపాయాలు—కొద్ది గంటలలోనే.

ఇండియన్ ఎయిర్‌లైన్స్

మీ ట్రావెల్ ఏజెంట్‌తో సంప్రదించండి. మీరు కలలుకనే విశ్రాంతి ప్రయాణానికి ఈ రోజే ఏర్పాట్లు చేసుకోండి.



యాత్రికుల ప్రగతి

ట్రంక్‌కాల్ చేశాడు. నిన్న ఉదయం హైద్రాబాద్ వెళ్లాడుగదా !''

''మీవాళ్లు సూపర్‌ఫాస్టు ఎక్స్‌ప్రెస్‌లాగా పనిచేస్తుంటే నీవు నత్తనడక నడుస్తున్నావు.''

''నిజమే ! ఎల్లుండి పెండ్లిచూపులు.''

''వ్వాట్ ? హైద్రాబాద్ ఇంజనీర్‌గారితో నేనా ! ?''

''అవును సంధ్యా ! ఎల్లుండే పెండ్లి చూపులు.''

''సాయంకాలం ఆరున్నరకేనా ?''

''ఎల్లుండి ఉదయం బాబాయి, పెండ్లివారూ టాక్సీలో బయలుదేరి సాయంకాలం నాలుగు గంటలకు ఇక్కడికి చేరుతారట !''

''ఆ తరువాత ఓ గంటా రెండుగంటలు విశ్రాంతి తీసుకున్నాక ఆరున్నరకే పెండ్లిచూపులు జరుగుతాయి. సరే ! నిన్న ఇవ్వాళ మంచిరోజులు గావనీ ఆ తరువాత మూఢమి అనీ అంటిరిగదే ? మరి ఎల్లుండి పెండ్లిచూపులకు ముహూర్తం ఎలా కుదిరింది ?''

''ఏమో ! పెండ్లికొడుకు నక్షత్రాన్నిబట్టి కుదిరివుండవచ్చు.''

అతి పయత్నంమీద రాబోయే నవ్వును ఆపుకుని సంధ్య అన్నది. ''సరే ! కానీ ! అదీ చూడు.''

''నీవూ రావాలి.''

''నేనెందుకే ! గదిలో ఎవ్వరికంట బడకుండా పడివుంటాలంటే చచ్చే బోర్‌గా వుంటుంది.''

''అది నిజమేనసుకో ! మరి నేను ఏ విషయమైనా చర్చించాలంటే ఎవరున్నారు ? పెద్దవాళ్ళందరూ అవునో కాదో తేల్చి చెప్పమంటారు ?''

''స్వరూపా ! మీ పెద్దవాళ్ళు చెప్పినట్లు వినడం మంచిది. నీకు నీవు ఏ విషయం తేల్చుకోలేవు.''

''అది నావల్లగాదు బాబా ! మంచి సంబంధం మంచిసంబంధం అని ఎవడ్నో తెస్తారు. వాడికి ఒకటుంటే ఒకటుండదు.''

''స్వరూపా ! ఇక నేను అన్నం తిని వెళ్లిపోవాలి. నీ పెండ్లిచూపులకు రాలేను. రేపు, ఎల్లుండి ఆఫీస్‌లో హెవీ వర్కు వుంది. రావడం కుదరదు. సారీ !''

స్వరూప దిగులుగా ముఖం పెట్టింది. ''సంధ్యా ! నీకు ఎందుకనో నాపైన ఇంటరెస్టు పోయింది. నేను మొన్న కటువుగా మాట్లాడానని కోపం వచ్చిందా ? సారీ చెప్పానుగదా ?''

''అలాంటిదేమీలేదు. స్వరూపా ! నీ పెండ్లి చూపులు అయ్యాక మరునాడు నాకు కనబడు. లేకుంటే నేనే మీ ఇంటికి వస్తాను. అప్పుడు డిస్కస్ చేసుకుందాం. ఏం ?''

స్వరూపరాణి పరమానందభరితురాలైంది. ''సరే ! పోయొస్తాను సంధ్యా ! డోంట్ ఫర్‌గెట్ ! పెండ్లిచూపులైన మరునాటి ఉదయం ఏడున్నరకల్లా రావాలి.''

''ఓకే !''

స్వరూపరాణి వెళ్లిపోయింది.

సంధ్య మనస్సు తేలికపడింది. ఇంతవరకూ హరికృష్ణను తను ప్రేమిస్తున్నాను అనుకుంటే ఏదో బాధగా వుండేది. స్వరూపకు అన్యాయం, మిత్రద్రోహం చేస్తున్నానా ? అనిపించింది. ఇంక ఆ బాధలేదు. నిశ్చింతగా తను హరికృష్ణను ప్రేమించవచ్చు అని అనుకుంది.

ఈరోజగూడా హరికృష్ణ ఇంటికి వెళ్లాలా ? లేక రెండు మూడు రోజులు ఆగివెళ్లాలా ? అని సంధ్య తర్జనభర్జనలు చేసుకుంది. ఆఖరుకు రెండు రోజుల తరువాత వెళ్దాం అని నిర్ణయించుకుంది.

అన్నం తిని, స్టేషన్‌కు బయలుదేరింది సంధ్య.

స్టేషన్‌లోకి కాలుపెడుతుంటే, పుండరీకాక్షయ్య కనిపించాడు సంధ్యకు.

''ఏమ్మా ? బాగున్నావా ?'' అని అడిగాడు పుండరీకాక్షయ్య.

''బాగానే ఉన్నాను బాబాయ్‌గారూ ! ప్రయాణంలాగుంది. గుంటూరుకా ?''

''అవునమ్మా !''

''ఏమైనా కబురు అందిందా గుంటూర్నుండి ?''

''ఏం తెలీలేదు. పోస్టాఫీసుకు వెళ్లివచ్చాను. గుంటూరు కబుర్లు ఏమీ తెలీలేదు. అందుకే వెళ్తున్నాను. పోయి, సంగతేంటో కనుక్కొని వస్దామని''

''మంచిది బాబాయిగారూ !''

ఇద్దరూ స్టేషన్‌లోకి మౌనంగా నడిచారు. పుండరీకాక్షయ్య ఏమిటో చెప్పబోయాడుగానీ మళ్లీ వద్దనుకున్నట్లుగా మౌనంగా ఉండిపోయాడు. సంధ్య గుంటూరు బండిలో లేడీస్ కంపార్ట్‌మెంటులోకి వెళ్లింది. గిరిజ ఒక సీట్‌ను రిజర్వుచేసి, తను దానిప్రక్కన కూర్చుంది. సంధ్య వెళ్లి గిరిజ ప్రక్కన కూర్చుంది.

''సంధ్యా ! రాత్రి ఒక కథ రాశాను !''

''వ్వాట్ ? అయితే నిన్నటి డిస్కషన్ సీరియస్‌గనే తీసుకున్నావన్నమాట !''

''నిన్న సాయంకాలందాకా సీరియస్‌గా తీసుకోలేదు. అసలు మీతో తమాషాగానే అన్నాను — రచయిత్రిని అయిపోతానని, నిజంగా నేమా అనుకోలేదు. కానీ... కానీ... నిన్న రాత్రి... జీవితంలో మరపురాని సంఘటన జరిగింది. అది జరిగాక నా అంతర్యం తీవ్రంగా ఘోషించింది. రాత్రి పన్నెండింటిదాకా తీవ్ర దుఃఖంలో మునిగిపోయాను. కలత నిద్రలో నాలుగింటిదాకా గడచిపోయింది. నాలుగింటికి మెలకువ వచ్చింది. ఇక నిద్రపట్టలేదు. నిన్న కొన్న వీక్లీలూ, నవల చదవడానికి ప్రయత్నించాను. కానీ, నావల్ల కాలేదు. గత రాత్రి సంఘటనే నన్ను ఆకట్టుకుంది. నా భావాలను నాలో కలిగిన క్షోభనూ, ఇతివృత్తంగా తీసుకుని కథ రాస్తే ఎలా ఉంటుంది అనిపించింది. వెంటనే కలం, కాగితాలు తీసుకున్నాను. తెల్లవారేప్పటికి ఎనిమిది పేజీల కథ రాశాను. కాలకృత్యాలు తీర్చుకుని స్నానం చేసి, నా కథను చదివాను. ఆశ్చర్యం ! చాలా అసహ్యంవేసింది. మానవులలో అంత నైచ్యం ఉంటుందా ? ఉన్నా, అలాంటి



సస్య

సాగిపో హాలికా ! ఆగిపోవోక;
అటులెపో కర్షకా ! హలమదిమిపట్టి.

నాగేటి చాలులోనే 'ఇల'కు చూలు;
నీవేగు బాటలోనే కులుకు చేలు —
క్షేత్రలక్ష్మి కటాక్ష ప్రసారాలు;
అక్షయాలుగ క్షోణి నిక్షేపశ్రీలు !

పత్రం, పుష్పం; ఫలబీజమయం,
పిడికెడు కొంక పుట్టెడు ఫలసాయం;
సంకురాత్రికదె అంకురార్పణం;
అందే నేస్తం ఉంది సమస్తం !!

చెలో జోర్సే ! చెలో బార్సే !!
కలియుగట్టుకుని కాళ్లన్ని;

స్వయం

నైచ్యాన్ని దర్శించే అవకాశం అందరికీ ఉంటుందా ? అలాటి సన్నివేశం నిజజీవితంలో జరుగుతుందని పాఠకులు నమ్మగలరా ? అన్న అనుమానాలు వచ్చాయి. అంతే ! పానిక్ పుట్టింది ! కథను తగులపెట్టాలనుకున్నాను. కానీ, నీకు ఒక్కసారి చూపించి, చింపిపారేద్దామనుకున్నాను. సారీ ! సంధ్యా ! నీతో ఏదో గొప్పలకోసం నిన్న ఆర్భాటం చేశానుగాని, నేను రచయిత్రిని కాలేను ! రచయిత్రికి ఉండవలసిన సౌందర్య దృష్టి, ఆత్మ సంతృప్తి, ఆశావాదమూ, సంయమనమూ నాలో లేవనిపించాయి. ఆఖరుకు ఆత్మ విశ్వాసమూ లేదనిపించింది. అందుకే నా కథే నాకు అసహ్యంగా తోచింది. ఐనా దాన్ని నీకు చూపించాక, చింపి పారేద్దామనుకున్నాను.'' అంటూ గిరిజ ఒక పొడవాటి కవరును సంధ్య చేతిలో పెట్టింది.



—ఫోటో : వి. [illegible]

సం[క్రాంతి !

కొర్నుదున్నుకో, కొం[డవేసుకో
ఇలాతలపు టంచులదన్ని !!!

జారనీకు కరపాశం,
విడబోకు కృషిలేశం,
ఆరనీకు, చేరనీకు
ఆవేశం, ఆయాసం; —
మరచిపోకు నీ దేశం
భరతమాత ఆదేశం.

సాగిపో హాలికా ! ఆగిపోక
''సస్య సం[క్రాంతి'' సంసిద్ధించుదాక !!

— సస్యశ్రీ

వరం

సంధ్య కవర్‌ను ఓపెన్ చేయబోతుంటే గిరిజ వారించి అన్నది ''సంధ్యా ! ఇక్కడ అది బయటకు తీయకు ! అంతా, ఏంటేంటని అడుగుతారు. ఎవరైన చదివితే అసహ్యించుకుంటారు !'' అన్నది గిరిజ.

సంధ్య కవర్‌ను తన బాగ్‌లో పెట్టుకొని ''గిరిజా ! మరీ అంత సెల్ఫ్‌పిటీలో పడకు. కథ బాగుండవచ్చు !''

''నో ! నో ! అది నాలాగే అగ్లీగా ఉంది ! సంధ్యా నేనే ఆ కథను చింపివేసివుందును. కానీ, నిన్న జరిగిన సంఘటనతో నేను ఎంత క్షోభను అనుభవించానో, నీకు ఆ కథ చదివితే అర్థం అవుతుందన్న అభి[ప్రాయంతో నీకు ఇచ్చాను. నీవు దానిని చదివి తగులపెట్టు. ఎవ్వరికీ చూపకు ! సంధ్యా ఇంకో సంగతి ! నన్ను సంతృప్తి పరచాలని గాని, నన్నేదో ఎంకరేజ్ చేయాలనిగానీ [ప్రయత్నించకు. నేను ఓడిపోయాను ! రచయి[త్రిని కాలేను. ఇదిగో పది రూపాయలు బెట్ మనీ !'' అంటూ పది రూపాయల కాగితాన్ని ఎవ్వరూ చూడకుండా సంధ్య చేతిలో పెట్టింది.

''గిరిజా ! నీవు ఏదో ఎమోషన్‌లో పడిపోయావు. నాకు బాగుంటుందో బాగుండదో, నీకు ఎలా తెలుసు ?''

''అసలు ఆ కథ బాగాలేదు సంధ్యా ! చదివిన వాళ్లు నన్ను అసహ్యించుకుంటారు. నీవు అసహ్యించుకున్నా, సింపతీ చూపుతావన్న ఆశ ఉంగి. నీవు చదువు ! చింపిపారేయ్ ! ఎవ్వరికీ చూపకు. [ప్రామిస్ ?'' అంటూ, చెయ్యి చాచింది గిరిజ.

'[ప్రామిస్ !' అంటూ చేతిలో చెయ్యివేస్తూ, పది రూపాయల కాగితాన్ని పెట్టింది సంధ్య.

గిరిజ కోపంగా పది రూపాయల కాగితాన్ని అందుకుని సంధ్య హేండ్‌బాగ్ తీసి, అందులో పెట్టి,

''సంధ్యా ! ఇక ఆ విషయం మర్చిపోదాం !'' అన్నది.

''సరే !''

ప్యాసింజర్ బండి కదిలింది. [క్రమంగా ప్లాట్‌ఫాం దాటి వేగాన్ని అందుకుంటున్నది.

ఇంతలో ఓ అమ్మాయి అన్నది ''ఈరోజు సరోజనిమేడం రాలేదేంటి ?''

''ఎందుకు రాలేదు ? వచ్చింది ! భర్తతోసహా వచ్చింది. ఇద్దరూ వేరొక కంపార్ట్‌మెంటులో కూర్చున్నారు !'' అన్నదింకో అమ్మాయి.

ఇలా అమ్మాయిలు మాట్లాడుకుంటుంటే, సంధ్యకు హఠాత్తుగా తట్టింది – భార్యాభర్తలు ఇద్దరూ ఎక్కడికి బయలుదేరివుంటారు ? సంధ్యకు షాక్ కొట్టింది. హరికృష్ణకు, సరోజని చెల్లి సంబంధం మాట్లాడడానికి !

గుడ్‌గాడ్ ! అంతే అయివుండాలి. నిన్న సరోజని తనను హరికృష్ణ ఎడ్రెస్ తెలుసుకుని చెప్పమన్నది. ఆ ఎడ్రెస్ ఏంటో నిన్ననే మంగళ ద్వారా తెలిసింది ఆమెకు. ఈరోజున తనను కలుసుకోకుండా భర్తతో [ప్రయాణం చేస్తున్నదంటే సంబంధాల వేటలోకి దంపతులు ఉరికారన్నమాట.

అంటే, ఈ రోజంతా హరికృష్ణ ఇంట్లో పుండరీకాక్షయ్య, సరోజనీ ఆమె భర్త పెండ్లి సంబంధం మాట్లాడుతారన్నమాట !

సంధ్యకు పానిక్ పుట్టింది తను త్వరగా హరికృష్ణ దృష్టిలో పడాలి ! లేకుంటే ఎవరో తన్నుకునిపోతారు ? కానీ ఎలా ? అతనివెంట తను పడుతున్నదన్న అనుమానం అతనికి ఏమాత్రం కలిగినా సర్వనాశనమే ! అంటూ ఆందోళన పడిపోయింది సంధ్య. ఏంచేయాలా ? అని రకరకాలుగా ఆలోచిస్తున్నది.

''ఏంటి సంధ్యా ! సీరియస్‌గా ఆలోచిస్తున్నావు ?''

''నీ కథను గురించి !''

''మళ్లీ అదే ఆలోచనా ?''

''అవును ! నిన్న కథ రాయడానికి [ప్రోద్బలం చేసిన ఆ సంఘటన ఏమిటో ? అని ఆలోచిస్తున్నాను !''

''తర్వాత ఆఫీసులో చదువుకో !''

ఇలా మాట్లాడుకుంటూవుంటే, బండి గుంటూరు ప్లాట్‌ఫాంమీదకు చేరింది. సంధ్య, గిరిజ దిగారు.

[ప్రయాణీకులను తప్పించుకుని చకచక నడచి వెళ్తున్న పుండరీకాక్షయ్యనూ, ఫుల్‌సూట్ ధరించిన భర్త [ప్రక్కన నడుస్తుండగా, గేటు వైపు వెళ్తున్న సరోజినినీ చూసింది సంధ్య

''గిరిజా ! చాలా ఎండగా ఉంది ''

''నీ ముఖం ఏమంత పెద్ద ఎండ ?''

''అయినా అలా ఉదయశంకర్‌కి వెళ్దాం పద! ఎయిర్‌కండిషన్ రూంలో కూర్చుని కూల్‌[డింక్స్ తాగుదాం. ఈరోజు బెట్ గెల్చుకున్నానుగదా ? పార్టీ ఇస్తాను.''

''ఒద్దులేవే ! ఆ పదిరూపాయలుపెట్టి ఒక జాకెట్ కొనుక్కో.''

''ఎందుకు ? ఆ జాకెట్ నేను వేసుకున్నప్పుడల్లా దానిని చూసి నీవు లబ్బున మొత్తుకుంటావు. ఇరవైనాలుగు గంటలలో నీవు రచయి[త్రివౌతానని బెట్‌పెట్టి ఓడిపోయిన సంగతి తల్చుకుని తల్చుకుని ఏడుస్తావు. అలాంటిదేం వద్దు. సర్దాగా కూల్‌[డింక్స్ తాగిపారేద్దాం. రచయి[త్రివి అవుదామనుకున్న పైత్యం వదలిపోతుంది. పద !''

సంధ్య, గిరిజ యిద్దరూ హోటల్‌కు వెళ్లి డబుల్ కూల్‌[డింకులు [తాగారు. అక్కడినుండి ఎవరి [త్రోవన వారు తమ తమ ఆఫీసులకు వెళ్లారు.

సంధ్య తన టేబుల్ దగ్గరకు వెళ్లి కూర్చుంది. టైప్ చేయవలసిన మేటర్ ఏమీ లేదు.

''రామయ్యగారూ ! ఈరోజున టైప్‌కు మేటర్ ఏమీ లేనట్లుంది !''

''అవునమ్మా ! లేదు. ఈ డే బుక్కు లెడ్జర్లు కూడిపెట్టాను. కాస్త చెక్ చెయ్యి'' అంటూ రెండు పెద్ద బైండ్ పుస్తకాలను తెచ్చి సంధ్య టేబుల్ దగ్గర పెట్టాడు రామయ్య.

సంధ్య వాటిని తన ముందుకు లాక్కుంది.

''రామయ్యగారూ !''

''ఏమ్మా ?''

''ఓ చిన్న సాయం చేయాలి.''

''చెప్పమ్మా !''

''నిన్న బాబాయిగారు ఆం[ధా బ్యాంకులో ఉద్యోగాలు పడ్డాయని ఓ అప్లికేషన్ సెట్‌ను తెచ్చి ఇచ్చారు. అది మా [ఫెండు ఓ అమ్మాయికి ఇచ్చాను. నాకు ఇంకో సెట్ తెప్పించిపెట్టాలి.''

''దాందేముందమ్మా ! తెప్పించిపెడతాను. ప్యూన్‌ను పంపి తెప్పిస్తాను.''

''బాబాయిగారుగానీ అన్నయ్యగారుగానీ ఊళ్ళ నుండి తిరిగివచ్చారా ?''

''లేదు.''

[ఇంకా వుంది]

సినిమా విశేషాలు -జి. వి. జి.



'ఏడంతస్తుల మేడ'లో అక్కినేని

మహాలక్ష్మిలో సంక్రాంతి నాడే సంతాపమా ?

సంక్రాంతి ప్రతి పల్లెకూ ఓ ముఖ్యమైన పండుగ. అది కొన్ని కుటుంబాల్లో సంతోషాన్ని పంచిపెడితే, కొన్ని కుటుంబాల్లో కష్టాల్ని తెచ్చిపెడుతుంది. సిరిపురంలోని మధ్యతరగతి రైతు మాధవయ్య ఇంటికి ప్రతి సంవత్సరం లాగే బట్టల బసవయ్య రానేవచ్చాడు. చిన్నపిల్ల మల్లిక, మాధవయ్య మరదలు దమయంతి ఎగిరి గంతులేస్తూ బసవయ్యకు ఎదురొచ్చారు "ఏయ్! బసవయ్య బాబాయ్ వచ్చాడు !" అంటూ అతని తలమీదినించి మూట దించడానికి సాయపడ్డారు. ఇంతలో వంటింట్లోంచి కాంతం (రాజసులోచన) హడావుడిగా వచ్చింది.

"మీ చేయి మంచిదని ఇక్కడికొచ్చాను. మీరు బోణీ కొడితే, ఇక ఊరి మీద పడతాను," అంటూ బసవయ్య తన వ్యాపార ధోరణి మొదలెట్టాడు. కాంతం ఒక చీర సెలెక్ట్ చేసుకుంటూండగా "ఇది పిన్నికి భలేబాగుంటుంది," అంటూ మల్లిక ఒక చీర తీసుకొని లోపలికి పరుగెత్తడం కాంతానికి నచ్చలేదు. మల్లిక వెళ్లినవైపే మరచుర చూసింది. మల్లిక తన పిన్ని భవానీ (వాణిశ్రీ)ని వెంటబెట్టుకొచ్చింది. భవానీ ఆ చీరను తన భుజంమీద వేసి చూసుకొని మురిసిపోయింది. "బాబాయ్! నేనిది తీసుకుంటాను," అని బసవయ్యతో చెప్పి, భర్త శంకరం (శోభన్‌బాబు) వున్న గదిలోకి వచ్చింది.

"ఏమండీ, ఈ చీర ఎలా వుంది ?"

"బ్రహ్మాండంగా వుంది. నీ వొంటి మీద వేసుకోగానే చీరకే అందం వచ్చింది," అని శంకరం అంటూండగా బయటనుంచి "శంకరం బాబూ, త్వరగా డబ్బిచ్చి పంపిచు, బాబూ ! ఇంకా చాలాచోట్ల తిరగాలి," అన్న బసవయ్య కేక వినబడడంతో బయటకొచ్చి, "మా వదినె ఇవ్వలేదా ?" ఆశ్చర్యం వెలిబుచ్చాడు శంకరం.

"మిగతా అన్నిటికీ ఆవిడిచ్చేశారు. ఈ చీరకు మాత్రం ఇవ్వలేదు."

శంకరం, తన వదినను పిలిచి, "భవానీ తీసుకున్న చీరకు కూడా డబ్బులివ్వు," అన్నాడు.

"ఇచ్చేదాన్నే ! కాని, నాదగ్గర రూపాయలు కాచే చెట్టు లేదే !" వ్యంగ్యంగా సాగదీసింది కాంతం.

"వదినా !" ఒకరకంగా కోపమే వచ్చింది శంకరానికి.

"అవును, నాయనా ! నేను కొన్నది నా సొంత డబ్బుపెట్టి. మీరూ మీ సొంత డబ్బు పెట్టి కొనుక్కోండి."

"వదినా ! ఈ ఇంట్లో ఒకరి సొంతం అంటూ ఏమీలేదు. ఇంతవరకు అందరం కలిసే బ్రతికాం. ఇక ముందూ అలాగే బ్రతకాలి. మీకెంత హక్కుందో నాకూ అంతే వుంది."

"హక్కులు గురించి ఇప్పుడెందుకు బాబూ ! వెళ్లి, మీ అన్నయ్యనడుగు. ఇవ్వమంటే అలాగే ఇస్తాను"

"భవానీకి ఒక చీర కొనిపెడితే, అన్నయ్యేం కాదనడు."

"అదేదో ఆయన్నే చెప్పమను."

"అంతేనా ?"

"అంతే. ముమ్మాటికీ అంతే. ఒకసారి చెప్తే, అర్థంచేసుకోవాలి," అంటూ కాంతం విసురుగా వెళ్లిపోయింది.

ఏం గొడవ జరుగుతుందోనని బెంబేలెత్తిపోయిన భవానీ, భర్త వంక దీనంగా చూసింది. అతను ఏమీ మాట్లాడలేక బయటకు వెళ్లిపోయాడు. అయోమయంలో పడిపోయాడు బట్టల బసవయ్య. "నాకీ చీర అక్కర్లేదు బాబాయ్ తీసుకో," అని భవానీ ఇచ్చేయబోతే, "ఉంచుకోమ్మా. డబ్బులు ఈసారి వచ్చినప్పుడు ఇద్దువుగాని," అన్నాడు బసవయ్య.

"వద్దు బాబాయ్ !" అంటూ బలవంతంగా బసవయ్య చేతిలో ఆ చీర పెట్టి, భర్తకు జరిగిన అవమానానికి కుమిలిపోతూ లోపలి కెళ్లిపోయింది భవానీ

అందరూ ఆనందంగా వుండవలసిన ఆ పండుగ ఆరోజు ఆ ఇంట్లో కార్పణ్యాన్ని రేపింది.

"వదినా మరిదికి, తోడికోడళ్ళకు మధ్య వున్న వైషమ్యాలలాంటివి," అన్నారు శ్రీ కుమారస్వామి పిక్చర్స్ "మహాలక్ష్మి" వర్ణ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న రాజాచంద్ర.

"మధ్యతరగతి కుటుంబాల్లో ఇలాంటివి సహజం కదా ?" అన్నారు చిత్ర నిర్మాత జ్యోతి కుమారస్వామి.

గోలనాగమ్మ

కె. వి. జి. కె. రెడ్డి సమర్పించే రైన్‌బో ఆర్ట్స్ "గోలనాగమ్మ" వర్ణ చిత్రానికి డిసెంబర్ 14న తొలి పాట ధ్వనిముద్రితమైంది. పి. వి. రాజు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తలాటం వెంకటేశ్వరరావు, కొండేపూడి సుబ్బారావు నిర్మాతలు. నటవర్గం: సత్యనారాయణ, మురళీ మోహన్, కాంతారావు, సారథి, గోకిన రామారావు, కె. కె. శర్మ, సాక్షి రంగారావు, భీమరాజు, పొట్టి ప్రసాద్, ధమ్, కవిత, జయమాలిని. సాంకేతికవర్గం: డి. వి. నరసరాజు, వేటూరి, వీటూరి, జాలాది, చక్రవర్తి, పి. దేవరాజ్, భాస్కరరాజు, సి. హెచ్. సుబ్బారావు, శ్యామలరావు, ప్రకాష్.

'ఆడవాళ్లూ మీకు జోహార్'లో జయసుధ





కృష్ణంరాజు సమర్పించు
రాధాకృష్ణా మూవీస్
శివమెత్తిన సత్యం
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం:
వి.మధుసూదనరావు
నిర్మాత:
జి.సత్యనారాయణరాజు
అన్నపూర్ణా ఫిలింస్
ANNAPURNA



'ఛాలెంజ్ రాముడు' లో రాజేశ్వరి, కాంతారావు, పుష్పలత

సినిమా

ఎ. ఎన్. ఆర్., జయసుధ జంటగా 'ఓ మై డార్లింగ్!'

"జనవరి 2 వ తారీఖున మొదటి పాట రికార్డ్ చేయిస్తాం," అన్నారు నిర్మాత కోన అప్పారావు. ఎ. ఎన్. ఆర్., జయసుధతో పాటు దీప కూడా ముఖ్య భూమిక నిర్వహించే శీను అండ్ బుజ్జీ ప్రొడక్షన్స్ "ఓ మై డార్లింగ్" వన్నెల చిత్రానికి ఆత్రేయ మాటలు, పాటలు రాస్తున్నారు. మహదేవన్ సంగీత దర్శకుడు. వి. ఎస్. ఆర్ స్వామి ఛాయాగ్రాహకుడు. "ఏప్రిల్ లో షూటింగ్ ప్రారంభిస్తున్నాం," అన్నారు కథ, చిత్రానువాదం, దర్శకత్వ బాధ్యతలు చేపట్టిన ముంజులూరి భీమేశ్వరరావు, ఎం. ఏ. సమర్పణ: జనపరెడ్డి లక్ష్మీనారాయుడు.

దాసరి కొత్త చిత్రాలు

లోగడ "రైతు కుటుంబం" నిర్మించిన పి. వి. సుబ్బారావు త్వరలో ఎ. ఎన్. ఆర్. హీరోగా నవభారత్ మూవీస్ పతాకంలో ఒక చిత్రాన్ని ప్రారంభిస్తారు.

సురేష్ రామానాయుడు నిర్మించే చిత్రంలో కూడా ఎ. ఎన్. ఆర్. హీరో.

"కటకటాల రుద్రయ్య, రంగూన్ రౌడీ" అనంతరం వడ్డే రమేష్, వడ్డే శోభనాద్రి ప్రారంభించే విజయమాధవి పిక్చర్స్ "బొబ్బిలి పులి" చిత్రంలో కృష్ణంరాజు హీరో.

"పార్వతీ పరమేశ్వరులు"

బాబ్ అండ్ బాబ్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ పతాకంలో దిడ్డి శ్రీహరిరావు పై వన్నెల చిత్రాన్ని నిర్మిస్తారు. "సత్యనారాయణ, జానకి గార్లను ముఖ్య పాత్రలకు నిర్ణయించాం. జనవరిలో షూటింగ్ ప్రారంభమవుతుంది," అన్నారు డైరెక్టర్ ఎం. ఎస్. కోటారెడ్డి.

"ఆకలి రాజ్యం"

కె. బాలచందర్ దర్శకత్వంలో ప్రేమాలయా నిర్మించే పై వన్నెల చిత్రానికి ఆగ్రా, ఢిల్లీ ప్రాంతాలలో తొలి షెడ్యూల్ జరిగినట్లు చెప్పారు నిర్మాత వెంకట్రామన్. కమలహాసన్, శ్రీదేవి నాయకా నాయికలు. గణేశ్ పాత్రో, ఎం. ఎస్. విశ్వనాథం, లోకనాథ్, కెమెరా తెర వెనుక కృషి చేస్తున్నారు.

"ఆడదానికి శత్రువు ఆడదే"

"ఆడదంటే అలుసా" అనంతరం నవభారత్ బాబూరావు పై చిత్రాన్ని త్వరలో ప్రారంభిస్తారు.

చిచ్చరపిడుగు

గిరిబాబు కథ సమకూర్చి, సమర్పించే మాధవి చిత్ర వారి తాజా చిత్రంలో "చిచ్చరపిడుగు"గా ఆయనే నటిస్తున్నారు. మరో ముఖ్య భూమికను శ్రీధర్ నిర్వహిస్తారు. జంధ్యాల సంభాషణలకర్త. వెంకట్ ఛాయాగ్రాహకుడు. యర్రా శ్రీదేవి నిర్మాత. ఎస్. రామచంద్రరావు దర్శకుడు.

విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్

కృష్ణ, శ్రీదేవి నాయకా నాయికలుగా కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో టి. త్రివిక్రమ రావు నిర్మించే వన్నెల చిత్రం డిసెంబర్ 14 న సెట్స్‌కు వెళ్ళింది. గుమ్మడి, రావుగోపాలరావు, మోహన్‌బాబు, అల్లురామలింగయ్య, లక్ష్మీకాంత్, ముక్కామల, గీత, మమత, పుష్పలత పాల్గొంటున్నారు. సత్యానంద్, వేటూరి, చక్రవర్తి, కె. ఎస్. ప్రకాష్, భాస్కరరాజు వగైరా సాంకేతిక వర్గం.



కోటగిరి గోపాలరావు సమర్పించు విజయా క్రియేషన్స్
గంగాధర్
భలే కృష్ణుడు
ఈస్ట్‌మన్ కలర్
సీడెడ్: వి.యం.సి
దర్శకత్వం: కె.రాఘవేంద్రరావు బి.ఎ.
నిర్మాత: కె.కృష్ణమోహనరావు
SREEPUBS
మాటలు: జంధ్యాల,
లక్ష్మీచిత్ర శ్రీలక్ష్మీచిత్ర
విజయవాడ సికింద్రాబాద్

కృష్ణ, శ్రీదేవి జతగా మరో చిత్రం

"మార్చిలో షూటింగ్ ప్రారంభమౌతుంది," అన్నారు డైరెక్టర్ కె. ఎస్. ఆర్. దాస్. శ్రీమతి పుష్పాభట్ నిర్మించే శ్రీ ఉమా ప్రొడక్షన్స్ వన్నెల చిత్రంలో సత్యనారాయణ, మోహన్ బాబు, నూతన్‌ప్రసాద్, త్యాగరాజు, అల్లురామలింగయ్య, మిక్కిలినేని, పుష్పలత, గీత, జయమాలిని, సిలోన్ మనోహర్ ముఖ్య పాత్రధారులు. ఆర్. కె. ధర్మరాజు కథకు జంధ్యాల సంభాషణలకర్త. చక్రవర్తి, పుష్పాల గోపీకృష్ణ, బి. చలం, బండ్రెడ్డి నరసింహారావు ఇతర సాంకేతిక వర్గం.

పని వేళల గురించి దక్షిణాది తారల నిర్ణయం

ఇంతవరకు ప్రతి నెలలో రెండవ ఆదివారం ఫిల్మ్ నటీనటులకు సెలవుదినంగా వుండేది. అలాకాక, జనవరి నుంచి ప్రతి ఆదివారం సెలవుదినంగా పరిగణింపబడాలని నవంబర్ 25 న మద్రాసులో దక్షిణ భారత నటీనట సమాఖ్య వారి సమావేశంలో నిర్ణయింపబడింది. ఔట్‌డోర్ షూటింగ్‌లలో పాల్గొంటున్న వారికి మాత్రం ఇది వర్తించదట. అంతేకాక ఉదయం 9 నుంచి సాయంత్రం 6 వరకు మాత్రమే పని చేయాలనీ, రాత్రి షిఫ్టులలో పని చేయకూడదనీ మరో నిబంధన – 'నైట్ ఎఫెక్ట్'కు సంబంధించిన చిత్రీకరణ వుంటే మాత్రం రాత్రి షిఫ్టులలో పని చేయవచ్చును.



'నా మొగుడు బ్రహ్మచారి'లో ఒక దృశ్యం

సినిమా

తెర హారలు

★ "హీరోయిన్ మేకప్ అయిపోయిందండి. డ్రెస్ వేసుకుంటున్నారు. ఇంకొక్క నిమిషంలో సెట్‌కు వచ్చేస్తారు," అని ప్రొడక్షన్ మేనేజర్ అన్నారనుకోండి. ఆ 'ఒక్క' నిమిషంలో ఏమేం జరుగుతుందో అనే విషయంపై ఒక దర్శకుని వ్యాఖ్య: "మొత్తం ప్రపంచంలో దాదాపు వందమంది మరణిస్తారు ఒక్క నిమిషంలో. ౬ 34 పెళ్ళిళ్ళు మన నగరంలోనే జరిగిపోవొచ్చు. నాలుగైదు విడాకులు సంభవించవచ్చు దేశంలో. 63 లక్షల సిగరెట్‌ల పొగలు వదలబడుతూంటాయి. 400 వేల టన్నుల వంటచెరుకు తగలబడిపోతుంది. 64 వేల గాలన్ల మద్యం సేవించబడుతుంది. భూమి తనను తాను 950 మైళ్ళ వేగంతో చుట్టి తిరుగుతూం టుంది. షుమారు 40 చోట్ల తుఫాన్ వీస్తూండవచ్చు. 1,400 ఘనపుటడుగుల వర్షం కురుస్తూంటుంది."

★ తనకు కీళ్ళనొప్పులంటూ ఒక హీరోయిన్ తరచు షూటింగ్‌లకు ఎగ్గొట్టడం మొదలెట్టింది. ఒకరోజు విసుగెత్తిపోయిన నిర్మాత "కీళ్ళనొప్పులు వృద్ధాప్య లక్షణాలని నేనిటీవలే ఏదో పుస్తకంలో చదివాను," అన్నాడు. అంతే, ఆనాటినుంచి ఆ తార సక్రమంగా షూటింగ్‌లకు హాజరవసాగింది.



ఏం ఆడవాళ్ళు?

కొండముది శ్రీరామచంద్రమూర్తి

"ఏమండీ – ఈ నెమలికంఠం రంగు ధర్మవరం సిల్కు చీరకు ఈ బ్లూ కలర్, గోల్డ్ బోర్డర్ బ్లౌజు నప్పిందంటారా ?"

కిటికీలో నుండి దొడ్లో నూతి పళ్ళెం దగ్గర సబ్బుపెట్టి మొహం కడుక్కొంటున్న సుమతి వేపు కన్నార్పకుండా చూస్తున్న కృష్ణారావు ఉలిక్కిపడి భార్యవేపు తిరిగి, "ఆఁ! ఆఁ! బావుంది, బ్రహ్మాండంగా వుంది, యెందుకు బావుండదూ ? చాలా బావుంటుంది" అన్నాడు కంగారుగా.

రుక్మిణి భర్త మాటలు విని నవ్వింది. ఆ నవ్వులో ఆమె తెల్లని పలువరుస తళుక్కుమంది. చేతిని సుతారంగా ఎత్తి, బొట్టును చూపుడు వేలుతో సున్నితంగా దిద్దుకొంటూ, క్రీగంట అతన్ని మురిపెంగా చూసి,

"నాకు తెలుసు, మీరా మాట అంటారని !" అన్నది సంతృప్తి నిండిన కంఠంతో.

వెడల్పాటి నుదుటిమీద ఎర్రగా మెరుస్తున్న బొట్టు, తెల్లని చేతులకు వత్తుగావున్న ఎర్రని గాజులు, ఆరోగ్యంతో నిగనిగలాడుతున్న ఎర్రని పెదాలు, మెడలో తళుకులీనుతున్న రెండుపేటల బంగారం గొలుసు, ఆ గొలుసు పక్కనే నల్లపూసలు ... రుక్మిణిని చూసిన కృష్ణారావు పెదిమల మీదకు బలవంతంగా నవ్వును ఎరువు తెచ్చుకున్నాడు. మొహానికి పూసుకున్న పౌడరులాంటి నవ్వు. "కాదా మరి? ... యూ ఆర్ ఎ రియల్ బ్యూటీ..."

రుక్మిణి పక్కున నవ్వింది. "అవునా ?" అన్నది కొంటెగా. దగ్గరకొచ్చి కృష్ణారావు మొహంలో మొహంపెట్టి, "కట్టుకున్నదాని అందాన్ని మెచ్చుకునే మొగవాడున్నప్పుడే ఆ ఆడదానికి సంతృప్తి, ఆ సంసారానికో అర్థమూనూ" అంటూ అటూ ఇటూ చూసి ఒక్కసారి మునిగాళ్ళమీద నిలబడి అతని పెదిమలను సుతారంగా తన పెదిమలతో తాకి, గిరుక్కున సిగ్గుతో వెనక్కుతిరిగి వంటింట్లోకి పారిపోయింది.

కృష్ణారావు తన పెదిమలను కర్చీఫ్‌తో తుడుచుకున్నాడు. మళ్ళీ కిటికీలో నుండి దొడ్డి వేపు చూశాడు. సుమతి మొహం కడుక్కోవడం పూర్తయింది. తడి మొహం మీద వంకీల జుత్తు అక్కడక్కడా అతుక్కుని వుంది. సాయం సూర్యుడి కిరణాలు ఆమె మొహం మీద స్పాట్ లైట్ వేస్తున్నాయి. నల్లని సోగకళ్ళు, పాలబుగ్గల మిసిమితనం, యౌవనంలోకి అడుగుపెట్టి అనుభవాల కోసం ఎదురుచూస్తున్న శరీరం, పమిటను ఒక్కసారి కిందకు జార్చి విదిల్చి మళ్ళీ బుజంమీద వేసుకుంది. పమిట జారడం చూసిన కృష్ణారావు మనస్సు అంత ఎత్తు నుండి కిందకు పడ్డట్లయింది. కళ్ళు మూసుకుని తెరచి, "వాట్ ఎ బ్యూటీ ?" అనుకున్నాడు మనసులో. సుమతి, టవలును బుజాన వేసుకుని, చేతిలో సబ్బు పెట్టె పట్టుకుని, కాళ్ళ స్లిప్పర్లతో కిటికీ పక్కగా పోతోంది.

"సుమతీ! " కృష్ణారావు మెల్లగా పిలిచాడు.

సుమతి చివాలున తలెత్తింది. ఆ ఎత్తడంలో సుల్లెతీగ తగిలింది విచ్చుకొని రాలడానికి సిద్ధంగా వున్న మల్లెపూలు ఆమె నెత్తిమీద వర్షంగా పడ్డాయి.

"రుక్కుతో గుడికెళ్ళొద్దు. ఇట్రా !"

సుమతి కళ్ళు మిలమిలలాడాయి. అట్లాగే అన్నట్టు తల ఎగరేసి పక్క వాటాలోకి వెళ్ళిపోయింది. కృష్ణారావు కాలరు సవరించుకున్నాడు. సుమతితో, రుక్మిణి మాట్లాడుతున్న మాటలు చలిగాలి తరంగాల్లా అతన్ని తాకుతున్నాయి.

"సుమతీ! ఇంకా ఎంతసేపే, బయల్దేరవేం?" ఖంగుమంటున్న రుక్మిణిగొంతు.

"మీరు వెళ్ళి రండి అత్తయ్యగారూ ! ఉన్నట్టుండి, తలపగలగొట్టుకు పోతోంది."

"అయ్యయ్యో! అదేమిటే, ఇంతవరకూ బాగానే వున్నావుగా. ఇద్దరం కలసి ఆ గోపాలమూర్తికి అష్టోత్తరం చేయిద్దాం అనుకున్నాము కాదూ ?" రుక్మిణి గొంతులో కొంత ఆతృత, ఒకింత నిరాశ.

"అవునండీ! మీతో కలసి వద్దామనే అనుకున్నాను, కానీ ఏం చేయను చెప్పండి ? తలంతా సమ్మెట పెట్టి కొట్టినట్టుగా వుంది. పోనీ అత్తయ్య గారూ, నాపేర కూడా మీరే ఆ పూజ చేయించి రాకూడదూ ?"

"అట్లాగే చేయిస్తాలేమ్మా! నువ్వేం ఇది కాకు. మీ మావయ్యగారి దగ్గర మాత్రలున్నయ్ అడిగి తీసుకో. మొహమాటపడకు. ఏం ? నేన వెళ్లిరానా ? ఏమండోయ్ - మన సుమతికి వున్నట్టుండి తలనొప్పి వచ్చిందట విపరీతంగా. ఆ తలనొప్పి మాత్రలియ్యండి. ఆ పిల్లకసలే తగని భయం." రుక్మిణి లోపలకు ఓ అడుగువేసి, భర్తకు హెచ్చరికలు పలికి, పూలసెజ్జ తీసుకుని బయటకు వెళ్ళిపోయింది. వెళ్ళిపోయిన సూచనగా బయట గేటు గడియ వేసిన చప్పుడు.

భార్యను వీధి చివరగా వెళ్ళనిచ్చాడు కృష్ణారావు. ఒకటి రెండు క్షణాలు ఆగాడు. అద్దంలో చూసుకుని క్రాపు సరిచేసుకున్నాడు. చొక్కామీద సెంటుచుక్కలు చల్లుకున్నాడు. కుర్చీమీద నుండి లేచి, ముందుకు రెండడుగులు వేసి, "సుమం..." అని పిలిచాడు ఆప్యాయతనంతా మూటగట్టి.

సుమతి రెండు వాటాల మధ్య వున్న తలుపు తీసి, ద్వారబంధంలో నిలబడింది. తెల్లని బొట్టు పెట్టుకుంది. తెల్లని గాజులు వేసుకుంది. మెళ్ళో తెల్లని ముత్యాలదండ. కాళ్ళకు తెల్లని వెండి పట్టాలు. తెల్లని స్లిప్పర్స్ తెల్లని పల్చటి రవిక. రవిక నుండి స్పష్టాస్పష్టంగా కనిపిస్తున్న తెల్లటి బ్రా. బుటా వున్న తెల్లటి



సంకురేతిరి సంతకాడ...

—ఫోటో : శివన్నారాయణ

చీర. తెల్లచీర లోపలినుండి తెల్లటి మెత్తటి పాదాలపైకి ''టెంప్టింగ్''గా పడుతున్న తెల్లటి సిల్కు ఫాల్స్. ఆమె నందివర్ధనంలా వుంది, నిద్రలేచిన మెరపుతీగలా వుంది, పొంగిపొరలిన నురగ తరకలా వుంది.

కృష్ణారావు ఆమె వేపు ఆపలేని తమకంతో రెండు చేతులూ జాపి ముందుకు నడిచాడు. ఆమె వున్నచోటు నుండి ఒక అడుగు వెనక్కు వేసింది. ఆమె నుదుటిమీద స్వేదబిందువులు. పెదిమలు మెల్లగా వణుకుతున్నాయి.

''నాకు భయంగావుంది కృష్ణా!'' అన్నది అక్కడినుండే మెల్లిగా.

''ఎందుకూ భయం ?...''

''అత్తయ్య నుదుటిమీద ఆ ఎర్రబొట్టు...'' పవిత్రత ముందు పాపం తలొంచుకున్నట్టు ఆమె కంఠం గీరపోయింది.

''నాన్సెన్స్ ... ఆమె నీకు అత్తయ్యేవిటి ?... ఏవిటో పక్క పక్క వాటాల్లో వుంటున్నాంకదా అని వరుసలు కలుపుకున్నాం. అంతమాత్రాన...''

సుమతి పేలవంగా నవ్వింది. ''నిజమే! వరుసలు కలుపుకున్నాం. వరుసలే! కానీ ఆ వరుసల భావమే నన్ను వివశం చేస్తోంది. ఆమె నన్ను ఎంత ఆత్మీయంగా చూస్తోంది! నాకేదన్నా ఐతే ఎంతగా తను బాధపడి సేవలు చేస్తోంది! సుమతీ! ఒంటరిగా వుండి, అయిన వాళ్ళకు దూరంగా, ఇక్కడ ఆడపిల్లల కాలేజీలో చదువుకొంటున్నావ్—నీచదువుమీదే అన్ని ఆశలూ పెట్టుకున్నారు మీ అమ్మా — నాన్నా! నువ్వు ఎంచక్కా చదువుకోవాలి, మంచి ఉద్యోగం సంపాదించుకోవాలి, అయిన వాళ్ళను ఆదుకొని పైకి తీసుకురావాలి, ఆ తర్వాత పెళ్ళి చేసుకొని...,అంటూ హితవు పలికేది అత్తయ్య.

ఏం ఆడవాళ్ళు?

ఆటువంటి అత్తయ్యకు ...'' సుమతి కంఠం గద్గదికమైంది.

సుమతిలో వచ్చిన మార్పు చూసిన కృష్ణారావు చికాకు పడ్డాడు.

''డోన్ట్ బీ సెంటిమెంటల్…లివ్ అండ్ లౌవ్…ఎంత కావాలి ? వో వందీయనా ?...పోనీ రెండు వందలు...ఆ రెండువందలూ పెట్టి జల్సా చేసుకో. పూలు, సినిమాలు, అత్తర్లు, షోకులు, సరదాలు. ఎంజాయ్ ఐసే ''

అతను ఆమెకు దగ్గరసా వచ్చి, ఆమె బుజాల మీదచేతులు వేశాడు.ఆమెనిలువెల్లా ఉలిక్కిపడ్డది. ఆమె మొహాన్ని తన వేపుకు తిప్పుకున్నాడు. ఆమె మొహమంతా చెమట పోస్తున్నది. ఆమె కళ్ళల్లోకి కళ్ళుపెట్టి చూశాడు. ఆ కళ్ళల్లో భయాలనీడలు.

ఇంతలో బయట రుక్మిణి వస్తున్న సూచన. ఎవరితోనో ''వెళ్ళి వస్తానండీ!'' అంటూ వీడ్కోలు పలుకుతున్నది రుక్మిణి.

''అప్పుడే ఇంటికి వెళ్ళక పోతే ఏం, ఒకసారి మా ఇంటికి వచ్చి వెళ్ళకూడదూ ?'' ఆ పక్క ఇంటి ఆమె ఆహ్వానం.

''కాదండీ! మా సుమతికి, నేను బయల్దేరే సరికి ఒహటే తలనొప్పి. మా ఆయన దగ్గర్నుంచి తలనొప్పి మాత్రలు తీసుకోమన్నాను. ఆయనకూ భిడియం, ఆ పిల్లకూ తగని సిగ్గు. ఎట్లా వుందో ఏమో—వస్తానూ...'' రుక్మిణి గొంతులో జాలి, బయట గాలివాలు మీద తేలి, గదిలోకి వెన్నెల కిరణంలో కలిసి ప్రవహిస్తోంది.

కృష్ణారావు రెండంగల్లో కిటికీ దగ్గరకు చేరుకున్నాడు. సుమతి తన వాటాలోకి వెళ్ళి, తలుపు దగ్గరగా మూసుకుంది.

రుక్మిణి ప్రసాదంతోనూ, పూలసెజ్జతోనూ ముందుగా సుమతి వుంటున్న వాటాలోకి వెళ్ళింది.

సుమతి అప్పటికే పక్కమీద పడుక్కొంది, మంచం వాల్చుకొని. పట్టెమంచం, పట్టె మీద కూచుని, సుమతి తలను పట్టుకుని చూస్తూ, ''ఇంకా తగ్గలేదా అమ్మాయ్ ?'' అన్నది అనునయం .

''లేదండీ !''

''మీ మావయ్య దగ్గర్నుంచి మాత్రలుచ్చుకున్నావా ?''

''లేదండీ !''

''ఎందుకనీ ?'' రుక్మిణి చివాలున లేచి నిలబడింది. ''వంటరిగావున్న మగవాడితో మాట్లాడడానికే అంత భయపడిపోతే ఎట్లా ? అయినా ఆయన ఏవన్నా పెద్దపులా, ఎలుగుబంటా? నేనెట్లాగో నీకు, ఆయనా అట్లాగే! ఉండు, నే తెస్తాను''

అంటూ వెళ్ళబోయి, అంతలో ఆగి ''నా మతీ మండినట్టే వుంది. ముందీ అమ్మవారి కుంకుమ నొసటన దిద్దుకో! ఈ అరటిపండు నోట్లో వేసుకో'' అంటూ కుంకుమా, అరటిపండూ ఆమె కిచ్చి, భర్త దగ్గరకు వచ్చింది.

''ఏవిటండీ గదంతా చీకటిగావుందే--లైటన్నా వేసుకోలేదేం ?'' అన్నది భర్తనుసమీపించి.

కిటికీలో నుండి వెన్నెట్లో తడిసిన ప్రకృతి వింతగా పరవశిస్తోంది కొబ్బరిఆకుల మధ్యగా చదరంగం గళ్ళను నేలమీద ఏర్పరుస్తున్నది. కిటికీ పక్కన వున్న పూవు వెలగవిచ్చుకుని మాధుర్య స్నానం చేస్తున్నది.

''వెన్నెట్లో నిల్చున్న వాడికి, చీకటి కనిపించదు రుక్కూ!''

''అబ్బో! కవిగారు కవిత్వంలోకి జారిపోతున్నారు.'' రుక్మిణి ప్రేమగా అతని జుత్తులోకి వేళ్ళు పోనిచ్చి సవరించింది. అతని మొహంమీద చిన్న కుంకుమబొట్టు దిద్దింది. అరటిపండు వొలిచి సగం అతని నోటి కందించింది. మిగిలిన సహాన్ని కళ్ళ కద్దుకుని తన నోట్లో వేసుకుంటూ, ''పాపం, సుమతి తలనొప్పితో ఒకటే బాధపడిపోతున్నదండీ – మీ దగ్గర మాత్రలున్నయ్ కదా, ఇవ్వకపోయినారా?'' అన్నది మందలింపుగా.

''నాకేం తెలుసూ, నన్నడగందే...'' కృష్ణారావు అమాయకంగా అన్నాడు.

''ఆ అమ్మాయికంటే అడగటానికి భిడియం; మీరే తీసుకువెళ్ళి ఇవ్వకపోయినారా ?''

''ఏమో, నువ్వే వొచ్చి ఇస్తావుకదా అని వూరుకున్నాను.''

''సరే ఇవ్వండి.''

రుక్మిణి మాత్రలు తీసుకుని అటుగా వెళ్ళబోతూ, ''ఇదేమిటండీ, మధ్య తలుపుతీసి గడియతీసి వుందేం ?'' అన్నది ఆశ్చర్యంగా. ''ఏవిటీ – అత్తరు వాసన గూడా గుబాళిస్తోందే– ఎక్కడినుంచబ్బా !''

కృష్ణారావు మొహాన చిరుచెమట పోసింది. అతనికంఠం వణికింది.

''అదీ...అదీ...!'' ఏదో సర్ది చెప్పబోయాడు. ఏం చెప్పాలో తోచలేదు.

''మతిమరుపు మనిషిని. నేనే గడియ తీసి వుంటాను. మళ్ళీ వేయడం మర్చి పోయుంటాను'' రుక్మిణే సమాధానంగా అన్నది.

కృష్ణారావు ఉస్సురని నిట్టూర్చాడు. ''నేనే రాసుకున్నాను''అన్నాడు మెల్లగా. రుక్మిణి, సుమతి దగ్గరకు వెళ్ళి తలనొప్పి మాత్రలిచ్చింది. వేడివేడి కాఫీ కాచి తాగించింది. ''చూడమ్మాయ్, ఇవ్వాళ నువ్వు భోజనం మాతోనే! వంటరిగా వున్న కొద్దీ పిచ్చిపిచ్చి ఆలోచనలు ఎక్కువౌతాయ్. ఆలోచనలతో తలనొప్పి ఎక్కువౌతుంది.''

''ఎందుకండీ...'' సుమతి బలహీనంగా అడ్డుచెప్పబోయింది.

''నువ్వేం చెప్పకు. నేను వినను ! ''

డైనింగు టేబిలు దగ్గర కృష్ణారావు, సుమతి ఒకరి మొహాలు మరొకరు నిర్భయంగా చూసుకోలేక పోతున్నారు. ఇద్దరూ ముక్కలు ముక్కలుగా రుక్మిణితోనే మాట్లాడుతున్నారు.

''గుత్తి వంకాయ కూరెట్లావుందండీ ?'' అన్నది రుక్మిణి, ''కోరి వండా'' అన్న భావాన్ని ధ్వనిస్తూ.

''బావుంది'' కృష్ణారావు తలవంచుకునే సమాధానం చెప్పాడు.

''ఏవో, నాకోసం బావుందంటున్నారను

ప్రిల్డ్ రూపంలో లభించే ఒకే ఒక మిశ్రమ ఎరువు



ప్రిల్డ్ 20:20⁺

మిశ్రమ ఎరువును ప్రిల్డ్ రూపంలో మొట్ట మొదటిసారిగా భారతదేశంలో ఆర్.సి.ఎఫ్. తయారుచేస్తోంది. సుఫల ప్రిల్డ్ 20:20 మిశ్రమ ఎరువులో ఎన్నో ప్రయోజనాలున్నాయి.
—ప్రతి ప్రిల్డ్ అణువులో నత్రజని, ఫాస్ఫరసు భూసారాన్ని పెంపొందించే కాల్షియము, సల్ఫరు, మెగ్నీషియం వంటి పోషక పదార్థాలు వున్నాయి.

— మొక్క ఎదిగినంతకాలం పోషక పదార్థాలను సుఫల ప్రిల్డ్ 20:20 అందిస్తూంది.
—ఈ ఎరువును ఏ నేలకైనాగాని, ఏ పంటకైనా వాడవచ్చును- వరి, జొన్న, పసుపు, పొగాకు, ప్రత్తి, మిరప, పండ్లు, కాయగూరలు, ఇతర వాణిజ్య పంటలు.
ఆర్.సి.ఎఫ్. ఎరువులు– సుఫల 15:15:15 ఉజ్వల యూరియా వీరు భూసార పరీక్షను ఉచితంగా చేస్తారు.

రాష్ట్రీయ కెమికల్స్ & ఫెర్టిలైజర్స్ లి.
(కేంద్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
ఆంధ్రప్రదేశ్ రీజనల్ ఆఫీస్ హైదరాబాద్ 500004

సిరి సంపదలకు నెలవు సుఫల ఎరువు

SOBHAGYA

ఇతర ప్రయోజనముల కొరకు రాబోయే అడ్వర్టేజ్ మెంట్ చూడండి.

మంచి ముత్యాల కబుర్లు


ముత్యం చిప్పలో పడే ప్రతి చినుకు ముత్యం కాలేదని – ఒక్క స్వాతి చినుకే ముత్యం కాగలదనీ అనేక రచనల్లో చదువుతుంటాము.

కాని ఇది యదార్థం కాదు. స్వాతిచినుకు అనేది అసలు లేదు. ఘనీభవించిన నీటి బిందువు రసాయనిక మార్పు చెంది ముత్యం అయి ఉండవచ్చునని పూర్వం అనుకొని ఉండవచ్చు.

ముత్యం చిప్పలు ఆలిచిప్పల్లా ఉంటాయి. వీటి లోపలి భాగంలో చిన్న ప్రాణి ఉంటుంది. ఈ ప్రాణికి ఎముకగాని ఏవిధమైన గట్టి పదార్థంగాని ఉండదు. పొరపాటున దానిలోకి ఇసుక రేణువుగాని మరేదైన సూక్ష్మమైన నలుసుగాని ప్రవేశించితే – ఆ ప్రాణి ఆ నలుసును బైటికి త్రోసివేయాలని సర్వ విధాల ప్రయత్నిస్తుంది. ఈ చర్యలో ఆ నలుసు అటు ఇటు దొర్లుతూ ఉంటుంది. ఆ ప్రాణిలోని రసాలు ఆ నలుసుమీద పొరలు పొరలుగా పేరుకుపోయి గట్టిపడుతుంది. ఇదే ముత్యం.

ఇవి తెలుపు, నీలం, నలుపు, బూడిద రంగు, గులాబి రంగుల్లో ఉంటాయి. ఎక్కువ సంఖ్య మామూలు తెల్లముత్యాలే ఉంటాయి. మంచి ముత్యాలను పరీక్షించి చూస్తే లోపల ఒక నలుసు తప్పక ఉంటుంది. కృత్రిమంగా తయారుచేసే నకిలీ ముత్యాలలో ఈ నలుసు ఉండదు !!

జపాన్‌లో మంచి ముత్యాలను తయారు చేసే పరిశ్రమ ఎంతో అభివృద్ధిలో ఉన్నది. ఈ చిప్పలను పల్లపు నీటిలో ఉంచి పెంచుతారు. లేదా పెద్ద పెద్ద నీటి మడుగులలో లేదా సిమెంటు తొట్లలలో ఉంచి పెంచుతారు. వాటికి ఆహారం, ప్రాణవాయువు అందేలా చూస్తారు. తగిన సమయంలో అతి సూక్ష్మమైన సూదితో ఒక చిన్న నలుసును ఆ చిప్పలోకి ప్రవేశపెడ్తారు. ఆ నలుసు దానిలోకి వెళ్ళగానే వెంటనే తిరుగుబాటు చేస్తూ ఆ నలుసును త్రోసివేయజూచి చివరికి తనలో పెద్ద ముత్యాన్ని తయారు చేస్తుంది. ఈ ముత్యాలను కల్చర్డ్ పరల్స్ అంటారు. ఇవి మంచి ముత్యాల మాదిరిగానే ఉంటాయి కాని ధర కొంచెం తక్కువ. ఆ మెరుపు – సప్త రంగుల కాంతి వీటికి కూడ ఉంటుంది.



ముత్యాల ముగ్గు...

రంగుగాని ముత్యపు సైజునుగాని ఎవరు కూడ నిర్ణయించలేరు. గులాబిరంగు, నీలం రంగు మంచి ముత్యాలు చాల ఖరీదులో ఉంటాయి.

ఈ ముత్యపు చిప్పలను ఆంగ్లంలో ఆయిస్టర్ అంటారు. పాశ్చాత్య దేశస్తులు– ఫ్రాంక్ దేశవాసులు వీటిని చాల యిష్టంగా తింటారు. ఆయిస్టర్ సూప్ అని, పేస్ట్రీలు అని చేసి అమ్ముతారు.

ఈ చిప్పల లోపల తెల్లగా ఉండి సప్త రంగుల మెరుపు ఉంటుంది. దీన్ని మదర్ ఆఫ్ పెరల్ అంటారు. రెడ్‌ఫోర్ట్‌లో, ఆగ్రాఫోర్ట్‌లో, ఫతేపూర్‌సిక్రీలో ఈ మదర్ ఆఫ్ పరల్‌తో చేసిన కళాఖండాల్ని ప్రదర్శిస్తున్నారు. అద్భుతంగా ఉంటాయివి !

— కోమలాదేవి

కుంటాను. మన సుమతి ఇంకా బాగా వండుతుంది తెలుసా ?''

కృష్ణారావు సమాధానం చెప్పలేదు. సుమతి, రుక్మిణి వేపు బేలగా చూసింది.

''సుమతీ ! ఓ నాలుగురోజుల పాటు మా అన్నగారింటికి వెళ్ళి వస్తానమ్మా !'' అన్నది రుక్మిణి పులుసు వడ్డిస్తూ.

''ఎందుకూ ?'' అన్నారు కృష్ణారావు, సుమతి ఒకేసారి.

''గుడికి వెళ్ళినప్పుడు అక్కడ మా వూరి వాళ్ళు కలిశారు. వాళ్ళు చెప్పారు, మా అన్నయ్యకు వంట్లో నలతగా వుందని ! నాకూ చూడ్డాం అనిపిస్తోంది'' రుక్మిణి గంభీరంగా అన్నది.

''ఇక్కడ మరి నేను...? '' కృష్ణారావు గొంతు అతనికే అసహజంగా వినిపించింది.

''మీకేమండీ...ఇక్కడ మనసుమతి వుందిగా, మీ అవుసరాలు కనుక్కుంటుంది. ఏం సుమతీ, కనుక్కోవూ ? ''

సుమతి కీచుగా అన్నది. ''నేను కనుక్కోవడం ఏమిటీ ?''

రుక్మిణి పెద్దగా అన్నది. ''అట్లా కంగారు పడతావేమిటే పిచ్చిపిల్లా ! నీ అవసరాలు మేం కనుక్కుంటున్నప్పుడు, నేను వూళ్ళో లేనప్పుడు మీ మావయ్య అవసరాలేమిటో నువ్వు మాత్రం కనుక్కోవద్దూ ?''

ఏం ఆడవాళ్ళు?

సుమతి సమాధానం చెప్పలేదు. కుర్చీలో నుండి లేచి, వాష్ బేసిన్‌లో చేయి కడుక్కుని, ''వస్తానత్తయ్యగారూ, నాకు తలకాయనొప్పి ఇంకా తగ్గలేదు'' అంటూ మెల్ల మెల్లగా నడుస్తూ తన నాటాలోకి వెళ్ళిపోయింది.

రుక్మిణి డైనింగ్ టేబిలు క్లీన్‌చేసి, వంటిల్లు తలుపువేసి, బెడ్‌రూంలోకి వచ్చేసరికి, కృష్ణారావు దీర్ఘంగా ఆలోచిస్తూ కనిపించాడు.

''ఏవిటండీ – ఆలోచిస్తున్నారు అంత దీర్ఘంగా ?'' అన్నది చిలిపిగా, మంచినీళ్ళ చెంబు మంచం పక్కన పెడుతూ.

''నువ్వు నిజంగానే వెళ్తున్నావా ?'' కృష్ణారావు గభాలున అడిగాడు.

''ఏం ? అందులో అంత వింత ఏం వుందీ ? – ఇదివరకూ ఎన్నిసార్లు వెళ్ళలేదూ ?'' అన్నది రుక్మిణి.

''అహ్ ... ఇక్కడ ... !'' అర్ధోక్తిలో ఆగిపోయాడు కృష్ణారావు.

'మీకేం ఇబ్బంది వుండదు. ఎట్లా మసులుకోవాలో నేను సుమతితో చెప్పే వెళ్తానుగా !''

''సుమతెవరూ నా అవుసరాలు కనుక్కోడానికీ, తీర్చడానికీ ?''

''అట్లా అంటారేవండీ ! మీకూ, నాకూ కావలసిన పిల్ల కదా ?''

రుక్మిణి దీపం ఆర్పేసింది. ఆమె తల్లో సంపెంగలు అతన్ని ఆమె దగ్గరకు అహ్వానిస్తున్నాయి. ఒంటరి వెన్నెల, చల్లని పిల్లగాలి, మెత్తని శయ్య, ''రుక్కూ...'' అన్నాడు స్వప్న కంఠంతో కృష్ణారావు ఆమెను సందెట పొదువుకుంటూ. రుక్మిణి అతని కౌగిలిలో గువ్వపిట్టలా వొదిగిపోయింది. రుక్మిణిని అక్కున చేర్చుకుంటున్నప్పుడు ఒక్కక్షణం సుమతి అతని మనసులో మెదలింది. ''ఈ రాత్రి రుక్మిణిది. మిగిలిన నాలుగు రాత్రులూ సుమతివి...'' అనుకున్నాడు లోలోపల.

మర్నాడు ప్రొద్దున్నే భర్తకు కాఫీ కాచి ఇచ్చి, అపూటకు వండిపెట్టి ''ఇహ నే వెళ్ళిరానా ?'' అన్నది రుక్మిణి, పర్మిషన్‌కోసం వెయిట్ చేస్తున్నట్లు.

''తప్పదా? ''

''ఎంతండీ, నాలుగు రోజులేగా ?''

పైకి ఎడబాటు విచారంతో, లోలోపల రానున్న రోజుల సరసాల ఊహల ఆనందంతో, కృష్ణారావు, ''సరే అయితే ! '' అన్నాడు గంభీరంతో రుక్మిణి సూట్‌కేసు తీసుకొని, బయటకు వచ్చి, ''అమ్మాయ్ సుమతీ! '' అంటూ కేక

డాక్టర్ సలహాలు

వి. బి. ఆర్. — హైదరాబాద్

నా వయస్సు 25 సంవత్సరములు. నాకు బస్సులో ప్రయాణముచేస్తే తల నొప్పి, వాంతులు వుంటాయి. మాట్లాడుతున్నప్పుడు తల కదులు చుందును. ఇది ఏదైనా జబ్బా? దీనికి నివారణోపాయం ఏమిటి ?

★ చెవుల లోపలి భాగంలో సెమీ సర్క్యులర్ కెనాల్స్ అనేవి అమరివుంటాయి. వాటికీ, అవి అమరివున్న ఎముకకీ మధ్యన పెరీ లింఫ్ అనే ద్రవం వుంటుంది. సెమీ సర్క్యులర్ కెనాల్స్‌లో ఎండో లింఫ్ అనే ద్రవం వుంటుంది. బస్సు ప్రయాణం చేసేటప్పుడు ఏర్పడే కదలికలవల్ల ఈ ద్రవం ముందుకీ వెనుకకీ కదలటంవల్ల వాటిలోని నరాలు కంపించి మెదడుకి వర్తమానాన్ని తీసుకువెడతాయి. అక్కడ వున్న వామిటింగ్ సెంటర్‌కి కూడా వర్తమానం వెళ్ళినప్పుడు వాంతులు రావటం జరుగుతుంది.

ఇలా ప్రయాణాలలో 1 గం॥ ముందు ఎమిడాక్సిన్ మాత్ర వేసుకోవటం మంచిది. మాత్ర వేసుకొన్న 1 గం॥ వరకూ ఏ ఆహారమూ తీసుకోకూడదు.

వై. ఆర్. ఆర్. — ఒరిస్సా

నా వయస్సు 25 సం॥లు. నాకు ఎప్పుడూ చమటలు విపరీతంగా పోస్తాయి. కొద్ది వేడి తగిలితే చాలు బట్టలు చెమటలతో తడిసి పోతున్నాయి. పడుకున్నా నిద్రలో స్నానం చేసినట్లు శరీరం తడిసి తల గూడా తడిగా వుంటుంది. కొంచము శ్రమపడితేచాలు విపరీతముగా చెమట పడుతుంది.

★ దీనిని హైపర్ హైడ్రోసిస్ అని అంటారు. ఈ రోగం పుట్టుకతోనే ఏర్పడినా దాని లక్షణాలు మాత్రం 20 సం॥ల తర్వాతనే బహిర్గతమవుతాయి. ఈ లక్షణం వున్నవారు చర్మ వైద్యుల దగ్గర పరీక్ష చేయించుక్కొని వారి సలహా ప్రకారం మందులు వాడవలసివుంటుంది.

ఎస్. వి. ఆర్. — సికింద్రాబాద్

నా వయస్సు 18 సం.లు. నాకు 6 నెలల నుండి తలపై తెల్లటి పొట్టు లేస్తున్నది. విపరీతమైన దురద వున్నది. వెంట్రుకలు వూడిపోవుచున్నవి. ఈ పొట్టు లేచుటకు వెంట్రుకలు వూడిపోవుటకు ఏమైనా సంబంధము వున్నదా ?

★ ఈ రోగం ఫంగస్ వల్ల ఏర్పడుతుంది వెంట్రుకల కుదుళ్ళకి ఫంగస్ రోగం విస్తరించటం వల్ల వెంట్రుకలు ఊడిపోవటం జరుగుతుంది.

దీనికి గ్రైసోవిన్ మాత్రలు రోజుకి ఆరు వంతున (పూటకి 2 వంతున మూడు పూటలు) 3 వారాలు తీసుకోవలసివుంటుంది. కొన్ని సందర్భాలలో 5 వారాలదాకా ఈ మాత్రలను వేసుకోవలసివుంటుంది.

ఎస్. వి. — బెటమచర్ల

నా వయస్సు 21 సం.లు. నాకు నాలుక క్రింది భాగమున పైన, ప్రక్కలకు, పెదవుల పైన, దవడలకు, వీటి అన్నిటిపైన గుల్లలు వున్నవి. ఇవి 5 సం.ల నుండి వస్తున్నవి. అన్నము సరిగ్గా తిననివ్వటములేదు.

★ సాధారణంగా ఈ గుల్లలు శరీరంలో విటమిన్ 'బి'కాంప్లెక్స్ అనే విటమినుల లోపాల వల్ల ఏర్పడతాయి.

ఈ విటమిన్ దంపుడుబియ్యం, సగ్గుబియ్యం, కామంచిఆకు మొదలయినవాటిలో ఎక్కువగా వుంటుంది. మనం ఎక్కువగా పాలిష్ చేయబడిన బియ్యపు అన్నం తినటంవల్ల, సహజంగా బియ్యం మీద వుండే బి. కాంప్లెక్స్ విటమిన్ పోతుంది. ఈరోగం తరచూ వచ్చేవారు దంపుడుబియ్యపు అన్నం, కామంచిఆకు రసం త్రాగటం మంచిది. తాత్కాలిక నివారణకు బి—కాంప్లెక్స్ మాత్రలు గాని ఇంజక్షన్లుగానీ తీసుకోవచ్చును.

కె. ఎ. — వెంకటగిరి

నా వయస్సు 18 సంవత్సరములు. మూడు సంవత్సరముల క్రితం నేను పుష్పవతినైనాను. కాని నాకు బుతుక్రమము సక్రిగ్గా జరుగుటలేదు. మూడు నెలలు లేక అంతకంటె ఎక్కువకాలం తీసుకుంటోంది. ఈవిధంగా జరుగుటకు కారణ మేమిటి ?

★ కొందరికి బుతుక్రమం రావటం మొదలయిన నాలుగు లేక అయిదు సంవత్సరాల వరకూ ఇలా ఆలస్యం జరగటం సహజం.

కానీ నిరంతరంగా ఇలా ఆలస్యంగా రావటం మాత్రం సహజం కాదు. కొందరికి నెత్తురులో హీమోగ్లోబిన్ తక్కువ అవటంవల్ల (అంటే అనీమియా వల్ల) ఇలా జరగటం జరుగుతుంది. అరుదుగా హార్మోనుల లోపాలవల్ల ఇలా జరుగ వచ్చును. ఏ రోగం అయినదీ లేడీ డాక్టర్ వద్ద పరీక్ష చేయించుకొని అవసరమయితే రోగాన్నిబట్టి చికిత్స చేయించుకోవటం అవసరం.

ఆర్. జి. — తిరుపతి

మా పిన్ని కూతురికి 9 సంవత్సరములు. 6 నెలల క్రితం లివర్ అన్నారు. దానికి మందులు వాడాము. ఒక నెల్క్రితం 10 రోజులు జ్వరము వచ్చినది. కొద్దిరోజుల తర్వాత కుడిచెయ్యి, కుడికాలు పడిపోయినవి. చికిత్సానంతరము కాలు ఈడ్చినట్లు నడుస్తున్నదికాని చెయ్యి మాత్రం సరిగ్గా రాలేదు.

★ జ్వరం వచ్చిన తర్వాత కాలు చేయి పడిపోవటానికి మెనింజైటస్ గాని, ఎనకెఫెలైటస్ గాని కారణంఅయి వుంటుంది. అంటే మెదడు పైపొర గాని, మెదడు గాని వాచిందని అర్థం. ఇలా జరిగిన తర్వాత చేతులు కాళ్ళు మరల స్వాధీనంలోకి రావటానికి చాలాకాలం పడుతుంది. అవి సరిగా రావాలంటే క్రమబద్ధంగా వ్యాయామం చేయించటం అవసరం. దీనిని వైద్య శాస్త్రంలో ఫిజియోతెరపీ అని అంటారు. నిర్లక్ష్యంచేస్తే ఎడంకాలికన్నా కుడికాలు చిన్నదిగా కనిపించటం జరుగుతుంది. తర్వాత నిరంతరంగా స్వాధీనంలోకి రాదు !

—డా॥ కె. వెంకటేశ్వరరావు ●

వేయబోయి, ఆటువేపుగా చూసి, "అదేమిటే ?— నువ్వెక్కడికి బయల్దేరావూ?" అన్నది ఆశ్చర్యంగా.

"ఎన్నాళ్ళబట్టో మా స్నేహితురాలొకామె ఇంటికి వెళ్దామనుకుంటున్నాను. నిన్ననే మరీమరీ చెప్పింది.వెళ్దామనుకుంటే తలకాయ నొప్పితో..."

"ఇప్పుడెట్లా వుంది ?"

"తలకాయనొప్పి అంత తొందరగా తగ్గి పోతుందిటండీ !" సుమతి, కృష్ణారావు వేపు కళ్ళ చివర్లతో చూస్తూ అన్నది.

"అయితే రెస్టుగా ఇంట్లో వుండక పోయి నావా? ఇప్పుడీ ప్రయాణం ఎందుకూ ?"

"వద్దండీ ! మీరూ లేరుగదా, ఇక్కడ వున్న ఖొర్ద్ది అది ఎక్కువే అవుతుంది తప్ప తగ్గదు. అందుచేత మళ్ళీ వస్తాను, మీరు రాగానే !"

కృష్ణారావు బేలగా రుక్మిణి వేపు చూశాడు. కోపంగా సుమతి వేపు చూశాడు.

"నా సంగతి కనుక్కునే వాళ్ళెవరూ లేరు" అన్నాడు గాయపడ్డ వ్యక్తిత్వంతో.

"అయితే నన్ను వుండి పొమ్మంటారేవిటి ?" అన్నది రుక్మిణి వెనక్కు తిరిగి.

"వద్దులే. వెళ్ళిరా !"

"నమ్మండమన్నా నెనుండను." రిక్షాలో ఎక్కుతూ అన్నది సుమతి.

ఇద్దరూ కనుమరుగైన తర్వాత, విసురుగా తలుపేసి "ఏం ఆడవాళ్ళు ... ?" అనుకున్నాడు కసిగా కృష్ణారావు. విసు రుగా తలెత్తే సరికి వంటఇంట్లో స్టౌ పక్కగా ఫ్లాస్కు కనిపించింది. "పోనీలే, కాఫీ అయినా కలిపివుంచింది." అనుకుంటూ అక్కడకు నడి చాడు. ఫ్లాస్కు కింద ఓ చిన్న కాయితం అతణ్ణి వెక్కిరిస్తూ పలకరించింది.

"అయ్యా ! శ్రీవారూ—సెంటు పూసు కున్నారు. మధ్య తలుపు గడియతీసి పెట్టారు. వెన్నెట్లో నిలబడ్డారు. ఎట్లా రమ్మంటారు మీ ప్రేయసిని ? తెల్లచీర కట్టుకునా ? మల్లెపూలు పెట్టుకునా ?—దేవర వారి చిత్తం ! ఎట్లా రమ్మంటే అట్లా వస్తాం, ఆడవాళ్ళం, అంత కన్నా ఏం చేయగలం ?"

కృష్ణారావు చేతిలో నుండి ఆ కాగితం గాలి లోకి ఎగిరి పోయింది.

"రుక్మిణీ !" అనుకున్నాడు మనసులో. "యూ హావ్ ఫూల్డ్ మీ!" అనుకున్నాడు మళ్ళీ!

కానీ సుమతి అట్లా అర్ధాంతరంగా ఎందుకు మనసు మార్చుకుందో అతనికి అర్థంకాలేదు.

దూరంగా ఆ వీధి చివరగా జరుగుతోన్న ఓ పెళ్ళి పందిట్లోంచి పెళ్ళి మంత్రాలు పెద్దగా వినిపిస్తున్నాయ్. "మాంగల్యం తంతునానేన..." ఆ తర్వాత పెళ్ళికుమారుడంటున్నాడు. "నాతి చరామి..."

ఆ మంత్రం విని కృష్ణారావు గట్టిగా పెదవి కొరుక్కున్నాడు. తన కోపం తన శత్రువై, నీరసంతో మూలమున్న కుర్చీలో చతికిల పడ్డాడు.

"భావ ప్రధాన కథావస్తువులకు భారీ నిర్మాణం తప్పదు'

—డైరెక్టర్ దేవదాస్ కనకాల

★ వి. ఆర్. ఇంటర్నేషనల్ వారి ''నాగమల్లి'' భారీ వన్నెల చిత్రానికి దర్శకత్వం నెఱపే కనకాల దేవదాస్‌ను జెమినీ రికార్డింగ్ థియేటర్‌లో నవంబర్ 26న కలిశాను. 'చలిచీమలు' చిత్రం ద్వారా లఘుబడ్జెట్ చిత్ర దర్శకుడుగా, అభిరుచిపరుడుగా పరిచయమైన ఈయన క్రమంగా భారీ చిత్రాల దర్శకుడుగా తయారవుతున్నట్టుంది ... కారణం ఏమిటో!

''ఏ దర్శకుడూ ఒకే విధమైన చిత్రాలకు పరిమితమవకూడదు. నటులలాగే దర్శకులూ అన్నిరకాల చిత్రాల్నీ చేపట్టాలి. చిన్న బడ్జెట్ చిత్రాల్లోనే కొత్తదనం వుంటుందనుకోవడం పొరబాటే. కథ స్వరూపం – స్వభావాన్ని బట్టి బడ్జెట్ చిత్రం స్వరూపం ఆధారపడి వుంటుంది. 'చలిచీమలు' సక్సెస్ అయ్యాక ఆదే స్కేప్‌లో చిత్రాలు తీయమని చాలామంది నాదగ్గరికి వచ్చినా నిరాకరించాను. కారణమేమిటంటే – రెపిటేషన్‌ను ప్రేక్షకులు ఆదరించరు,'' అన్నారు దేవదాసు.

★ ''నాగమల్లి'' చిత్రంలో నాయికల కోసం కంచుకాగడా పట్టి వెతికినట్టుంది...!

''అవునండి. నా ఉద్దేశ్యంలో, నా భావనలో నేను పాత్రలను ఊహించుకున్న తీరులో వుండే ఇద్దరు హీరోయిన్స్ కోసం అన్వేషించాం. ఆంధ్రదేశంలోనే కాక బొంబాయి, ఢిల్లీ వంటి నగరాల్లో కూడా ఎందరో ఆర్టిస్టులను, సినిమాలలో చేరడానికి ఇష్టపడేవాళ్ళను ఇంటర్‌వ్యూ చేశాం. కొందరికి స్క్రీన్ టెస్ట్స్ కూడా చేశాం. అందంతోపాటు అసాధారణ ప్రతిభ కూడా వున్న ఆర్టిస్టులే ఆ నాయికల పాత్రలకు అర్హులు.''

★ ఇంతకీ, ''నాగమల్లి'' కథ ఏమిటో!

''ప్రేమ ఇందులో ప్రధాన ఇతివృత్తం. కొండలు, కోనలు, వాగులు, వంకలు – ఎంత రిథమిక్‌గా ప్రకృతిలో వుంటాయో – ప్రేమలో కూడా అంతటి రిథమ్, క్రమం వున్నాయి. అలాంటి ప్రేమలో – ప్రేమతో జీవించే ఇద్దరు ప్రణయోపాసకులు నాగరాజు, మల్లీశ్వరి. వారిరువురి హృదయాల చుట్టూ తిరిగే కథ ఇది. భావం నాదం రాగం ఇందులో ప్రాణం. ఇంతవరకు నిర్మితమైన ఉదాత్త ప్రణయ గాథల్లో తలమానికంగా నిలబడేట్టు మేం యత్నిస్తున్నాం. అందుకే నటీనటుల, సాంకేతిక నిపుణుల విషయంలో బడ్జెట్ పాటించడంలేదు. మంచి క్వాలిటీకి పెట్టుబడే ప్రధానం కాదు. కాని, అది అవరోధం కాకూడదని నా నమ్మకం,'' అన్నారు దేవదాసు


SERVING TO GROW GROWING TO SERVE
CANARA BANK
కెనరా బ్యాంక్
(భారత ప్రభుత్వ
సంపూర్ణస్వామ్యంలోనిది.)
తక్కువేమీ కాదు;
'ఏ డిపాజిట్ అయినా
నిన్నటి వరకు అతను మోకాలు గీచుకోకుండా లేక వాక్కా చింపుకోకుండా ఇంటికి రాలేదు. ఈరోజు అతను వాటికి దూరంగా వున్నాడు. మగాడు అయ్యాడు. అతను గొంతులోని ముద్దను దిగమ్రింగటానికి ప్రయత్నిస్తూ, అమ్మవంక చూసి నవ్వుతున్నాడు. ఈ విశాల ప్రపంచంలో పెద్ద మనిషిగా వుండటానికి అతనికతనే తోడ్పడాలి. పోట్లాటలను తనే ఎదిరిస్తూ తను సాధించిన వాటిని సుద్దతో గీస్తున్నాడు. ఈరోజు కోసం పొదుపు చేయటం వలన మీరు ఆనందించట్లేదా? అతను ఫుట్‌బాల్ కోసం అరిచినా మరియు జారే స్కేటింగ్ కోసం ఏడ్చినా మీరు ప్రతినెలా కొంత సొమ్మును ప్రక్కకు వేస్తున్నారు. అది అతని భవిష్యత్‌ను ఒక డాక్టరుగానో, ఒక ఇంజినియరుగానో లేక ఒక న్యాయవాదిగానో... అతను ఏమి కోరితే అదే! అతను కోరాడు. మరియు 8 సంవత్సరాల కాలములోని మీ మొత్తాన్ని కెనరా బ్యాంక్ కామధేను డిపాజిట్ రెట్టింపు చేసింది. అతను తన సొంత షరతులతో ప్రపంచంతో కలవటానికి తయారయినపుడు, గర్వంతో, సంతోషంతో, విచారంతో మీరు చూస్తారు. తండ్రియొక్క ముందు చూపు! మరియు ఎంతో కావలసినంత తృప్తి! కెనరా బ్యాంక్ లో కామధేను డిపాజిట్ ఖాతా తెరిచిన ఆ రోజును ఎంతో మంది తండ్రులు దీవించారు!
రెక్కలురాని
పక్షులు గూడు
విడిచితీరాలి.
maa CB 16a Tel -79

అప్పు లభించును

రు. 20,000 లు అంతకు మించి, సరళమైన వడ్డీ మరియు సులభ వాయిదాలపై భవనములు, భూములు, షాపులు, పారిశ్రామిక యూనిట్స్, మిల్లులు, థియేటర్సు, ప్రయివేటు లిమిటెడ్, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు, ఓనర్‌షిప్ ఫ్లాట్సుల హామీలపై లభించును. వ్రాయండి లేదా నేరుగా సంప్రదించండి.

SUPREME CORPORATION (Bankers)

F. 15, 'EVEREST' 7th Floor, Near Famous Cine Laboratory, Tardeo Road, BOMBAY 400034, Phone : 385126.

డా॥ పి వి. కె. రావ్, B.A. సెక్స్ స్పెషలిస్ట్



వైద్య విద్వాన్ — వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము మొదలగు రోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, పోస్టుద్వారాకూడా చికిత్స గలదు.

రావూస్ క్లినిక్,

టి.బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700.

సినీనటి సినీ డైరీ

సినీ నటి శ్రీదేవి అందమైన కార్డుసైజు ఫోటో కావాలంటే, రూపాయి పంపాలి. పాత కొత్త నటీనటుల, దర్శకుల, రచయితల, నిర్మాణ సంస్థల అడ్రసులుగల సినీ డైరీ కావాలంటే రూ. 2 లు. ఈ క్రింది అడ్రసుకు మనియార్డరు చేయండి.

వై. కె. మూర్తి,

దాసరివారి వీధి, విజయవాడ-2.


గమనిక

శ్రీనివాస మెమోరియల్


వ్యవసాయ శిక్షణా కేంద్రము

Flat No: 9, University Road,
(Near) S. V. E. S. College,
Vidyanager, Hyderabad - 44.

4.1.80 నవ్య వారపత్రికలో వెలువడిన Advertisement లో బ్యాంకులు ఇతర సంస్థలలో Rs. 500/- జీతముగల ఉద్యోగులుపొందవచ్చును.కు బదులు Rs. 100/- గా ప్రచురించ బడినది. పై విషయాన్ని సవరించి చదువుకోగలరు.



Bharat Advt-1179-Tel.



మాన్‌ఫార్మా విజయవాడ-2 VTS

హత్యకి దారితీసిన అక్రమసంబంధం!

నామక్కల్ అనేవూరికి చెందిన షణ్ముగం అనే ఆతనిభార్య చిన్నపొణ్ణు ఓ ఫ్యాక్టరీలో పనిచేస్తోందట. ఆమె ఆ ఫ్యాక్టరీలో పనిచేసే కొంతమంది యువకులతో యిష్టారాజ్యంగా ప్రవర్తిస్తోందట. అసలే చాలా అందంగా వున్న ఆమె ప్రవర్తనతో చాలా మంది యువకులు ఆమెచుట్టూ తిరగనారంభించారట. ఇది బాగుండలేదనీ, యీరకం ఆటలు వద్దనీ ఆమె భర్త షణ్ముగం హెచ్చరించినా ఆమె చెవినపెట్టలేదట. దాంతో షణ్ముగం ఆమెను చంపి, ఓ గోనెల మూటకట్టి ఓ బండిలో వేసుకుని వూరు చివరకు పోయి, పడేసి చక్కావచ్చాడట. పోలీసు ఈ కేసు విచారించి ఆతన్నీ, ఆతనికి సహాయం చేసిన ఆతనింటికలావిడను, ఆ బండివాడినీ కూడా అరెస్టు చేశారట.

వయసుతో పనిలేని రక్తపుపోటు!

బ్లడ్ ప్రెషర్ ఏ వయస్సులో నయినా వస్తుందట. రెండేళ్లనుంచి పన్నెండేళ్లలోపు పిల్లలకూడా యిది వస్తుందట. కొన్ని చోట్ల ఏడది దాటని పిల్లలకూడా యీ బ్లడ్ ప్రెషర్ వున్నట్టు డాక్టర్లు చూసి ఆశ్చర్యపోయిన నిదర్శనాలు కూడా వున్నాయట.

ఫాలాక్షుని డైరీ

సిటీబస్సు-లారీ ప్రమాదం

తారమంగళం అనే వూరునుంచి సేలంవస్తున్న ఓ సిటీ బస్సును బెంగళూరు నుంచి వస్తున్న ఓ లారీ భయంకరంగా ఢీకొన్నదట. సిటీబస్సు కండక్టరు రాజమాణిక్యం, పదేళ్ల రాజా అనేకుర్రాడు మరో యిద్దరు విపరీతంగా గాయపడి ఆసుపత్రి పాలయ్యారట. ఆసుపత్రిలో రాజా అనే కుర్రాడు చికిత్సకు ఫలితం లేక చనిపోయాడట.

కడుపునొప్పికి కారణం!

త్రిచీకు చెందిన రాజా సిప్పంల ఆసుపత్రిలో ఓ ఆదివాసి స్త్రీకు ఆపరేషను చేసిన డక్టరుగారు పొట్ట కోసి తాచూసినది తల్చుకుని కయ్యబాని, తేరుకుని మళ్లీ చూసి లెక్క వేశాడట. ఆమె పొట్టలో మూడు కిలో గ్రాముల జుట్టు, కొన్ని పళ్ళు (మనుషులవీ, జంతువులవీ అట) ఎముకలూ వున్నాయట. ఈ కుప్పను తీసి ఆమె పొట్ట కుట్టి పరిచాడాయన. అసలామె తనకు కడుపునొప్పని ఆసుపత్రికి వచ్చిందట.



రైలింజను ఆగడం!

సోనీపూరు రైల్వే స్టేషనులో ఓ యింజను వున్నట్టుండి నడిపే నాథుడు లేకుండా బయలుదేరి జామ్మని వెళ్ళి పనున్నట్టు డీజిలు టాంకరును గుద్ది, స్థిరపడ్డదట. దాంతో ఆరు వేల లీటర్ల డీజిలు నేల పాలవడమే గాక, అయిదు లక్షల రూపాయల ఖరీదు చేసే యీ యింజను, టాంకరూ కూడా నాశనమయ్యాయట.

మెదడు వాపు :

వైద్యశాస్త్రపరిశోధన ఎక్కువయిన కొత్త మందుల యోగాలు కనుగొన్నకొద్దీ కసిగా వ్యాధులు ఇనుమడిస్తున్నట్లు కనిపిస్తుంది. కొత్తగా రోజుకొకటిగా పుట్టుకు వస్తున్నవి రోగాలు. అలాటి రోగాలలో ఒకటి మెదడు వాపు. ఇది దోమకాటు వల్ల, ముఖ్యంగా పందులను కుట్టిన దోమలు వాటి నుంచి రోగ క్రిములను మానవునికి కుట్టి ఎక్కించడం వల్ల వస్తుందంటున్నారు. ఈ వ్యాధి సోకినవారికి తీవ్రమయిన జ్వరం వాంతులు, వణుకు ఉంటాయట. ఇది సాధారణంగా 12 ఏళ్ల లోపు పిల్లలకే వస్తుందట. ఈ వ్యాధి అనంతపురం చిత్తూరు జిల్లాలలో చాల వ్యాపించి పలువురిని పొట్టన పెట్టుకుంది. దీని నివారణకు రాష్ట్ర ప్రభుత్వం చాల గట్టిగా ప్రయత్నిస్తున్నది. దీనికి తగిన టీకాల మందును తీసుకొని రావడానికి వైద్యశాఖాధికారులను ఢిల్లీకి పంపామని, అవసరమైతే వారు జపానుకుకూడ వెళ్లగలరని, డిసెంబర్ 12న ముఖ్యమంత్రి డక్టర్ చెన్నారెడ్డి పత్రికా ప్రతినిధులకు తెలిపారు. ఈ వ్యాధి నిధానాన్ని క్షుణ్ణంగా కనుగొనడానికి నిపుణుల సంఘం కూడ ఏర్పాటు చేశారు. దోమల నిర్మూలనకు, పందుల బెడదను తొలగించడానికి మునిసిపల్ కార్పొరేషన్ ప్రయత్నిస్తున్నది. అనంతపురం, చిత్తూరు జిల్లాలకు హోమియోపతి వైద్యులు వెళ్లి చికిత్స చేస్తున్నారని సాంకేతిక విద్యా, దేశీయ వైద్యశాఖామాత్యులు శ్రీ టి. హయగ్రీవాచార్యులు తెలిపారు. ఆయుర్వేదాది దేశీయ చికిత్సలుకూడ ఈ వ్యాధి నివారణకు తోడ్పడుతున్నవని ఆయన తెలిపారు.

కోకా రాఘవరావుకు సన్మానం :

ప్రముఖ న్యాయవాది, నటుడు, కవి, గాయకుడు శ్రీ కోకా రాఘవరావును డిసెంబరు 7వ తేదీన రవీంద్రభారతిలో వంశీసంస్థ ఘనంగా సన్మానించింది. వంశీ అధ్యక్షుడు శ్రీ జె. రాజారావు స్వాగత



హైదరాబాద్ నోట్ బుక్

వచనాలు పలికిన తర్వాత, హైకోర్టు న్యాయమూర్తి శ్రీ మాధవరావు సన్మానసభను ప్రారంభించారు. సభకు శ్రీ దాశరథి అధ్యక్షత వహించారు. న్యాయమూర్తి శ్రీమతి అమరేశ్వరి ప్రత్యేకసంచికను ఆవిష్కరించారు. డాక్టర్ దివాకర్ల వెంకటావధాని, శ్రీ కె. వి. భాస్కరరావు, శ్రీ యు. విశ్వేశ్వరరావు, శ్రీమతి మాదిరెడ్డి సులోచన శ్రీ రాఘవరావు బహుముఖ ప్రజ్ఞను ప్రశంసించారు. ఈ సందర్భంలో శ్రీ రాఘవరావును కావ్యనాట్య గానకళానిధి అనే బిరుదుతో సత్కరించారు.

అగ్రనాయకుల ప్రచారం :

డిసెంబర్ మూడవ వారంలో ఎన్నికల ప్రచారానికి ఆయా పార్టీల అగ్రనాయకులు పలువురు నగరానికి వచ్చారు. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేవరాజఅర్సు రాష్ట్రకాంగ్రెస్ ఏర్పాటు చేసిన వెనుకబడిన తరగతుల, ముస్లింల, మైనారిటీవర్గాల మహాసభను ప్రారంభిస్తూ, పేదలపట్ల శ్రీమతి గాంధి కన్నీరు మొసలికన్నీరన్నారు. ప్రధాని శ్రీ చరణ్‌సింగ్ నిజాం కాలేజి గ్రౌండ్‌లో జరిగిన సభలో శ్రీమతి గాంధి ఎన్నికల ప్రచారానికి పదివేల జీపులు మున్నగు ప్రచార సాధనాలను సేకరించుకొనడానికి అవినీతి మార్గాలు అనుసరించిందన్నారు. జనతాపార్టీ తన వాగ్దానాలు నిలుపుకోలేక పోయిందని శ్రీ జార్జి ఫెర్నాండెస్ విమర్శించారు. జనతాపార్టీ కేంద్రంలో ఒంటరిగా ప్రభుత్వం స్థాపించగల మెజారిటీతో గెలవగలదని, అలాకాకపోతే, అకాలీదళ్, అన్నా డి. ఎం. కె., మార్క్సిస్టులతో పొత్తు కలిపి ప్రభుత్వం నెలకొల్పుతుందని జనతా అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ పత్రికా ప్రతినిధులతో అన్నారు. ఆయన తెలంగాణాలో పెక్కుచోట్ల ఎన్నికల ప్రచారం చేశారు.

వింత ప్రచార సాధనాలు :

ఎన్నికలలో అభ్యర్థుల ప్రచార ధోరణులు వింతగా వుంటున్నాయి. సికిందరాబాద్ నియోజక వర్గం నుంచి పోటీచేస్తున్న శ్రీ బి. ఆర్. చంద్రయ్య ఎన్నికల చిహ్నం ఒంటె. ఆయన ఒంటెమీదనెక్కి డిసెంబర్ 20వ తేదీన నగరంలో ఊరేగింపుగా వెళ్ళారు. చంద్రయ్య ఐస్‌క్రీం అమ్ముకునే చిన్నవ్యాపారి. చంద్రయ్యకు గత చరిత్ర వుంది. లోగడ లోక్‌సభ ఉపఎన్నికలలోను, విధానసభ ఎన్నికలలోను పోటీచేసి ఓడిపోయారు. చంద్రయ్య వాలకం చూస్తుంటే నాకు 20 సంవత్సరాలనాటి మిత్రుడు ఏకాంబరం జ్ఞాపకం వచ్చాడు. అతడు మద్రాసు విధాన సభకు పోటీచేశాడు. కూజా అతని ఎన్నికల చిహ్నం. కూజా చేతోపట్టుకుని తిరిగేవాడు. కూజా ప్రాశస్త్యం, ప్రపంచంలో కూజాల పుట్టుపూర్వోత్తరాలు వివరించేవాడు. చివరకు ఓడిపోయాడు పాపం ! మరొకడు ఫాదేవాలా మహారాజా.

విట్స్ కేలకు :

విట్స్ కేలకు రాష్ట్ర ప్రభుత్వం సిబ్బంది డిసెంబర్ 19 నుంచి సమ్మెచేయాలనే సంకల్పాన్ని జారుకుంది. సిబ్బంది సంఘాల సంయుక్త కార్యాచరణ మండలి ప్రతినిధులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మధ్య డిసెంబర్ 18వ తేదీన జరిగిన చర్చలు ఫలించాయి. దీనివల్ల ఉద్యోగులకు ఏడున్నర కోట్ల మేర లాభం కలుగుతుందని కన్వీనర్ శ్రీ పి. జి. రామమూర్తి తెలిపారు.

కర్నాటక చిత్రకారులు :

సమకాలిక కర్నాటక చిత్రకారులు, శిల్పులు తమ నైపుణ్యాన్ని ఇతరరాష్ట్ర రాజధానులలోను, భారతరాజధానిలోను తెలియజేయడానికి జరుపుతున్న ప్రదర్శనావళిలో భాగంగా అక్టోబరు 21 నుంచి 26 వరకు కళాభవన్‌లో చిత్రశిల్పాలు ప్రదర్శించారు. ఇది నాల్గవ ప్రదర్శనం. దీనిలో పదిహేనుమంది కళాఖండాలున్నవి. వీటిలో అన్ని సంప్రదాయాలవీ వున్నవి. స్త్రీ తరతరాలుగా బానిసగా వుందని సూచించే పురుష్ [ఆర్. ఎం. హడ్‌పాడ్], సేలయర్ [ఎం. నటరుల్లా]

హంగర్, డాట్ [ఎ. యూసుఫ్] చిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించాయి. చిత్రాలు ప్రదర్శించిన వారు పెక్కు బహుమతులు, గౌరవాలు పొందిన వారు.


ఉపశ్రుతి:

ఏం సార్, మీ పార్టీలో వుంటేనే గెలిచేవారే, తుది క్షణంలో ఎందుకు ఆ పార్టీకి గంతువేశారు? అనడిగాను ఒక నాయకుణ్ని. నాపార్టీలోనైనా గెలిచే వాణ్నే. కాని, ఆపార్టీలో అయితే డంకామీద దెబ్బ కొట్టినట్టని చేరాను. దానికింతరాద్ధాంత మెందుకు నా విజయం నా స్వంతవ్యవహారంకదా! అన్నారు.

— తిరుమల రామచంద్ర

కాగితంతో జపాన్ బొమ్మ

మనం సాధారణంగా కాగితంతో అనేక రకాలు తయారు చేస్తుంటాం. కానీ బొమ్మలు చేయటం చాలా అరుదు. స్పాంజి బొమ్మకన్నా, చాలా చౌకగా తయారు చేయవచ్చును.




కావలసినవి :— ఒక మధ్యరకం సైజు రబ్బరుబొమ్మ, ఎరుపు రంగు క్రేప్‌పేపరు—1 షీటు, అదేరంగు మిషన్ దారంరీలు—1, సూది - 1, పల్చని అట్ట - 1. (ఏ అట్ట తీసుకున్నా వంచటానికి అనువుగా వుండాలి) గమనిక :- బంగారు రంగుల్, వెండి రంగులు రజన్ - 1 తులం, గమ్ సీసా - 1, కత్తెర.

తయారుచేయు విధానము :— అట్టను మిఠాయి పొట్లం మాదిరి చుట్టి జాయింట్ కలిపి, సూదిదారంతో కుట్టాలి అడుగున సమానంగా రౌండ్‌గా కట్ చేయాలి. పైన బొమ్మకి నడుం దూరేటట్లు కట్‌చేయాలి. అప్పుడు క్రింద వెడల్పుగానూ, మధ్యలో సన్న చివరని మరింత తక్కువగా ఉంటుంది. ఇప్పుడు క్రాప్ పేపర్‌ను, సైజుల వారీగా కట్ చేయాలి. చుట్టుకొలతకు రెండంతలు పొడవు కావాలి. వెడల్పు 10 అంగుళాలు క్రింది వరసకి తీసుకుంటే 2 అంగుళాలు తగ్గించుకుంటూ, ముక్కలు కట్‌చేసివుంచుకోవాలి. కట్‌చేసిన ముక్కలు, ఒక్కొక్కటి తీసుకుని ఒంటిపోగ దారంతో (ఫ్రిల్స్) కుచ్చిళ్ళు పెట్టుకుని ఉంచుకోవాలి.

(ఫ్రిల్స్) పెట్టిన పేపరును, మనం ముందు కుట్టి అట్టకి అతకాలి. తర్వాత బొమ్మకి జాకట్టు బట్టతో కాని, ఈ కాగితంతో కాని తయారుచేసి వుంచుకున్న అట్టకి క్రింది భాగానికి కుట్టాలి. 3 అంగుళాలు వదలాలి. కుట్టిన (ఫ్రిల్స్) జాయింట్ కప్పి దాని పైన మరొకటి (ఫ్రిల్స్) పెట్టి అలాగే అట్ట పైన కుట్టాలి. ఇలా 5, 6 కుచ్చులు వచ్చేవరకూ కుట్టి, బొమ్మను తయారు చేసిన ఈ అట్టలో దిగవెయ్యాలి. తర్వాత ఒక రౌండ్ ముక్క తీసుకుని సన్నగా అంచును మడిచి సూదితో కుచ్చిళ్ళు పెట్టి, టోపీ తయారు చేసి ఈ బొమ్మకి అమర్చాలి ఇక బొమ్మ తయారయిందన్న మాట. జపాన్ విసనకర్ర మాదిరి, అర్ధచంద్రాకారం ముక్క కట్‌చేసి కుచ్చులలా కుట్టి బొమ్మ కుడిచేతికి పెట్టి గమ్ పూస్తే, బాగా వుంటుంది. బొమ్మంతా తయారయింది కదా! మరి ఇప్పుడు కుచ్చులకు గమ్ చుక్కలు పెట్టి దానిపై రజన్ చల్లి పేపరు పైన దులిపితే అంటని రజన్ రాలుతుంది. అంటిన రజన్ పూలు మాదిరి అతికి మెరుస్తుంటాయి. ఈ బొమ్మంతా తయారయిన తర్వాత, తృప్తిగా, ఆనందంగా వుంటుంది. డ్రాయింగ్ రూమ్‌లలో టేబుల్ పై అలంకరించుకుందుకు బాగుంటుంది. 1, 2 రూపాయల లోపే అందమైన జపాన్ బొమ్మ తయారుచేస్తే ఎంత తృప్తి. మరి చేసి చూస్తారుగా. జాగ్రత్తగా అర్థం చేసుకుని కుడితే చాలా తేలిక కుట్టటం. బొమ్మల్లో చూస్తే మీకు బాగా అర్థమవుతుంది.

— శ్రీమతి సీతా లక్కరాజ్.

పెళ్ళడానికి టికెట్ ఛార్జీలు ఇచ్చాంగా యింకా ఏంవంటాడు అల్లుడు?



వారఫలం

18-1-1980 శుక్రవారం మొదలు
24 1-1980 గురువారం వరకు

మేషం :- గోచార గ్రహగతులలో కొన్ని మార్పులు ఉన్నందువలన, మీ వ్యాపారం, వృత్తి, ఉద్యోగాది విషయాలలో మీకు సర్వ విధాల అనుకూలంత ప్రాప్తించగలదు. అధిక లాభాల నార్జింపనున్నారు. సిరిసంపదలు పెరిగే మార్గమున్నది. ప్రమోషన్ చాలామంది ఆశింపదగిన వారం. ధాన్యసేకరణ, విలువ గల వస్తుసేకరణ సమకూడుతుంది. స్త్రీలకు : అలంకార వస్తుసేకరణ, ఆనందం, ఆదాయం గల వారం.

వృషభం : ఆశకు పోయి, శ్రమకు గురి అయి చికాకులతో, కార్యభంగం చేసుకోకండి. అనేక విషయాలలో, గౌరవ కలుగుతుంది. వ్యవహార రంగంలో మీకు సర్వానుకూలత సంభవించే వారం. ప్రజ్ఞ రాణించగలదు. అట్లని అతిగా పోవద్దు. రాజకీయ రంగంలో అనేక విధాల మీకు మేలు సమకూడగలదు. స్త్రీలకు: సంపాదన అధికం కావటం, చాలామందికి ఉద్యోగ ప్రాప్తి కనిపిస్తుంది.


మిథునం:- రాజకీయరంగంలో మీరు సమర్థవంతులుగా గుర్తింపబడుతారు. సంఘంలో మీకు ఆదరణ లభిస్తుంది. సన్మానాలకు, సత్కారాలకు, మీకు అవకాశం లభిస్తుంది. విద్యావ్యాసంగం, క్రీడానుభవం గల వారికి పలువిధములైన అవకాశాలుంటాయి. భూములు సంపాదించ ప్రయత్నించుట , గృహ విస్తరణ కార్యక్రమమో చేపట్ట గలరు. స్త్రీలకు : విలాస వస్తుసేకరణ, వృత్తిలో రాణింపు సమకూడేవారం.

కర్కాటకం: మీకేం లోపం? ధనరాబడిలో లోటు లేదు. రచనా వ్యాసంగం సత్ఫలదాయకం. సంఘ గౌరవం తగ్గదు. పేరుప్రతిష్ఠలకు లోపం లేదు. మంచికి విలువ పెరుగుతుంది. అప్రయత్నంగా ధనం లభించే మార్గమున్నది. ఇతరులకు, అప్పుగా ధనం ఇవ్వగలిగినంత స్థోమతుకు పెరుగుతారు. స్త్రీలకు : ఉద్యోగ వృత్తులలో, అలంకార ప్రాప్తిలో ఏ లోటు రాదు.

సింహం:- ఇది విజయవంతమయిన వారం. విలువగల వస్తుసేకరణ గాక భూమి కొనటానికి కూడా ప్రయత్నిస్తారు. ధాన్యసేకరణ ఉండగలదు. రహస్యంగా మీపై దెబ్బతీయటానికి ప్రయత్నించేవారు బయటపడతారు. అది మంచి సూచనయే కదా! వృత్తి వ్యాపారాలలో చాలామందికి అనుకూలం. స్త్రీలకు : బంధువుల మెప్పుకై పాటుపడటం, వృథా వ్యయం, చికాకులతో వారం గడుస్తుంది.

కన్య: అత్యాశకు పోకండి. వ్యాపారం విస్తరించుటకు చేసే ప్రయత్నంగాని, ఉద్యోగంలో అధిక ఫలాల ఆశించే ప్రయత్నంగాని, అధికారుల మన్నన పొందాలనే తాపత్రయంగాని, ఈ వారం తగదు. స్థిరాస్తికి చిక్కులు రాకుండా, ఇంటిలో వారితో పేచీలు రాకుండా చూచుకోండి. సంతానం యొక్క ఆరోగ్యం బాగుండదు. స్త్రీలకు : దైవ కార్యాలు, పుణ్యకార్యాల నెరవేరగలవు. 18 తా.న స్వల్ప ధన ప్రాప్తి.

తుల: ఈ రాశి జాతకులకు 7న్నర సం. శని ప్రారంభం కావటంతో, గోచార ప్రకారం, శని వ్యయస్థాన స్థితుడు కావటంతో అన్ని రంగాలలో వ్యయం సూచింపబడుచున్నది. ఎంతో జాగ్రత్త వహించవలసినవారం. కాని ఏకాదశస్థాన గ్రహో





చెమటకాయల యొక్క
దురద, మంట బాధను
మరిచి పోండి.
నైసిల్
ఉపయోగించండి.
అతిశీఘ్రంగా
ఉపశమనమునిచ్చే
చెమటకాయల పౌడరు
2 ప్యాక్‌లలో
దొరుకును—
"బ్లూ" మరియు
"శాండల్ వుడ్"
నైసిల్ పొందండి.
చెమటకాయలను మరువండి.
కేవలం 6 రూపాయల 63 పైసలు.*
*గరిష్ఠ రీటైల్ ధర. స్థానిక పన్నులు అదనం
Glaxo
nycil
PRICKLY HEAT
POWDER
GN-79-364-Tel
చెమటకాయల పౌడర్
మాత్రమే మీకు దురదలు, మంటల
చికాకుల నుండి అతి శీఘ్రంగా
ఉపశమనము నిస్తుంది.
ప్రత్యేకమైన ఔషధీయుక్త నైసిల్
చెమటకాయలను ప్రతి దశలోనూ
ఎదుర్కొంటుంది.
1. అధికమైన చెమటను ఆపుతుంది.
2. చెమటను పీలుస్తుంది.
3. దుర్గంధకారియైన సూక్ష్మ
జీవులను నాశనము చేస్తుంది.
4. శరీరమునకు
ఉపశమనము నిస్తుంది.

వారఫలం

వల్ల కొంత అనుకూలం, ఉద్యోగ వృత్తులలో, వ్యాపారంలో ఆశింపవచ్చు. స్వల్ప ధనాదాయం, జాయింటు వ్యాపారంలో పేచీలు, ఆరోగ్యం స్వల్పంగా చెడిపోయే వారం. స్త్రీలకు : చాలా జాగ్రత్తగా ఉద్యోగ వృత్తులలో వ్యవహరించటం మంచిది.

వృశ్చికం: - శరీరారోగ్యంలో క్రమాభివృద్ధి నాశింపదగిన వారం. పెద్దల ఆశీఃప్రభావంవల్ల, హితుల ఆలోచనల వల్ల, హిత వచనముల వలన, పురోభివృద్ధి చెప్పవచ్చు. ధనాదాయమున్న వ్యాపార వృత్తులు అనుకూలప్రదాయకాలవుతవి. బంధువర్గీయుల రాకపోకలు, ముఖ్య విషయాల్లో ఆలోచనలు, సంభాషణలుంటాయి. స్త్రీలకు : గృహ కార్యభారంతో, అధిక వ్యయంతో, అనారోగ్య సూచనలతో వారం గడిచిపోతుంది.


ధనుస్సు: గోచార ప్రకారం గ్రహానుకూలత గల వారం. ప్రతి విషయంలో మీకు ప్రగతి గలదు. ఆశించిన లాభం, అనుకూలం, సిద్ధించి సుఖ, సంతోషాలుండగలవు. రచనా వ్యాసంగంగాని, కళారంగ ప్రీతిగాని మీ గౌరవాన్ని పెంపు చేయ గలదు. రాజకీయ రంగంలో మీరు గావించిన శ్రమ ఫలితానికి రాగలదు. మిత్రుల, సాటివారి, తోడి వ్యాపారస్తుల మాటల ప్రకారం నడుచు కోండి. స్త్రీలకు : ప్రత్యేకంగా అపకారం జరగదు. సమయానికి డబ్బు అందుతుంది.

మకరం:— ప్రతి వారం ఇంతేనా? ఆరోగ్యాభి వృద్ధి, భాగ్యాభివృద్ధి లభించటం లేదే అని కలత పొందనవసరంలేదు. ఒక వేళ రాశికి అష్టమ స్థానంలోని కుజ, రాహువులు ఆరోగ్య విషయంలో వృద్ధి చూపకపోయినా పెద్దగా అపకారం జరగదు. క్రమంగా ధనలోపం తీరిపోతుంది. అనుకూల ఫలి తాలుండగలవు. స్త్రీలకు : గృహానందం, సంతానం వలన ఆనందం, సంభవం.

కుంభం: - మీకు ముఖ్యరంగాలలో, వ్యాపారంలో, హోదా పెరగటంలో, గౌరవాభివృద్ధి చెందటంలో గ్రహానుకూలత గలదని గుర్తింప గలుగుతారు. బాహాటంగా వ్యాపారం చేయండి. లాభ సంపాదనాను కూలం గల వారం. మీ కార్యక్రమాలకు ఏ అంతరాయం సంభవించదు. స్త్రీలకు : అధిక లాభ సంపాదన, ఆర్జనను, సక్రమంగా వినియో గించుటకు అనుకూల వారం.

మీనం: - మీ అభివృద్ధిని, వ్యాపారానుకూల తను, నాల్గు విషయాలలో అభివృద్ధిని చూచి ఓర్వలేనివారుంటారు. ద్వేషించేవారు తయారవు తారు. వస్తు వాహన సేకరణలో మీరు నిమగ్నులవు తారు. రాజకీయంగా, సాంఘికంగా మీరు సాధించిన విషయాలలో సత్ఫలితాలనందుకొంటారు. స్త్రీలకు: అనేక విధాల ఉత్తమంగా ఉండేవారం. ధన లబ్ధి గల వారం.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి


మీరు అందమయిన
దుస్తులు ధరిస్తే చాలా?
మీ ముఖ సౌందర్యాన్నీ
పెంపొందించుకోవాలి!
మీ ముఖం అందంగా
వుండటానికి... పాండ్స్ ఫేస్ పౌడర్
మృదుత్వమే కారణం.
అది మీ ముఖానికి మృదుత్వంతో
అసమానమయిన కళనీ తీసుకు
వస్తుంది. ఆ కళ అలాగే
వుంటుంది, గంటల తరబడి...
గంటల తరబడి...
FACE POWDER
Pond's
FACE POWDER
పాండ్స్ ఫేస్ పౌడర్
అనుపమ ముఖసౌందర్యానికి అద్వితీయమయినది
Pond's
CP-1462

అవీ ఇవీ అన్నీ

అభినందన గీటింగ్ కార్డ్స్

రకరకాల గ్రీటింగ్ కార్డ్లు అభినందనలు, శుభాకాంక్షలు, పంపడం రానురాను అన్ని తరగతుల వారిలోను ఎక్కువవుతున్నది. 'బాపు' చేత ప్రత్యేకంగా బొమ్మలు వేయించిన వివిధ రకాల గ్రీటింగ్ కార్డ్ల సెట్ను న్యూ స్టూడెంట్ బుక్ సెంటర్, విజయవాడ—2 వారు రిలీజు చేశారు. ఇందులో కరుణశ్రీ గారి గేయ చరణాలను చేర్చారు. వలయు వారు ప్రచురణ కర్తలకి వ్రాయాలి.



రాముడు, కృష్ణుడు, విఘ్నేశ్వరుడు మొదలుగాగల పుణ్యపురుషుల దేవుళ్ల చిత్రాలతో పాటు ఆధునిక చిత్రాలు కూడా యిందులో ఉన్నాయి.

నవంబరు పూలు

అంతర్జాతీయ బాలల సంవత్సరంలో నెహ్రూ జయంతి సందర్భంగా శ్రీ బాలాంత్రపు రఘునరావు చే ప్రచురింపబడిన 'బాలల' కవితాసంకలనం. 32 పేజీలు ఈ పుస్తకంలో వివిధ రచయితల 23 బాలల కవితలు ఉన్నాయి. వెల మూడు రూపాయలు. ప్రతులకు : తెలుగు వెలుగు ప్రచురణలు, అమలాపురం — 533201, తూ.గో. జిల్లా.

ఈ వ్యవస్థపై మరో రాయి

కవితా సంపుటి. రచన : శ్రీ జి. శంకర్. 30 పేజీలు, వెల 2 రూపాయలు, ప్రతులకు రచయిత పేర— అడ్వకేట్, శివాజీ నగర్, నిజామాబాద్, లేక, కేకలు, వారపత్రిక, వీక్లీబజార్, నిజామాబాద్ కి వ్రాయవచ్చు.

అవీ – ఇవీ – అన్నీ

నవ్వు – నవ్వించు

జోక్స్ సంకలనం. సంకలనకర్త : శ్రీ బులుసు వెంకట కామేశ్వరరావు, 20 పేజీలు గల ఈ పుస్తకం వెల ఒకరూపాయి. ప్రచురణ : సీతా పబ్లికేషన్స్ 7—4 ఇం.నెం. 6—7—70, అరండల్ పేట, గుంటూరు—522002.

కళాసాగర్ సప్తమ వార్షికోత్సవ సంచిక '79

మదరాసు మహానగరంలో గత ఏడేళ్ళుగా భారీ ఎత్తున తెలుగు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో అగ్రగామిఅయిన తెలుగు సాంస్కృతిక, వైజ్ఞానిక సంస్థ కళాసాగర్ చేస్తున్న కృషికీ, చూపిస్తున్న ఉత్సాహానికీ ప్రతీక ఈ వార్షిక సంచిక.

ఇందులో ప్రముఖుల రచనలనేకం. కథలూ, కవితలూ, కార్టూన్లూ, అపరిమితం. అట్టమీద శ్రీ బాపు బొమ్మ, లోపల శ్రీ గంగాధర్ చిత్రాలు పాఠకులకు ఆకర్షణలు, నిర్వహించిన కార్యక్రమాల వివరాలూ, తీసిన ఛాయాచిత్ర తోరణాలు కనువిందుగా ఉన్నాయి.

చక్కని గెటప్, అందమైన ముద్రణలతో నిండి ఉన్న 320 పేజీలుగల ఈ పుస్తకం వెల 20 రూపాయలు. ప్రతులకు : అరుణా పబ్లిషింగ్ హౌస్, ఏలూరు రోడ్డు, విజయవాడ—520002.



మిమిక్రీ ఆర్టిస్టు నేరెళ్ళ లక్ష్మణరావుకు బరంపురం "కళావేదిక" మొమెంటోను సమర్పిస్తున్న దృశ్యం. శ్రీ శ్రీనివాస్, శ్రీ వై.ఎల్. రావు, శ్రీ ధర్మాదార్యులను కూడా ఫొటోలో చూడవచ్చు.



వంటలు

పీటమీద వేసి కొద్దిగ వత్తుకోవాలి. పొయ్యి మీద బాణాలి పెట్టి నెయ్యేసి బాగా కాగిన తరువాత ఒకొక్కటి వేసి ఎర్రగ వేగిన తరువాత ప్లేటులోకి తీసుకోవాలి.

— సి. హెచ్. అనూరాధ

వనితలకు మనవి

కొత్తరకం వంటలు


క్లుప్తంగా వ్రాసి పంపితే

త్వరగా పరిశీలించ వీలు —సం॥

నందన వడలు

కావలసిన వస్తువులు : పాలు ఒక లీటరు, బియ్యం అరకేజి, పంచదార పావు కేజి, నెయ్యి పావుకేజి, కొబ్బరికాయ, ఏలకులు.

తయారుచేయు విధానము : ముందుగ బియ్యం నానబోసి అరగంట తర్వాత రోట్లో వేసి పిండి కొట్టుకోవాలి. కొబ్బరికాయ తురుముకొని దానిలో పంచదార వేసి సన్నని సెగమీద ఉంచాలి ఏలకులు పొడిచేసి కలపాలి. ఇక పొయ్యిమీద పాలు ఎసరు పెట్టి కాగిన తరువాత దంచి ఉంచిన పిండిః వేసి కొద్దిగ ఉప్పు కూడ వేసి వుంచుకోవాలి. నిమ్మకాయంత ఉండలు చేసుకొని మధ్యలో కొంచెం పంచదార పాకం పెట్టిన కొబ్బరి తురుమును ఉంచి ఆ ఉండను



ఉత్తరాలు

సీరియల్

4—1—80 తేదినాటి మా అభిమాన ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురించిన బదిలీ, ప్రాప్తం కథలు బాగున్నాయి. స్వయంవరం సీరియల్ మొదట్లోనే మమ్మల్ని ఆకట్టుకుంది. కార్టూన్లు, సినిమా విశేషాలు చాలాబాగున్నాయి. బులుసువెంకటరమణయ్య గారి 'ధర్మపథం' విజ్ఞానదాయకంగా ఉంది.

న్యాయపతి సుందర్‌రాజన్ [కటక్]

* * *

28.12.79 వ తేదితో వెలువడిన పత్రికలో ముచ్చటగొలిపే గీతిలో తీర్చిదిద్దిన చిన్నారి బాలల ఛాయాచిత్రాలు ముఖచిత్రంగా చక్కగా ప్రచురించారు. రియల్లీ సూపర్బ్. కథలలో వేట చాలా బాగుంది. ప్రెక్టీస్ పెట్టి చూడు వ్యంగ్యంగా సాగుతోంది. కొత్త సీరియల్ స్వయంవరం ఆదిలోనే మమ్మల్ని అమితంగా ఆకర్షించింది. బులుసువారి ధర్మపథం బాగుంది. కవిత్వం కవిత చక్కగా ఉంది. కన్నప్ప వారి కార్టూన్ నవ్వించింది. మిగతా శీర్షికలు కూడా చక్కగా ఉన్నాయి.

పెన్మెత్స సూరిబాబు, కృష్ణ, ఎస్. ప్రసాద్, మణి, శ్రీను, రాజాజి, బాను—హైదరాబాద్.

కథలు

జయసుధ ముఖచిత్రంతో వెలువడిన 4.1.80 నాటి ఆంధ్రపత్రిక చూడ ముచ్చటగా ఉంది. బదిలీ, ప్రాప్తం కథలు చాల బాగున్నాయి. స్వయంవరం సీరియల్ మొదట్లోనే మమ్మల్ని ఆకట్టుకుంది. లోకం పోకడ ఊమెన్ కార్టూన్ నేటి రాజకీయాలకు దర్పణం. ఊమెన్‌గారికి మా అభినందనలు.

దూడము నర్సింగరావు [మిట్టపల్లి]

* * *

నటి జయప్రద ముఖచిత్రముతో వెలువడిన ఆంధ్రసచిత్ర వారపత్రిక పుస్తకము సర్వాంగ సుందరముగా నున్నది. కార్టూనులు బాగున్నవి. కథలు, సీరియల్సు కూడ బాగున్నవి.

జాన నగేష్, భగవాన్, రామారావు, సత్యవతి, పెనారి.

* * *

ఈ మధ్య వేస్తున్న కథలతో చక్కని సందేశాలు కనిపిస్తున్నాయి. ముడిపడిన జీవితాలు, స్వాతి చినుకు, ఫ్లాష్ బ్యాక్ కథలు చాలా బాగున్నాయి. ఈ కథలు వాస్తవానికి దగ్గరగా, అతి సహజంగా ఉన్నాయి. మమ్మల్ని మరీ మరీ ఆకట్టుకున్నాయి.

కె. రామలక్ష్మిగారి జవాబులు మేలి ముత్యములు. పాలాక్షుని డైరీ వజ్ర వైడూర్యాలు. కార్టూన్‌లు కడుపుబ్బ నవ్విస్తున్నవి.

న్యాయపతి రమేష్‌బాబు [హైదరాబాద్]

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.


ఎందుకంత నాకోసం శ్రమ తీసికొని యిప్పుడు ఫిల్టర్ కాఫీ తయారుచేశావు?
అదేంకాదు... ఇది రికొరి ఇన్‌స్టెంట్
రికరి®
ఇన్‌స్టెంట్
Ricory
STORAGE JAR OFFER
A COFFEE CHICORY BLEND
M-STRENGTH
ఇది ఫిల్టర్ కాఫీ వలెనే యెంతో రుచిగా ఉంటుంది కాబట్టి తేడాచెప్పడం చాలాకష్టం.
నెస్ కఫే ఉత్పత్తిదార్లనుండి-ప్రపంచమంతటా కాఫీ శ్రేష్టత తెలిసినవారు
SAA/FSL/R/1135



వీటికోసం మీ విమల్ రిటైల్ షాప్‌లో అడగండి: సారికా, డివైన్ జ్యూయల్, రాయల్ జెమ్, పోలియష్టర్ టిష్యూ క్రేప్.
ఇంకా సిల్క్ సిలీమోర్, స్వీట్ సాఫ్ట్, గోల్డెన్ పీక్, లావోల్గా మరియు ఫ్రెంచ్ షిఫాన్.